



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM


విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 292 పేజీలు: 16 వెల: 8.00




# భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు

**23 నవంబర్, 2025**

విశ్వశాంతి, సౌభాగ్యం, సకల జనుల సంతోషం కోసం పరితపించిన

## భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి సందర్భంగా నవంబర్ 23, 2025న రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకలు



**ప్రధాన వేదిక**
ప్రశాంతి నిలయం, పుట్టపర్తి,
శ్రీ సత్యసాయి జిల్లా

**భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా భక్తులందరికీ శుభాకాంక్షలు**

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**సత్య సాయి సిద్ధాంతాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం... సేవా కార్యక్రమాలకు ప్రేరణ పొందుదాం**





శనివారం పుట్టపర్తిలోని సత్యసాయిబాబా మహాసమాధి వద్ద నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

# శాంతి స్వరూపం సత్యసాయి

>>మంది సత్యసాయి భక్తులు దేశ, విదేశాల్లో ఉన్న పేద వారికి సేవలందిస్తోన్నారు. 1969 నుంచే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన స్ఫూర్తితో పని చేస్తామని సంకల్పం తీసుకోవాల్సి అని ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు.

**సత్యసాయి సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుంది : సీఎం చంద్రబాబు:** లవ్ ఆల్..సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి.. ఎవ్వరిని నొప్పించకూడదు అనేది శ్రీ సత్యసాయిబాబా సిద్ధాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేవి సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలని పేర్కొన్నారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచమంతా శాంతిగా ఉంటుందన్నారు. 'ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగు నీటి ప్రాజెక్ట కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు. ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి భక్తులు కొనసాగించడం నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి బాబా ట్రస్ట్ ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబాసిడర్లుగా సత్యసాయి బాబా భక్తులు నిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలం దిస్తున్నారు. ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. నేడు సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను సైతం ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయిబాబా ట్రస్టుకు ఉన్నాయి. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంద్ధి అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సిద్ధాంత సూత్రాలే నిజమైన విద్య

## పరిశోధనారంగాన్ని ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు

### ఉపరాష్ట్రపతి సిపి. రాధాకృష్ణన్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా సిద్ధాంతాలు సూత్రాలే నిజమైన విద్య అని భారత ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ వ్యాఖ్యానించారు. సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ఉప రాష్ట్రపతి దర్శించుకున్నారు. అనంతరం శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో పట్టభద్రులైన వారికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా బంగారు పతకాలు, పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థను అద్భుతంగా తీర్చిదిద్దారని కితాబు ఇచ్చారు. 2047 నాటికి భారత దేశం నెంబర్1 స్థానంలో ఉంటుందని,



విద్యార్థులకు బంగారు పతకాలు అందిస్తున్న ఉప రాష్ట్రపతి సి.పి.రాధకృష్ణన్

పట్టభద్రులుగా పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు ఆ అభివృద్ధిలో భాగస్వాములు కాబోతున్నారన్నారు. పరిశోధనా రంగాన్ని ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు కలుగుతాయన్నారు. గత మూడు రోజుల్లో దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు జయంత్యుత్సవాల్లో పాల్గొన్నారని, దీనిని బట్టి బాబా ఎంతటి శక్తిమంతులనేది అర్థమవుతుందన్నారు. రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ చెప్పినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన కన్పించిందని, దీని బట్టి విద్యార్థులు భవిష్యత్ లీడర్లుగా మారతారని ఆశిస్తున్నానన్నారు. కలలో కూడా ఊహించనంతటి గొప్ప సమాజాన్ని రూపొందించగలరనే నమ్మకం ఇక్కడున్న విద్యార్థులను చూస్తే కలుగుతోం దన్నారు. ఏ యూనివర్శిటీలోనూ కన్పించినంతటి క్రమ శిక్షణ, నిబద్దత శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థలో కన్పిస్తుందన్నారు. కాన్వొకేషన్ లో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు నేల మీద కూర్చొవడం ఎక్కడా చూడలేదనీ, పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు, యంగ్ మైండ్స్ తయారు చేసిన ఈ సంస్థకు అభినందనలు తెలిపారు. ఉచితంగా ఇంత పెద్ద ఎత్తున విద్యను అందివ్వడం గొప్ప విషయమన్నారు. ఎంత మందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది ముఖ్యం కాదు, ఎంత మంది మంచి పౌరులుగా తీర్చిద్దామనే కోణంలో ఈ సంస్థను నడపడం సంతోషాన్నిస్తోందన్నారు. ప్రపంచం చెప్పేది భారత దేశం వింటుందనేది పాత మాట, భారత దేశం చెప్పేది ప్రపంచం వింటోందనేది కొత్త మాట అన్నారు. దేశాన్ని ఈ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర కీలకమైనది. ఇన్నోవేషన్లకు కేంద్రంగా సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా భారత దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దారన్నారు. నరేంద్ర మోడి ఓ దేశానికి వెళ్లినప్పుడు ఆ దేశ ప్రెసిడెంట్ మన దేశ ప్రధాని నరేంద్ర మోడి కాళ్లకు నమస్కారం పెట్టారని, 100కు పైగా దేశాలకు కోవిడ్ టీకాలను మన దేశం ఉచితంగా పంపిణీ చేయడమే కారణమని ఆ దేశ ప్రెసిడెంట్ చెప్పారన్నారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా నాలుగో స్థానంలో భారత దేశం నిలిచిందని, ఆధునిక విధానాలను పాటించాలని, సంప్రదాయాలను పాటించాలని, మన కోసం మనం బతకడంతో పాటు, ఇతరుల గురించి బతకడమనేది ఉత్తమ విధానం అన్నారు. డ్రగ్స్ ఇప్పుడు అతి పెద్ద సవాలుగా మారిందని, నో టూ డ్రగ్స్ అంటు పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# పత్తి, మొక్కజొన్న, అరటి రైతులను ఆదుకోండి

>> రాయలసీమలో 40 వేల హెక్టార్లలో అరటి ఉత్పత్తి అవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డిసెంబరు మొదటి వారం నుంచి అరటి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే అప్పటి వరకూ అరటి రైతులు నష్టపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమలో పండిన అరటిని రవాణా చేసేందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేందుకు ఓ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. ఇక పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. మొక్క జొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారు. మొక్క జొన్న మద్ధతు ధర కంటే తక్కువ రేటు పలుతున్నందున వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఈసారి 1.42 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 2.04లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రయోగాత్మ కంగా కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. అది సత్ఫలితాలు ఇస్తే మొక్క జొన్న కొనుగోళ్లకు సమస్య ఎదురైనప్పుడు దానిని ఆచరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

**పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖ:** పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజూ తనిఖీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో రాగల రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళ్ల వేగవంతం చేయాల్సిందిగా సీఎం అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్లాట్ బుకింగ్ సమస్యను పరిష్కరించిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సమీపంలోని జిన్నింగ్ మిల్లులకే పత్తిని రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తేమ శాతం లాంటి సీసీఐ నిబంధనల కారణంగా పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని సీఎం వారికి సూచించారు.

## శివమొగ్గ జైలు ఖైదీలకోసం

# అరటి గెలల్లో డ్రగ్స్, సిగరెట్ల సరఫరా

**శివమొగ్గ, నవంబరు 22:** కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ కేంద్ర కారాగారంలో అరటిగెలల సాయంతో జైలులో ఖైదీలకు మత్తు ఉత్పత్తులు, సిగరెట్లు అందచేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే అనేక మార్లు వార్తలోకెక్కిన ఈ జైల్లో కొందరు ఖైదీలు కావాలనుకుంటే లిక్కర్, సిగరెట్లు, డ్రగ్స్ వంటి నిషేధిత వస్తువులు సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలుస్తోంది. శివమొగ్గ జైలులో ఖైదీల విలాసాలకు సంబంధించిన ఆనవాళ్లు ఇటీవల బయటపడిన నేపథ్యంలో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. నిత్యం తనిఖీలు చేస్తూ.. ఖైదీలపై ఓ కన్నేసి ఉంచింది. ఈ క్రమంలోనే శనివారం రోజు ఉదయం ఒక ఆటో డ్రైవర్ వచ్చి జైలు క్యాంటీన్ కోసమని గేటు బయట ఐదు అరటి గెలలు దించి వెళ్లగా.. భద్రతా సిబ్బందికి అనుమానం వచ్చింది. దీంతో ఆ అరటి గెలలను క్షుణ్ణంగా పరిశీలించి చూడగా కాడలు తెరచి, తిరిగి అతికించినట్లుగా కనిపించింది. దీంతో సిబ్బంది వాటిని తెరిచారు. అందులో ఉన్న వాటిని చూసి షాకయ్యారు. ఎందుకంటే అరటి గెలెల్లో జాగ్రత్తగా గమ్ టేప్‌తో చుట్టిన సిగరెట్ల ప్యాకెట్లు, గంజాయి వంటి మత్తు పదార్థాలు బయటపడ్డాయి. ఈ వినూత్న స్మగ్లింగ్ పద్ధతి చూసి భద్రతా సిబ్బంది కూడా నివ్వెరపోయారు.

# ఆజాద్ సహా 37 మంది మావోయిస్టులు లొంగుబాటు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాత వార్త:** మావోయిస్టు పార్టీకి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటిరే ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఎపిలలో పదుల సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోగా ఇదే క్రమంలో శనివారం నాడు తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఎదుట 37 మంది అజ్ఞాత మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. వీరిలో 25మంది మహిళలు వున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు మరో ముగ్గురు డివిజన్ క మిటీ సభ్యులు తొమ్మిది మంది ఎసిఎంలు ,22 మంది దళ సభ్యులు వున్నారు. వీరు తమ వద్ద వున్న ఒక ఎకె 47 తుపాకి, రెండు ఎ స్ఎల్ఆర్ తుపాకులు, నాలుగు 303 తుపాకులు, ఒక జి2 తుపాకి, 346 తూటాలను ఈ సందర్భంగా అందజేశారు. లొంగిపోయిన వారిలో ము లుగు జి ల్లాకు చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్ (49), పెద్దపల్లి జిల్లా రామగుండంకు చెందిన అప్పాపి నా రాయణ అలియాస్ రమేష్ (70), ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా జి ల్లా జేగర్‌గుండాకు చెందిన ముచ్చకి సోమడా అలియాస్ ఎర్రా (ఇతను దక్షిణ బస్తర్ డివి జన్ కమి టీ నాయకుడు కూడా)లు కీలకమైన వారు. వీరిపై తలా 20 లక్షల రూపాయల రివార్డు వుంది. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీలో వున్న ఛ త్తీస్‌ఘడ్ దండకారణ్య కమిటీ నక్సల్స్ నూపో గంగా అలియాస్ నీలేష్ (25), మడవి సుక్మా, (25), కట్టం మోటూ (22), ఉయికే బిచ్చే, పూనెం ఉంగి (23), అబ్కా రైమోతి (20), కుడియం దేవే అ లియాస్ రోషిణి (21), బస్తర్ కమిటీ నక్సల్స్ సోడి సుక్కి (20), సోడి పైకి (20), సోడి హిడుమా (17), దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ సభ్యులు మడవి సోనా (38). హేంలా అడుమే (35). ముచ్చకి ఊరా (22), కుడం లక్ష్మి (22 ). సోడి సోమిడి (24), పొడియం మసే (26). వద్దం రైను (25) కారం మంగలి (32), మడివి మాంకీ (21), కుంజల కమల (18) పొడియం జోగా (20) , మిద్యం మల్లే (22) వెకో కోసి (22) ఊకె రణిత (22), సోడి మంగి (25), ఉయికే రత్న (20), వెట్టి జోగి (22), ఓయం లాలి (22), మోడియం రోని (21), కోర్సా లక్ష్మీ (21), కులుము ఉంగి (20), హెమ్లా భీమీ (20), మడివి కోసా (27), నుపో మక్కీ (24)లు వున్నారు. లొంగిపోయిన వారిలో 20 లక్షల రూపాయల రివార్డు వున్న ముగ్గురికి చెక్కులను అందించగా మిగతా వారికి తక్షణ సహాయం కింద తలా 25 వేల రూపాయల నగదును అందించారు. లొంగిపోయిన నక్సలైట్లకు నూ. 1.41 కోట్ల నగదును త్వరలో అందజేస్తామని డిజిపి తెలిపారు. మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎపిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన దానికి తమకు ఎలాంటి సంబంధం లేదని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. హిడ్మా తమ వద్దకు లొంగిపోయేందుకు రాలేదని, ఈ విషయంలో వస్తున్న వార్తలు నిజం కావని ఆయన తెలిపారు.

# డిసెంబరు చివరికి గుంతలులేని రోడ్లు

## పనులు చేపట్టని కాంట్రాక్టర్లపై చర్యలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో రహదారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో రాబోయే డిసెంబర్ చివరి నాటికి రాష్ట్రంలో రహదారులన్నింటిని గుంతల రహితంగా తీర్చిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. శనివారం ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టీ కృష్ణబాబు, ఆర్ బీ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి పనుల స్థితిగతులపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి మరమ్మత్తుల పనుల తీరుపై ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రి, ప్రత్యేక ముఖ్య కార్య దర్శిలను సీఎం ఆదేశించారు.. అదే సమయంలో ఇప్పటికీ పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అదే సమయంలో రహదారులు మరమ్మతు పనుల నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడవద్దని, అత్యుత్తమంగా ఉండేలా చూడా లన్నారు. రహదారుల అభివృద్ధిలో అత్యున్నత సాంకేతిక విధానాలను, వినూత్న మెటీరియల్ ను ఉపయోగించే విధానాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. గత ఏడాది గుంతల రహిత రహదారులే లక్ష్యంగా మిషన్ పాత్ హోల్ ఫ్రీ లో భాగంగా రూ. 861 నిధులతో రాష్ట్రంలో రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దడం జరిగింది. అయితే గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కనీసం రెన్యువల్ కూడా చేపట్టకపోవడం, రహదారులు పూర్తిగా నిరక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల రహదారులు మరింత అధ్వాన్నంగా మారాయి. అయినప్పటికీ ఈ ఏడాది రహదారుల నిర్వహణ మరియు ఇంప్రూవ్మెంట్ కోసం రూ. 2500 కోట్లతో పనులు చేపట్టేందుకు ఇప్పటికే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా రూ. 400 కోట్లు నాబార్డ్ నిధులతో 1250 కి.మీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం 191 పనులు మంజూరు చేయడం జరిగింది. ఈ పనులన్నీ ఇప్పటికే టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించడం జరిగింది. ఇవి కాకుండా రూ. 600 కోట్లు మూలధన వ్యయం కింద 227 పనులు మంజూరు చేయడం జరిగింది. వీటితో పాటు 1450 కిలోమీటర్ల మేర రహదారులు అభివృద్ధి చేయడానికి గుత్తేదారులను గుర్తించి పనులు అప్పగించడం జరిగింది. ఇవి కాక మరో 2,104 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధి కోసం 274 పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఇందుకోసం రూ. 1000 కోట్లతో ఆయా పనులకు టెండర్లు పిలవడం జరిగింది. డిసెంబర్ నెల మొదటి వారంలో ఈ పనులన్నింటినీ గుత్తేదారులు గుర్తించి పనులు మొదలు పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఇవి కాకుండా వివిధ కారణాలతో గుత్తేదారులకు అప్పగించి రద్దయిన రూ. 277కోట్లతో 607 కి.మీ రహదారుల నిర్వహణ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. రాబోయే 2 - 3 రోజుల్లో ఈ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయడంతో పాటు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుంది. ఇవి కాకుండా మరో రూ. 233 కోట్ల రూపాయలతో రహదారులు అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇందుకు ఇప్పటికే ఆర్థిక శాఖ నుంచి అను మతులు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం ఒక్క ఏడాది వ్యవధిలో రూ. 2500 కోట్లతో 5471 కిలోమీటర్ల రహదారులు అభివృద్ధికి పరిపాలన అనుమతులు ఇచ్చిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతోంది.ఇవి కాకుండా 9101 కిలోమీటర్ల అత్యవసర మరమ్మత్తుల కోసం రూ. 500 కోట్లతో ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించడం జరుగుతుంది.. మొంథా తుఫాను వల్ల దెబ్బతిన్న దాదాపు 4794 కిలోమీటర్లు రహదారులను మరమ్మత్తు చేయడం కోసం ఈ నిధులను ఉపయోగించడం జరుగుతుంది. గుత్తేదారుల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆర్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశాలు ఇప్పటికే పలుమార్లు నిర్వహించడం జరిగింది. ఆర్ బీ శాఖ ఉన్నతాధికారులతో ఇటీవల పుట్ట పర్తి, విశాఖపట్నంలోనూ, ఎప్పటికప్పుడూ విజయవాడలోనూ మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమావేశాలు నిర్వహించడం పనుల పురోగతిని సమీక్షించడం జరుగుతుంది. ఇప్పటికే ప్రారంభించిన పనులన్నీ డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు.

# ఎపి బ్రాండ్‌ను నిలబెడతాం

## 2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 22,పభాతవార్త ప్రతినిధి:** కొత్త లేబర్ కోడ్ స భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. వీటితో ఉదో ్యగుల భద్రత మరింత బలోపేతమవుతుందని,వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం,హక్కులు ప్రాముఖ్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపం లోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణలను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోడీకి అభినందలు తెలిపారు.అమరావతి నిర్మాణం కూడా వేగంగా చేపడుతున్నాంప్రతీ ఇంటిలో ఒక పారిశ్రామిక వేత్త ఉండాలిఏపీ ఇక ఏఐగా మారాలి. విశాఖలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ వల్ల ఇతర దేశాలకు సేవలు అందుతాయి.2027 డిసెంబర్ కు పోలవరం ప్రాజెక్టుకు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.పీ4 అనుసంధానం ద్వారా పేదలకు చేయూత ఇచ్చి జీవన ప్రమాణాలను పెంచుతాం. 2047 నాటికి భారత్ ప్రపంచలో నెంబర్ వన్ గా మారుతుంది. అందులో స్వర్ణాంధ్ర కూడా అగ్రస్థానంలో ఉంటుంది. తద్వారా ప్రజల ఆర్థిక పరిస్థితి కూడా గణనీయంగా పెరుగుతుంది. ఏపీకి కావాల్సింది సుస్థిరమైన పాలనే అన్నారు.గడిచిన అయిదేళ్లలో మనం ఇటువంటి పండగలు జరుపుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. సూపర్ జీఎస్టీ పండుగ చాలా చక్కగా వ్యాపారస్తులు జరుపుకుంటున్నారు. ఒకప్పుడు నాలుగు వస్తువులు కొంటే ఇప్పుడు అదనంగా మరో నాలుగు కొంటున్నారు. దసరా అంటే ఒకప్పుడు కలకత్తా గుర్తు వచ్చేది. కానీ ఇప్పుడు విజయవాడ గుర్తొచ్చే విధంగా ఫెస్టివల్ నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పుడు పాజిటివ్ వైబ్రేషన్ వస్తుంది. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. వెంటిలేటర్ పై ఆర్థిక వ్యవస్థకు ప్రాణం పోసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. అమరావతి పనులు గాడిలో పడ్డాయి. ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఇస్తున్నాం. సూపర్ జీఎస్టీ ద్వారా సూపర్ సేవింగ్ జరిగాయి. ప్రతి ఒక్క కుటుంబానికీ మేలు జరిగే విధంగా జీఎస్టీ రిఫార్మ్స్ వచ్చాయి అని చెప్పారు.రాష్ట్రంలో మళ్ళీ వైకుంఠపాళి వద్దు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్రం ప్రాణం పోసింది.16 నెలల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టాం. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఉద్యోగులకు కూడా ఆర్థిక ప్రయోజనాలు కల్పించామన్నారు.ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించామన్నారు. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచి, ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నామని వెల్లడించారు. ఉచిత ఇసుకు విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టి, ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించామన్నారు. సైనిక శక్తిలోనూ మనమేంటో ఆపరేషన్ సింధూర్‌తో నిరూపించామన్నారు. శత్రుదేశాలు తూటాలు పేల్చితే మిస్సైళ్లతో బదులిచ్చిన మన త్రివిధ దళాలకు జై కొడదామని పిలుపునిచ్చారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసి సకాలంలో పనులు జరిగేందుకు సహకరించిందన్నారు. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించామని తెలిపారు.

## వారం - వర్జ్యం

23-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
తదియ రా.7.23
మూల రా.7.26.అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.6.00-7.46
దు.ము.3.59-సా.4.44
ఉ.9.00-9.45
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వివాహాది శుభకార్యా యత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని పనులు చక్కదిద్దుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధికమిస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**సింహం:** పారిశ్రామిక రాజకీయ రంగాల వారికి కొంత అనుకూలంగా ఉంటుంది. ఋణాలు తీరుస్తారు. వస్త్రలాభం ఉంది.

**కన్య :** స్తంభించిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడానికి మీరు చేసే యత్నాలు ఫలిస్తాయి. వివాహం ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**తుల :** ఆర్థిక విషయాలలో తన పర భేదం ఉండదన్న విషయాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు.పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** సహోదరీ వర్గానికి సహాయ సహకారాలను అందిస్తారు. అయితే మాట తీరు వలన స్వల్పమైన సమస్యలు ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** దీర్ఘాలోచనలు కొనసాగుతాయి. సంతాన విషయాలపైన ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తారు. వాహన సౌలభ్యం కలదు.

**మకరం:** కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు. ధనాన్ని కన్నా ఆత్మ గౌరవానికి ప్రాముఖ్యత నిస్తారు.

**కుంభం:** మీ ముందు ఒక మాట, మీ వెనుక ఒక మాట చెబుతూ వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా మెలగవలసి వస్తుంది.

**మీనం:** ఋణ యత్నాలు ఫలిస్తాయి. తాత్కాలికంగా చేసే నూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డ్రగ్స్, ఉగ్రలింక్‌లు ఛేదించాలి

## జోహాన్స్‌బర్గ్ సదస్సులోన ప్రధాని మోడీ కీలక ప్రసంగం

**జోహాన్స్‌బర్గ్, నవంబరు 22:** దక్షిణాఫ్రికాలోజరుగుతున్న జి20 దేశాల సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోడీ నాలుగుప్రధాన కార్యాచరణలను ప్రతిపాదించారు. ఈ నాలుగు కీలక కార్యాచరణల్లో గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ, ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనీషియేటివ్, గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటుచేయడంతోపాటు అంతర్జాతీయంగానూ జి20 దేశాలమధ్య డ్రగ్స్, ఉగ్రవాదుల లింకులను ఛేదించి ధ్వంసచేయాలని పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధికి ఎంతో ఆటంకం అడ్డంకి గా మారిన ఈ సంబంధాలను ఆదిలోనే తుంచివేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ నాలుగు కార్యాచరణలతో అన్నిరంగాల్లో సమిష్టి వృద్ధిని సాధించగలుగుతామని అన్నారు. జి20 తొలిరోజు సదస్సు సమ్మిళిత, సుస్థిర అభివృద్ధిపై జరిగింది. భావితరాల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ సాంప్రదాయ విజ్ఞాన రిపాజిటరీవల్ల ఎంతో మేలుచేస్తుందని, సుస్థిర జీవనశైలి అలవడుతుందని, విజ్ఞాన సముపార్జనకు దోహదంచేస్తుందని అన్నారు.

ఇలాంటి సాంప్రదాయ విజ్ఞానం పరంగా భారత్‌కు ఎంతో చరిత్ర ఉందని వీటిని వ్యాప్తిలోకి తీసుకురావడంద్వారా మంచి ఆరోగ్యం, ఉత్తమజీవనశైలికి అలవరిచినట్లవుతుందని అన్నారు. జి20 దేశాల సదస్సుకు హాజరైన మోడీ తొలిరోజు ప్రసంగంలో మాట్లాడుతూ ఆఫ్రికా ఖండం అభివృద్ధి ప్రపంచ ప్రగతికి కీలకమవుతుందని, ఈ ఆఫ్రికా ఖండంపట్ల భారత్ నిరంతరం సంఘీభావంతోనే నడిచిందని చెప్పారు. ఆఫ్రికా నైపుణ్యాల కార్యాచరణతో శిక్షకులకు మరింత శిక్షణ ఇచ్చే వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. దీనివల్ల మిలియన్లకొద్దీ సర్టిఫైడ్ శిక్షకులు తయారవుతారని, ఆఫ్రికాలో వచ్చే దశాబ్దంలోనే పదిలక్షలమంది శిక్షకులను రూపొందించగలమని అన్నారు.

వీరంతా మళ్లీ యువతకు శిక్షణ ఇస్తారని, ఇలా రెట్టింపుస్థాయికి చేరుతూ ఖండం మొత్తం ఉద్యోగార్హత నైపుణ్యాలను కలిగిఉండే యువతను తీర్చిదిద్దుతుందన్నారు. స్థానిక సామర్థ్యం పెంచడంతోపాటు ఆఫ్రికా సుదీర్ఘ అభివృద్ధిని కూడా మరింత శక్తివంతంచేస్తుందని అన్నారు. అలాగే జి20 గ్లోబల్ హెల్త్‌కేర్ స్పందన బృందాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. అత్యవసర వైద్యసమయాల్లో ఈ గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్‌టీమ్ సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.

23-11Pg3exHMNWJQE.qxd:23-11Pg3exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1

వాహిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 292 పేజీలు: 16 వెల: 8.00

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



శనివారం పుట్టపర్తిలోని సత్యసాయిబాబా మహాసమాధి వద్ద అంజలి ఘటిస్తున్న రాష్ట్రపతి ముర్ము

లోక కల్యాణానికే ఆయన ఆవిర్భవించారు..
బాబా శతజయంతి ఉత్సవాలలో రాష్ట్రపతి ముర్ము
మహాసమాధిని దర్శించి నివాళులర్పించిన రాష్ట్రపతి
సత్యసాయి సిద్ధాంతాలకు భక్తులు బ్రాండ్ అంబాసిడర్లు కావాలి: సిఎం చంద్రబాబు

# శాంతి స్వరూపం సత్యసాయి

**పుట్టపర్తి, నవంబరు 22 ప్రభాతవార్త:** సత్యం, మంచి వ్యక్తిత్వం, శాంతి, ప్రేమ వంటిని పాటించాలని సత్యసాయి బాబా నిరంతరం బోధించేవారని, లోక కళ్యాణం కోసం బాబా పనిచేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోందని తెలిపారు. పుట్టపర్తిలో జరుగుతోన్న సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలకు ఆమె హాజరయ్యారు.అంతకు ముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా మహాద్భాగ్యం. మానవ సేవే మాధవసేవ అని బాబాభావించేవారు. సమాజానికి సేవలందించిన మహానుభావుల్లో సత్యసాయిబాబా అగ్రభాగాన ఉన్నారు. చాలా

>>2



జోహాన్స్‌బర్గ్ సదస్సులో మాట్లాడుతున్న పిఎం మోడీ

డ్రగ్స్, ఉగ్రలింక్‌లు
# ఛేదించాలి
జి-20 దేశాలు మరింత సమన్వయంతో సాగాలి

2లో

పత్తి, మొక్కజొన్న, అరటి
# రైతులను ఆదుకోండి
కేంద్రానికి సిఎం చంద్రబాబు లేఖ

**సత్యసాయి జిల్లా,(పుట్టపర్తి), నవంబరు 22 ప్రభాతవార్త:** రాయలసీమలో పండిన అరటిని ముంబై లాంటి మార్కెట్ లకు తరలించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ముంబై, కలకత్తా లాంటి ప్రాంతాలకు తరలించి అక్కడి మార్కెట్లలో విక్రయించాలని సూచించారు. అరటి ధరలు, పత్తి,మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై ప్రతీ రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహారాష్ట్ర లాంటి ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు అరటి లోడుతో కూడిన రైల్వే వ్యాగన్లను పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం

>>2






23-11pg8exHMNWJQE.qxd:23-11pg8exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1



# కాకినాడ, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల్లో నిర్లక్ష్యంపై సిఎం చంద్రబాబు ఆగ్రహం



**విజయవాడ,నవంబరు22, ప్రభాతవార్త ప్రతినిధి :** కాకినాడ, రాజమహేంద్రవరం ప్రభుత్వాసు పత్రుల్లో వైద్య సేవల్లో నిర్లక్ష్యంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చూపిన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు. కాకినాడ జీజీహెచ్‌లో మృతి చెందిన గర్భిణి కుటుంబానికి సాయం అందించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు తెలిపారు. కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగిన ఘటనలో, తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి అక్టోబర్ 2025 తేదీకి గడువు ముగిసిన మందులను నవంబర్ 8న అక్కడ ఆసుపత్రి వర్గాలు ఇచ్చాయి. వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు ఘటనలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 నెలల గర్భిణి మల్లేశ్వరికి కొన్ని మెడిసిన్లు పడవనీ, అలెర్జీ ఉందనీ, వీటితోపాటు హైపర్ టెన్షన్, డయాబెటిస్ కూడా ఉన్నాయని కేస్ షీట్ లో నమోదు చేసి ఉన్నట్లు తెలుస్తుంది. వాటిని పరిగణనలోకి తీసుకోకుండా కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నవంబర్ 20న మధ్యాహ్నం పీజీ విద్యార్థిని గర్భిణికి అలెర్జీ ఉన్న ఇంజెక్షన్‌ను ఇచ్చారు. దీనివల్ల పేషెంట్‌కు వెంటనే ఫిట్స్, అనంతరం కార్డియాక్ అరెస్ట్ అయ్యింది. ఈ క్రమంలో ఆమె రాత్రి 10 గంటల సమయంలో మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణా లోపం కూడా దీనికి కారణమని కారణమని తేలింది. ఇదిలా ఉండగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి అక్కడి వైద్య సిబ్బంది అక్టోబర్ 2025 నాటికి గడువు ముగిసిన మందులు నవంబర్ 8న ఇచ్చారు.

వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు సంఘటనలు వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని పలువురు ధ్వజమెత్తు తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

# ఛాయ్ రాస్తా అవుట్ లెట్ ప్రారంభించిన నారా భువనేశ్వరి



**కుప్పం, నవంబరు 22: ప్రభాతవార్త:** ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారుచేయాలనే సంకల్పంలో భాగంగా కుప్పంలో డ్వాక్రా మహిళలచే ఏర్పాటుచేసిన ఛాయ్ రాస్తా అవుట్లెట్ను ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరీ ప్రారంభించారు. రుచి, శుచి, నాణ్యత ప్రధానంగా కార్పొరేట్ తరహాలో ఏర్పాటైన ఛాయ్ రాస్తా అవుట్ లెట్లో ఆమె మొదటి ఛాయ్ని కొనుగోలు చేశారు.. చాయ్ రాస్తా అవుట్లెట్లో రుచి, శుచి చక్కగా ఉన్నాయని ఆమె ప్రశంసించారు. ఐఐఎం, ఐఐటి గ్రాడ్యుయేట్ల భాగస్వామ్యంతో రూపొందించిన చాయ్ రాస్తా చాలా సరికొత్తగా ఉందని ఆమె అభినందించారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు కావాల్సిన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భువనేశ్వరీ అన్నారు. కుప్పం డెవలప్మెంట్ ఆధారిటీ (కడా) మద్దతుతో ముందుగా కుప్పంలో ఈ ఛాయ్ రాస్తా అవుట్ లెట్ ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రతి నెల స్థిరమైన ఉపాధితో పాటు వారికి గౌరవాన్ని కల్పించేలా ఛాయ్ రాస్తా అవుట్ లెట్లు పనిచేయన్నాయి. మెప్మా భాగస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాలు, నగరాల్లో ఛాయ్ రాస్తా అవుట్లెట్లు ప్రారంభం కానున్నాయి. డ్వాక్రా మహిళలకు స్థిరమైన ఆదాయం, గౌరవం ఛాయ్ రాస్తా అవుట్ లెట్లతో లభిస్తుందని ఛాయ్ రాస్తా సీఈఓ మైకేల్ జోషి తెలిపారు.. మహిళలు ఎంతో సులువుగా ఛాయ్రాస్తా అవుట్ లెట్ నిర్వహించవచ్చని, ఆధునాతన టెక్నాలజీతో ఈ ఛాయ్ రాస్తా అవుట్ లెట్లు ఉంటాయన్నారు.



# ముగిసిన రాష్ట్రపతి ముర్ము ఒకరోజు పర్యటన

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 22, ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ ఒకరోజు పర్యటన ముగిసింది. శనివారం బేగంపేట విమానాశ్రయం నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విమానంలో బయలుదేరి పుట్టపర్తికి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కలెక్టర్ హరిచందన దాసరి, డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనార్ ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు. ఈ సందర్బంగా నగర పోలీసుల ఆధ్వర్యంలో బేగంపేట విమానాశ్రయంతోపాటు రాష్ట్రపతి ప్రయాణించిన మార్గంలో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసారు.

# 27తో ముగియనున్న జెఇఇ మెయిన్-2026 దరఖాస్తుల ప్రక్రియ

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటిలు, ఎన్ఐటీల్లో ఇంజి నీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఈఈ) (మెయిన్) పరీక్ష మొదటి విడత పరీక్షలకి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 27తో ముగియనుంది. అక్టోబరు 31 నుంచి ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ 27తో ముగియనుంది. వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 వరకు మొదటి విడత పరీక్షలను నిర్వహించనున్నారు. జనవరి మొదటి వారంలో పరీక్షలను నిర్వహించే నగరాలను ప్రకటించనున్నారు. అడ్మిట్ కార్డుల డైన్‌లోడ్ ప్రక్రియను ఎప్పటి నుంచి ప్రారంభిస్తారనేది దరఖాస్తుల ప్రక్రియ ముగిసిన తరువాత ప్రకటించనున్నారు. ప్రతి ఏడాది రెండు విడతలుగా జెఈఈ మెయిన్ పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా జెఈఈ మెయిన్- 2026 మొదటి సెషన్ పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో జెఈఈ మెయిన్-2026ను రెండు సెషన్‌లలో (జనవరి, ఏప్రిల్ 2026) నిర్వహించ నుంది. ఇందుకు సంబంధించి సెషన్-1 కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తు న్నారు. రెండో సెషన్‌కి సంబంధించిన పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 10 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జనవరి చివరి వారం నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) నిర్ణయించింది. విద్యార్థులు దరఖాస్తులో ఆధార్‌తోపాటు, మెమో ఆధారంగా ఉన్న పేర్లను నమోదు చేసుకునే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని ఎన్‌టిఏ అధికారులుసూచించారు. మొదటి విడత జెఈఈ మెయిన్ పరీక్షల ఫలితాలను వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న విడుదల చేయనున్నట్టు ఎన్‌టిఏ ప్రకటించింది. జెఈఈ మెయిన్ పరీక్షలను మొత్తం 13 భాషల్లో నిర్వహించనున్న సంగతి తెలిసిందే.



గీత కార్మికుల సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# గీత కార్మికులకు 45 లక్షల తాటి, ఈత మొక్కల పంపిణీకి ప్రభుత్వం సిద్ధం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 45 లక్షల తాటి, ఈత మొక్కలను పంపిణి చేసేందుకు సిద్దంగా ఉందని, వాటి పెంపకానికి కల్లుగీత సంఘాలు ముందుకు రావాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మొక్కలు నాటేందుకు వాటిని పెంచేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం అంటే తనకు ఎంతో గౌరవమని ప్రభుత్వంతో చర్చించి మర్రిగూడ మండలం చర్లగూడెం రిజర్వాయర్‌కు ధర్మభిక్షం పేరు పెట్టె విధంగా కృషి చేస్తానని మంత్రి తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన గీతపనివారల సంఘం రాష్ట్ర సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్ అధ్యక్షత వహించారు. గీత కార్మికుల రక్షణతోపాటు తమ పిల్లల విద్యాభ్యాసానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ పిల్లలు నెగ్గెందుకు విద్య చాలా అవసరమని, తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను చదివించుకోవాలని సూచించారు. గీతకార్మికులకు ఎక్స్‌గ్రేషియా, కాటమయ్య రక్ష, సంఘపరమైన భవనాలకు సంబంధించి అన్ని గౌడ కులపెద్దలతో కలిసి అమలు జరిగేలా చేద్దామన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి తాను సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి ట్యాంక్‌బండ్‌పైన సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటును త్వరలో ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, సంఘం ప్రధాన కార్యదర్శి డి.జి. సాయిలుగౌడ్, కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం, ఉపాధ్యక్షుడు కెవిఎల్, దూసరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వైద్య విధానపరిషత్‌ను పూర్తిస్థాయి ప్రభుత్వ శాఖగా మార్చాలి

## ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజీల్లోని ఖాళీ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి

## మంత్రి దామోదర రాజనర్సింహాకు టిజిజిడిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య విధాన పరిషత్తు(టివివిపి)ను పూర్తిస్థాయి ప్రభుత్వ శాఖగా మార్చాలని తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టిజిజిడిఎ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దాంతోపాటు వైద్య శాఖలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు విజ్ఞప్తి చేసింది. డిఎంఇ, డిహెచ్, టివివిపి విభాగాల్లో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అసోసియేషన్ నేతలు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పలుమార్లు హామీ ఇచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టివివిపిని పూర్తిస్థాయి ప్రభుత్వ శాఖగా మార్పు చేయాలని కోరారు. టివివిపిని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్‌గా మార్చుతామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ.. ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. దీని మూలంగా టివివిపి వైద్యుల పరిపాలన, సేవా నియమాలు, పదోన్నతులు, ప్రమోషన్లపై నేరుగా ప్రభావం చూపుతోందని అసోసియేషన్ నేతలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను అత్యవసరంగా భర్తీ చేయాలని కోరారు. వైద్యవిద్యా నాణ్యతను నిలబెట్టడానికి ఇది అత్యంత కీలకంగా మారుతుందన్నారు. ఫెరిఫెరల్ మెడికల్ కాలేజ్ అలవెన్స్ మంజూరును ప్రభుత్వం ఆమోదించినప్పటికీ ఇంకా విడుదల కాలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిమూలంగా కొత్త మెడికల్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిజిజిడిఎ నేతలు తెలిపారు.

జిఓఎంఎస్ నంబర్ 142ను సవరణ చేయాలన్నారు. జిఓ మూలంగా డిఎంహెచ్ఓ పోస్టులను జనరల్ లైన్ డాక్టర్లకు కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా, సవరణ నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదన్నారు. వెంటనే సవరణ చేస్తూ జీవో జారీ చేయాలని మంత్రిని కోరారు. డిహెచ్, డెంటల్ కేర్ వైద్యుల కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(సీఎఎస్) అమలు విషయంలో ప్రభుత్వం అంగీకరించినప్పటికీ, కార్యరూపం దాల్చలేదన్నారు. మంత్రిని కలిసిన వారిలో టిజిజిడిఎ అధ్యక్షుడు డాక్టర్ నరహరి బాపనపల్లి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలూప్రసాద్ రాథోడ్, ట్రెజరర్ డాక్టర్ ఎం.కె. రౌఫ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ దీన్ దయాల్, సీఈసీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్ ఉన్నారు.

# జనాభాకు అనుగుణంగా పశు సంరక్షణ, పెంపకం పెరగాలి

## చేపలు, గొర్రెలు, మేకలు, పశు సంరక్షణకు కృషి

## ఘనంగా పశువైద్య విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవంలో పశుసంవర్ధక శాఖ కార్యదర్శి ఇలంబర్తి

**హైదరాబాద్ (అత్తాపూర్) నవంబరు 22, ప్రభాతవార్త :** తక్కువ ధరకు దొరికే గుడ్లలో పోషకాలు చాలా ఉన్నాయని ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలని పశుసంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, రవాణా శాఖ కార్యదర్శి డా. ఇలంబర్తి పేర్కొన్నారు. శనివారం పివి ఎన్ఆర్ తెలంగాణ పశువైద్య విశ్వవిద్యా లయం 11వ విశ్వ విద్యాలయ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఇలంబర్తి హాజరై హార్టికల్చర్ వీసీ అంజి రెడ్డి, పశువైద్య విశ్వవిద్యా లయ వీసీ జ్ఞాన ప్రకాష్ లతో కలిసి జ్యోతి వెలి గించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐసి ఎఆర్ షెడ్యూల్డ్ కుల ఉప ప్రణాళిక నిధుల కింద మంజూరు చేసిన ఇ రిసోర్సెస్ (పుస్తకాలు, జర్నల్స్)ను ఆయన ప్రారంభించారు. వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ నందు అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా ఆయన సందర్శించి పాడి రైతులు, పెంపుడు జంతువుల యజ మానులకు అందించే ఉత్తమ క్లినికల్ సేవలను ప్రశంసించారు. ప్రజారోగ్యం పరంగా ఈ రంగం ప్రాముఖ్యతను రాష్ట్ర జిఎస్డిపికి ఈ రంగం సహకారాన్ని పునరుద్ఘాటించారు. పాలు, గుడ్డు, మాంసం ఉత్పత్తుల ద్వారా తక్కవ ధరకు పౌష్టికాహారం అందించడం గురించి నొక్కి చెప్పారు. రాష్ట్ర జనాభా పెరిగిన కొద్దీ పశువు సంరక్షణ, పశువు పెంపకం పెంచాలని ఆయన కోరారు. అనంతరం మరో అతిథి కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజీరెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో పరిమితుల మధ్య పివిఎన్ఆర్‌టీవి సాధించిన పురోగతి గురించి ప్రశంసించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఎం జ్ఞానప్రకాష్ విశ్వవిద్యాలయ పరిధిలోని సంస్థల పురోగతి గురించి వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. శరత్ చంద్ర, ప్రో.డి. మాధురి, అసోసియేట్ డీన్, విస్తరణ విభాగం అధిపతి డా సత్యనారాయణ, బోధన, బోధనేతర అధ్యాపకులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇలంబర్తి, హార్టికల్చర్ విసి అంజిరెడ్డి, విపి జ్ఞానప్రకాష్

## అజెండా పక్కనబెట్టి ఇరిగేషన్ ఇంజినీర్లకు

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్లాస్!

## ప్రాజెక్టుల అంచనా వ్యయాలు పెంచడంతో పక్కన పెడుతున్న సిఎం

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** 'ఇష్టం వచ్చినట్లు ప్రాజెక్ట అంచనాల వ్యయాలు పెంచుతున్నారు దీనితో ముఖ్యమంత్రి మన ఫైల్స్ పక్కన పెడుతున్నారు' అంటూ నీటిపారుదలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులపై శనివారం తీవ్రఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది. జలసౌధలో జరి గిన సమావేశం ఎజెండాను పక్కనపెట్టి మంత్రి అధికారులకు ఫుల్‌గా క్లాస్ తీసుకొనట్లు తెలిసింది. కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలు రూపొందించడంలో జాప్యం చేయడం, నిర్మాణంలో ఉన్న పనులలో జాప్యం జరగం వంటి అంశాలపై ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తంచేసిట్లు తెలిసింది. నీటిపారుదలశాఖ ఇంజనీర్లు రూపొందిస్తున్న అరకొర సమాచారంతో వస్తున్న ప్రతిపాదనలు సిఎం ఆఫీసు నుంచి వెనక్కిరావడమో లేదా వాటిని అక్కడే పక్కనపెట్టడమో జరుగుతున్నట్లు తెలిసింది. తుమ్మడిహట్టి నుంచి సుందిళ్ళ విఫల బ్యారేజికి నీళ్ళు తరలించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సుముఖత వ్యక్తం చేయడంలేదని అధికారులు చర్చించుకొంటున్నారు. ఇంటర్‌స్టేట్ వాటర్ రీసోర్సు యూనిట్, సిడివో డిపార్టుమెంట్ అధికారులు సరిగా పనిచేయకపోవడంతో అనేక సమస్యలు అలాగే పెండింగ్‌లో ఉంటున్నాయి. 18 అంశాల ఎంజెండా చర్చకు రాకుండానే మొత్తానికి సమావేశం ముగించారని అధికారులు చర్చించుకొంటున్నారు. ఆర్థికశాఖ అనుమతితోనే ప్రాజెక్టు వ్యయాలు పెంచుతామని ఇలాంటి సందర్భంలో సిఎం కూడా ఫైల్స్ పక్కన పెట్టడం ఏంటని కొంత మంది అధికారులు నొచ్చుకొన్నట్లు తెలిసంది. సమ్మక్కసాగర్ చత్తీస్గడ్ ఎన్‌వోసి అంశం, టిఎసి, సిడబ్ల్యుసి అంశాలతోపాటు మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ళ బ్యారేజిలను ను ఎన్‌డిఎస్ఏ సూచనలమేరు మర్మమతు చేయడానికి సంబందించిన కార్యచరణ జలసౌధలో కీలకమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉండాల్సి ఉండగా అవి కూడా పక్కన పడ్డట్లు తెలిసింది. తుమ్మడిహట్టి నుంచి సుందిళ్ళకు నీటి తరలింపు అంశం, ఎంఆర్‌పి ఉదయసముద్రం, గట్టుప్రాజెక్టు, సింగూరు ప్రాజెక్టు మరమ్మతు, మిషన్‌కాకతీయ,డిండి, జూరాల ప్రత్యామ్నయ బ్రిడ్జి,పదోన్నతలు, 2023 డిసెంబరు 7నుంచి ఇప్పటి వరకు ప్రాజెక్టులపై ఖర్చుచేసి అంశాలపై చర్చ జరగకుండా కేవలం అధికారులు ఇష్టం వచ్చినట్ల ప్రాజెక్టు కాస్ట్‌బూస్టప్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేయడంతో సమావేశం ముగిసిందని తెలిసింది.

# హైదరాబాద్‌లో పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్‌కు హైదరాబాద్ వేదిక కానుంది. ఈ నెల 25 నుండి మూడు రోజుల పాటు హైటెక్స్‌లో నిర్వహించనున్నారు. వికసిత్ భారత్ దిశగా స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్‌కు బాటలు వేసేలా వన్ నేషన్-వన్ ఎక్స్‌పో అనే థీమ్‌తో 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోను నిర్వహిస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో 50 దేశాల నుండి 500 మందికి పైగా ఎగ్జిబిటర్స్, 40 వేలకుపైగా సందర్శకులు పాల్గొంటారని నిర్వహకులు తెలిపారు. అలాగే వివిధ దేశాలకు చెందిన 1,500 మంది ప్రతినిధులు, నిపుణులు హాజరవుతారు. ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో సస్టెయిన‌బుల్ ఫీడ్ సెల్యూషన్స్, పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, అటోమేషన్, భవిష్యత్ ఉద్యోగవకాశాలు తదితర ప్రధాన అంశాలపై ఈ అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌లో చర్చ జరగనుంది.



ట్రోఫీతో మాడవి కావేరి

# అండర్-19 గోల్డ్‌క్వీన్ మాడవి కావేరి

**పెంచికల్‌పేట్, నవంబరు 22, ప్రభాతవార్త :** ఒడిశా నేలపై జరిగిన అండర్-19 జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని గుండెపల్లి గిరిజన గ్రామానికి చెందిన విద్యార్థి మాడవి కావేరి అద్భుత ప్రతిభతో బంగారు పతకం సాధించింది. మారుమూల గిరిజన గ్రామా నికి చెందిన మాడవి వనితరాంజీల కుమార్తె అయినా కావేరి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కలశాల ఉట్నూర్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. కావేరి జాతీయ వేదికపై బంగారు పతకం సాధించడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. క్రమశిక్షణ, కష్టపడే తత్తం, ఓటమిని ఓర్చుకునే ధైర్యంతో ప్రతి బౌట్‌లో ప్రత్యర్థులను వశం చేసు కుంటూ అత్యుత్తమంగా పోరాడి బంగారు పతకాన్ని సాధించిన కావేరిని గ్రామస్థులు, పలువురు అభినందించారు.

# ప్రమాదకర లేబర్‌కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** కార్మికులకు ప్రమాదకరంగా మారనున్న నూతన లేబర్‌కోడ్‌లను ఉపసంహరించుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రమాదకరమైన లేబర్‌కోడ్లను ఉపసం హరించు కోవాలని కార్మికులు దేశ వ్యాపితంగా సమ్మెలు చేస్తున్నా, కార్మిక సంఘా లతో ఎలాంటి చర్చలు లేకుండానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంట్‌లో ఏకపక్షంగా ప్రకటించి శనివారం నుండి అమలుకు పూనుకున్నదని రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాసే, ప్రమాదకరమైన కార్మిక చట్టాలను తక్షణమే ఉపసం హరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలతో కార్మికులు తమ రక్షణ కోసం సాధించు కున్న 29 పాత చట్టాలకు కేంద్రం ప్రభుత్వం తెచ్చిన లేబర్‌కోడ్స్ తిలోదకాలు ఇస్తున్నాయన్నారు. కార్మికుల వేతనాలు, పని గంటలు, సామాజిక భద్రత వంటి హక్కులను కాల రాస్తు న్నాయని మండిపడ్డారు. కొత్త చట్టాలతో కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్‌లకు అనుకూలంగాను, కార్మికుల హక్కులకు తీవ్రనష్టం కల్గించే నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయనున్నట్టు జాన్‌వెస్లీ స్పష్టం చేశారు.





రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హారగోపాల్

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ అధ్యాపకులను తక్షణమే క్రమబద్ధీరించాలి

## ప్రొఫెసర్ జి.హారగోపాల్ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగా అధ్యాపకులను క్రమబద్ధీకరించిన తరువాతే విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయా లని ప్రొఫెసర్ జి.హారగోపాల్ డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. గత రెండు దశాబ్ధాలుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వ విద్యాలయాలను నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆరోపించారు. విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ అధ్యాపకుల జెఎసి ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 శాతం నిధులు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించిందని, 15 శాతం కేటాయించవలసి ఉందన్నారు. అధ్యాపకుల క్రమబద్ధీకరణ కోసం విశ్వవిద్యాలయాల్లోని వైస్ ఛాన్సలర్స్ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయాలు దీనస్థితిలో ఉన్నాయని, పూర్తి స్థాయిలో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలపై ఉన్నత విద్యా శాఖ మండలి, విద్యా కమిషన్ దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ అధ్యాపకుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సభ అధ్యక్షుడు, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, రాష్ట్ర గ్రంథాలయాల ఛైర్మన్ రియాజ్, జెఎసి కన్వీనర్ డా.పరుశురామ్, కో-కన్వీనర్లు డా.ఓర్సు కృష్ణయ్య, పాండయ్య, రాందాస్‌నాయక్, డా.కవిత తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే జిఓ నం. 46ను ఉపసంహరించుకోవాలి

## లేదంటే పెద్దఎత్తున బిసిల ఆందోళన తప్పదు

## ఎంపి ఆర్.కృష్ణయ్య హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జిఓ నంబరు 46ను విడుదలచేసి ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కలిపి 50శాతం లోపు రిజర్వేషన్‌లు కొనసాగిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి మార్గదర్శకాలను విడుదల చేయడం బిసిలకు చేసిన పచ్చిదగా అని రాజ్యసభ సభ్యుడు, రాష్ట్ర బిసి జెఎసి ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య ధ్వజ మెత్తారు. తక్షణమే జిఓ నంబరు 46ను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రెండు రోజుల్లో అన్ని సంఘాలతో సమావేశమై పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల రిజర్వేషన్‌లపై ఒకవైపు హైకోర్టులో వాద నలు కొనసాగించడానికి గడువు ఉన్నప్పటికీ ఆ దిశగా నిబద్ధతతో చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ముందుగానే చేతులు ఎత్తివేసి జిఓను విడుదల చేసిందని ఆయన ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని గత రెండేళ్లు గా ప్రభుత్వం ప్రకటిస్తూనే బిసిలను మోసం చేస్తూ బిసిలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఈ నెల 20న డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిందంటూ, ఆ నివేదిక ఆధారంగా జిఓ నంబరు 46ను విడుదల చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రధానమంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళితే పరిష్కారం అయ్యేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని, ఇప్పటికైనా ఎన్నికలను వాయిదా వేసి కోర్టులో జడ్జిమెంట్ వచ్చేంతవరకు అగాలని, ఇచ్చిన హామీని అమలుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిసిల నుంచి తిరుగుబాటు తప్పదని ఆర్.కృష్ణయ్య హెచ్చ రించారు.

23-11Pg5.qxd:23-11Pg5.qxd 1/1/02 5:54 AM Page 1



# క'ర్నాటకం'లో కొత్త సమీకరణాలు!

## దళిత సీనియర్ నేతకు సీఎం పదవి?

### మరోసారి ఢిల్లీకి డికెవర్గం



**బెంగళూరు, నవంబరు 22:** కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం జరుగుతున్న అంతర్గత పోరు మరింత ముదిరింది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎవరికివారు మంకుపట్టుతో ఉంటే సీనియర్ దళిత ఎమ్మెల్యేను సీఎం చేయాలని ప్రతిపాదించారు. ఈరేసులో మొట్టమొదటగా వచ్చేది కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర రేసులో ముందుంటారు. తాజాగా డీకే శివకుమార్ వర్గం ఢిల్లీలో పాగా వేయగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వర్గం బెంగళూరులో ప్రతివ్యూహాలకు పదును పెడుతోంది. సీఎం పదవి మార్పు కోసం ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా, డీకే శివకుమార్ మద్దతుదారులుగా ఉన్న 10 మందికి పైగా ఎమ్మెల్యేలు గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. త్వరలోనే మరో ఎమ్మెల్యేల బృందం కూడా ఢిల్లీకి బయలుదేరనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో అప్రమత్తమైన సిద్ధరామయ్య వర్గం, డీకే దూకుడుకు కళ్లెం వేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అయిన సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌కు చెక్ పెట్టేందుకు రాష్ట్రంలో మరో ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ఇది డీకే శివకుమార్ ప్రాబల్యాన్ని తగ్గించే ఎత్తుగడగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, బెంగళూరులో సిద్ధరామయ్యకు విధేయులైన సీనియర్ మంత్రులు కేఎన్ రాజన్న, వెంకటేశ్, డాక్టర్ జి.పరమేశ్వర, హెచ్‌సీ మహదేవప్ప తదితరులు మంత్రి సతీశ్ జార్కిహోళి నివాసంలో విందు సమావేశం నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశమైంది. డీకే వర్గం ఢిల్లీలో చేస్తున్న ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని, ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. ఒకవేళ అధిష్ఠానం అధికార మార్పిడి వైపు మొగ్గుచూపితే, ముఖ్యమంత్రి పదవి డీకే శివకుమార్‌కు కాకుండా దళిత నేతకు ఇవ్వాలని వారు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో దళిత నేతలు కూడా ప్రత్యేకంగా సమావేశం కావడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. మొత్తం మీద, విందు రాజకీయాలు, వర్గ సమీకరణాలతో కర్ణాటక కాంగ్రెస్‌లో పోరు తీవ్రస్థాయికి చేరింది. ప్రస్తుతం రెండు వర్గాలు అధిష్ఠానం నిర్ణయం కోసం వేచిచూస్తున్నాయి. రాబోయే కొన్ని రోజులు కర్ణాటక రాజకీయాలకు అత్యంత కీలకం కానున్నాయి.

# ట్రంప్ శాంతిప్రతిపాదనకు పుతిన్ అంగీకారం



**మాస్కో, నవంబరు 22:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 28అంశాల శాంతి ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. 2022 నుంచి కొనసాగుతున్న ఈ భీకర యుద్ధానికి ఒక తుది పరిష్కారం కనుగొనడానికి ఈ ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ టివిలో చేసిన ప్రసంగంలో పుతిన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికా నుంచి తమకు ప్రతిపాదన అందిన విషయాన్ని ధ్రువీకరించారు. తుది శాంతియుత పరిష్కారానికి దీనిని ఆధారంగా ఉపయోగించుకోవచ్చని నేను నమ్ముతున్నానని పుతిన్ పేర్కొన్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో జరిగిన చర్చల సందర్భంగా అమెరికా వైపు నుంచి కొన్ని సర్దుబాట్లు, సౌలభ్యం చూపాలని కోరినట్లు పుతిన్ తెలిపారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నప్పటికీ రష్యా ఈ ప్రతిపాదనకు అంగీకరించిందని ఆయన వివరించారు. అదే సమయంలో ఈ ప్రతిపాదనను ఉక్రెయిన్ తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పుతిన్ హెచ్చరించారు. ఒకవేళ కీవ్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తే గతంలో కుపియాన్స్క్‌లో జరిగిన పరిణామాలే యుద్ధరంగంలోని ఇతర కీలక ప్రాంతాల్లోనూ పునరావృతం అవుతాయి. మొత్తం మీద ఈ పరిస్థితి మాకు ఆమోదయోగ్యమేనని ఆయన స్పష్టం చేశారు. మరో వైపు, ఈ శాంతి ప్రణాళిక రష్యా డిమాండ్లకు అనుకూలంగా ఉందని భావిస్తున్న ఉక్రెయిన్ తీవ్ర సందిగ్ధంలో పడింది.

దీనిపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ ఇప్పుడు ఉక్రెయిన్ ముందు చాలా కఠినమైన ఎంపిక ఉంది. ఆత్మగౌరవాన్ని వదులుకోవడమా? లేక ఒక ప్రధాన భాగస్వామి మద్దతును కోల్పోవడమా? అనేది తేల్చుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, నిజమైన, గౌరవప్రదమైన శాంతిని అందించే ప్రణాళిక కోసం తాము ఎదురుచూస్తున్నామని, ట్రంప్ బృందం ప్రయత్నాలను గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శాంతి ప్రణాళికను అంగీకరించేందుకు ఉక్రెయిన్‌కు వచ్చే గురువారం వరకు ట్రంప్ గడువు విధించారు.



## దుబాయ్ ఎయిర్‌షోలో వింగ్‌కమాండర్ మృతి

### ఘటన చూస్తూ హతాశుడైన అతని తండ్రి!

**న్యూఢిల్లీ, నవంబరు 22:** భారత వైమానిక దళానికి చెందిన తేజస్ యుద్ధవిమానం దుబాయ్ ఎయిర్‌షోలో కూలిపోవడంతో వింగ్‌కమాండర్ నమాంశ్ స్యాల్ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కుమారుడు పాల్గొన్న ఎయిర్‌షో వీడియోలను నమాంశ్ తండ్రి ఆసక్తిగా చూస్తోన్న సమయంలో ఈ షాకింగ్ ఘటన జరిగింది. ఆ దృశ్యాల ద్వారానే కుమారుడి మరణవార్తను తెలుసుకుని ఆ తండ్రి హతాశులయ్యారు. నమాంశ్ తండ్రి జగన్నాథ్ స్యాల్ హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. నమాంశ్ దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ యుద్ధవిమానాన్ని నడుపుతుండటంతో ఆ దృశ్యాలను యూట్యూబ్‌లో చూస్తున్నారు. అప్పుడే విమానం కుప్పకూలిపోవడం ఆయన కంటపడింది. దాంతో వెంటనే తన కోడలికి ఫోన్ చేశారు. ఆమె కూడా వైమానిక దళంలో వింగ్ కమాం డర్‌గా ఉన్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే కొందరు అధికారులు జగన్నాథ్ ఇంటికి వచ్చారు. దాంతో తన కుమారుడికి ఏదో చెడు జరిగిందని ఆయన మనసు కీడు శంకించింది. కానీ అప్పటికే అంతా జరిగిపో యిందని ఆయన కన్నీరుమున్నీరయ్యారు. కుమారుడి మృతదేహం భారత్‌కు ఎప్పుడు తీసుకువస్తారనే దానిపై ఆ అధికారులు స్పష్టత ఇవ్వలేదని, అక్కడ అధికారిక ప్రక్రియలు పూర్తిచేసేందుకు రెండు రోజుల సమయం పట్టవచ్చని ఆయన విలపించారు. ఎయిర్‌షోలో తన విన్యాసాలను టివి, యూట్యూబ్‌లో చూడమని వెళ్లేముందు నమాంశ్ చెప్పాడని గుర్తుచేసుకున్నారు. నమాంశ్ తెలివైనవాడు. తన ఆలోచనలు ఎప్పుడూ గొప్పగా ఉండేవి. హిమాచల్ ప్రదేశ్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్, సైనిక్ స్కూల్‌లో చదువుకున్నాడు. 2009లో ఎన్‌డిఎ పరీక్షలను క్లియర్‌చేసి విధుల్లో చేరాడు. నమాంశ్ భార్య ప్రస్తుతం కోల్‌కతాలో శిక్షణ పొందుతున్నారు. దుబాయ్ ఎయిర్‌షోలో నేల నుంచి తక్కువ ఎత్తులో విన్యాసాలు చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

# 'ఓట్ చోరీ'పై కాంగ్రెస్ భారీ ర్యాలీ

## వచ్చే 14న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో నిర్వహణ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఎన్నికలు ఏవైనా ఓట్ల చోరీతోనే బిజెపి అధికారంలోకి వస్తోందని, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిహసిస్తోందని కొద్దికాలంగా ఎడతెగని విమర్శలు కురిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ తన వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు పట్టుదలగా ఉంది. ఇందులో భాగంగా 'ఓట్ చోరీ'కి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబరు 14న భారీ ర్యాలీ నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణను ఈ సభలో హైలైట్ చేయనుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఈ ర్యాలీలో పాల్గొంటారు. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారతదేశ ప్రజాస్వామ్యాన్ని విడిపించేందుకు జరుపుతున్న పోరాటానికి ఇది ఆరంభమని కాంగ్రెస్ చెబుతోంది. కాంగ్రెస్ 'మహా ర్యాలీ' వివరాలను పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వివరిస్తూ, వచ్చే నెల 14వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రస్తుత తరుణంలో ప్రజాస్వామ్యాన్ని కమ్మేస్తున్న అతిపెద్ద ప్రమాదం ఓట్ చోరీ అని, దేశ రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా రామ్‌లీలా నుంచి గట్టి సందేశాన్ని ప్రజల్లోకి పంపుతామని తెలిపారు.
'బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, పెద్ద ఎత్తున ఎన్నికల జాబితాల్లో అవకతవకలకు పాల్పడటం వంటి దుష్ట పన్నాగాలకు బిజెపి-ఇసిఐ పాల్పడుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కోట్లాది మంది సంతకాలు మాకు అందాయి. నిబంధనలను ఇసిఐ ఏ విధంగా తుంగలో తొక్కుతోందో, ఎంసిసి ఉల్లంఘనలను బేఖాతరు చేస్తోందో, పట్టపగలే డబ్బులు పంచుతూ బిజెపి రిగ్గింగ్‌కు పాల్పడుతుంటే ఏవిధంగా సహకరిస్తోందో ప్రజలందరికీ తెలుసు' అని కెసి వేణుగోపాల్ విమర్శించారు.
నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ ఇప్పుడు వివక్షాపూరితంగా వ్యవహరిస్తూ ఎన్నికల వ్యవస్థను కళ్ల ముందే ధ్వంసం చేస్తుంటే తాము చూస్తూ ఊరుకోలేమని చెప్పారు. బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత జరిపిన సమీక్షా సమావేశంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించాలనే నిర్ణయం కాంగ్రెస్ పార్టీ తీసుకుందన్నారు. బీహార్ ఫలితాలకు ఓట్ చోరీనే కారణమన్నారు. ఇందుకు ప్రధాని, హోం మంత్రి, ఎన్నికల కమిషన్ కలిసి భారీ వ్యూహం పన్నాయని ఆరోపించారు.
కాగా, ఓట్ చోరీపై రాహుల్‌గాంధీ గత ఆగస్టులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానంతరం కాంగ్రెస్ పార్టీ సెప్టెంబరు నుంచి సంతకాల ఉద్యమం ప్రారంభించింది. కర్ణాటక కాంగ్రెస్ 1.12 కోట్ల సంతకాలు సేకరించగా, పంజాబ్ యూనిట్ 27 లక్షల సంతకాలను సేకరించి పార్టీ అధిష్ఠానానికి అందజేసింది. ఇతర రాష్ట్రాల్లో సైతం కాంగ్రెస్ విభాగాలు సంతకాల సేకరణ జరిపాయి.

## నోబెల్‌పురస్కారం అందుకోవాలన్నా అన్నీ సమస్యలే..



**కారకాస్, నవంబరు 22:** వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడోను ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక బహుమతి నోబెల్ శాంతి పురస్కారం వరించిన సంగతి తెలిసిందే. ఈ పురస్కారాన్ని అందుకోవడంలో మరియా కొత్త చిక్కులను ఎదుర్కొంటున్నారు. నోబెల్ పురస్కారాలను డిసెంబర్ 10న నార్వేలోని ఓస్లోలో ప్రధానం చేయనున్నారు. ఈ వేడుకకు హాజరయ్యే విషయంలో మరియాకు ఇబ్బందులు తప్పడంలేదు. వెనెజులా ప్రభుత్వ ఆంక్షల కారణంగా ప్రస్తుతం ఆమె అజ్ఞాతంలో ఉన్నారు. నోబెల్ అందుకో వడానికి నార్వేకు వెళితే మరియాను పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని తాజాగా వెనెజువెలా అటార్నీ జనరల్ ప్రకటించారు. దేశా ధ్యక్షుడిపై ప్రజల్లో విద్వేషాన్ని ప్రేరేపించడం, ప్రభుత్వంపై కుట్ర, ఉగ్రవాదం సహా పలు ఆరోపణలు మరియాపై ఉన్నాయి.

## జి20 సమ్మిట్‌లో ప్రధాని మోడీ, ఇటలీ ప్రధాని మెలోనీ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోడీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు. అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీకంగా పలకరించుకుంటుంటారు. ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు మెలోనీ పేరుతో వైరల్ అవుతుంటాయి. దక్షిణాఫ్రికాలోని జొహెన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జి20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సుకు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు. సమావేశంలో పాల్గొనడానికి ముందు మోడీ, మెలోనీ ఎదురుపడడంతో వారు చిరునవ్వులు చిందిస్తూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. 2023 డిసెంబర్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్28' సదస్సు సందర్భంగా మొదటిసారి మోడీ, మెలోనీ సెల్ఫీ వైరల్ అయింది. మోడీతో తీసుకున్న స్వీయ చిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోడీకి నమస్కరిస్తూ స్వాగతం పలికారు. జి7 సదస్సులో భాగంగా ప్రధాని మోడీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజజీబిజీగా గడిపారు. చైనా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. మోడీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో రక్షణ, అణుఇంధనం సహా పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.

# పాక్‌లో మనీలాండరింగ్ అవినీతి ఎక్కువే..

## ఐఎంఎఫ్ సంచలన నివేదిక విడుదల



**కరాచి, నవంబరు 22:** పాకిస్థాన్‌లో అవినీతి సంబంధిత మనీ లాండరింగ్ ప్రమాదం అత్యంత తీవ్ర స్థాయిలో ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) హెచ్చరించింది. దేశంలో జవాబుదారీతనం బలహీనంగా ఉండటం, దర్యాప్తు సంస్థల పనిలో తరచూ రాజకీయ జోక్యం జరగడమే ఈ దుస్థితికి ప్రధాన కారణాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ నవంబర్ 19న విడుదల చేసిన గవర్నెన్స్ అండ్ కరప్షన్ డయాగ్నస్టిక్ నివేదికలో ఐఎంఎఫ్ వెల్లడించింది. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ కొనుగోళ్లు వంటివి మనీ లాండరింగ్‌కు అత్యంత ప్రమాదకర రంగాలుగా ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులతో ముడిపడిన కార్యకలాపాల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉందని తెలిపింది. డొల్ల కంపెనీలు, కార్పొరేట్ వ్యవస్థల దుర్వినియోగం, అనధికారిక నగదు బదిలీ మార్గాల ద్వారా అవినీతి సొమ్మును దాస్తున్నారని వివరించింది. న్యాయవ్యవస్థలో జాప్యం, సుదీర్ఘ విచారణలు, తక్కువ శిక్షల రేటు వల్ల మనీ లాండరింగ్ నిరోధక చట్టాల అమలు నీరుగారిపోతోందని అభిప్రాయపడింది. అయితే, దేశంలో మారుతున్న పరిస్థితులను కూడా ఐఎంఎఫ్ ప్రస్తావించింది. పాక్ జనాభాలో 60 శాతానికి పైగా 30 ఏళ్లలోపు యువతే ఉండటం, వారు అవినీతిని ఏమాత్రం సహించకపోవడంతో జవాబుదారీతనం కోసం డిమాండ్ పెరుగుతోందని పేర్కొంది. ఈ ఒత్తిడి కారణంగా రాజకీయ నాయకులు కూడా అవినీతిని అరికట్టాల్సిన అవసరాన్ని గుర్తిస్తున్నారని తెలిపింది. పాకిస్థాన్‌లోని నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో వంటి దర్యాప్తు సంస్థల పనితీరులో తీవ్ర లోపాలు ఉన్నాయని ఐఎంఎఫ్ ఎత్తిచూపింది. అవినీతి ఫిర్యాదులపై అధికారిక విచారణ ప్రారంభించడానికే సుమారు నాలుగు నెలల సమయం పడుతోందని, చాలా ఫిర్యాదులు మధ్యలోనే ఆగిపోతున్నాయని తెలిపింది. 2023-24లో 17 బ్యాంకులపై రూ.944 మిలియన్ల జరిమానాలు విధించినప్పటికీ, రాజకీయ సంబంధాలున్న కేసుల్లో దర్యాప్తు పక్షపాతంగా జరుగుతోందనే ఆందోళనలు ఉన్నాయని ఐఎంఎఫ్ స్పష్టం చేసింది. దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయ లోపం, పారదర్శకత లేకపోవడం వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొంది.

## సంక్షిప్తంగా..

### అణుదాడిని తట్టుకునే ఫ్లోటింగ్ ఐలాండ్ నిర్మిస్తున్న చైనా



**బీజింగ్, నవంబరు 22:** అణ్వస్త్ర దాడిని తట్టుకుని నిలిచే తేలియాడే కృత్రిమ దీవిని చైనా నిర్మిస్తున్నట్లు తెలుస్తున్నది. దీనిని మెగా సైన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అని చైనా ప్రభుత్వ పరిశోధకులు చెపుతున్నారు. ఈ 78,000 టన్నుల బరువైన సెమీ సబ్‌మెర్సిబుల్ ట్విన్ హాల్ ప్లాట్‌ఫామ్ ప్రపంచంలో మొదటి సంచార, స్వయం సమృద్ధ కృత్రిమ దీవి. ఈ ప్రాజెక్టు సారథి, అకడమీషియన్ లిన్ ఝోంగ్‌కిన్ మాట్లాడుతూ, 2028 నాటికి ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాలంతో పరుగులు పెడుతున్నామన్నారు. దీనిలో 238 మంది 4 నెలలపాటు బస చేయగలరు. విధ్వంసకరమైన ప్రకంపణలను తట్టుకునేలా మెటా మెటీరియల్ శాండ్‌విచ్ ప్యానెల్స్‌తో దీనిని రూపొందిస్తారు. దీనిలో అత్యవసర విద్యుత్, కమ్యూనికేషన్స్, నేవిగేషన్ కంట్రోల్ వంటివి ఉంటాయి.


### జీన్స్‌తో వచ్చి ప్రమాణ స్వీకారం చేసిన యువ మంత్రి



**పాట్నా, నవంబరు 22:** బీహార్ ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రుల ప్రమాణస్వీకారోత్సవంలో ఒక యువమంత్రి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఉన్నత విద్యావంతుడయిన దీపక్‌ప్రకాష్ క్యాజువల్ జీన్స్, షర్ట్‌లో వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి మంత్రిగా ప్రమాణం చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కూడా చేయని ఈ యువకుడు ఎవరంటూ సోషల్ మీడియాలో ఒక్కసారిగా చర్చ మొదలైంది. ఆ ఎమ్మెల్యే పేరు దీపక్ ప్రకాశ్ (36). ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎం) అధినేత, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా కుమారుడే ఈయన. దీపక్ తల్లి స్నేహలతా కుష్వాహా ససారం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆర్‌ఎల్‌ఎం పార్టీకి కేటాయించిన ఏకైక మంత్రి పదవిని, ఎమ్మెల్యేగా గెలిచిన తన తల్లికి బదులుగా దీపక్ దక్కించుకోవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది.

# కాలేయ మార్పిడిలో ప్రపంచానికి భారత్ మార్గదర్శి

## కాలేయమార్పిడి సొసైటీ వార్షిక సదస్సులో వైద్యనిపుణులు



**న్యూఢిల్లీ, నవంబరు 22:** కాలేయ మార్పిడి (లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్) శస్త్రచికిత్సల్లో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని వైద్య నిపుణులు ప్రశంసించారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యంత నైపుణ్యం కలిగిన సర్జన్లు, పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థల వల్లే ఇది సాధ్యమైందని వారు స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీలో ప్రారంభమైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సదస్సులో నిపుణులు ఈ అభిప్రాయాలను పంచుకున్నారు. గ్లోబల్ అబ్జర్వేటరీ ఆన్ ఆర్గాన్ డొనేషన్ అండ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ , నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ గణాంకాల ప్రకారం 2024లో భారతదేశంలో సుమారు 5,000 కాలేయ మార్పిడి ఆపరేషన్లు జరిగాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 200కు పైగా క్రియాశీల లివర్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ సందర్భంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా కాబోయే అధ్యక్షుడు డాక్టర్ అభిదీప్ చౌదరి మాట్లాడుతూ భారత్‌లో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ వ్యవస్థ అనేది విజ్ఞానం, నైతికత, మానవత్వం మధ్య సంపూర్ణ సమన్వయాన్ని సూచిస్తుంది. ఇక్కడి ప్రతి విజయం వెనుక కఠినమైన ప్రోటోకాల్స్, పారదర్శక దాతల ఎంపిక విధానం, వైద్యుల నిబద్ధత ఉన్నాయి. కేవలం సంఖ్యలోనే కాకుండా కరుణ, జవాబుదారీతనం వంటి విలువలతో కూడిన ప్రక్రియ భారత్‌ను ప్రత్యేకంగా నిలుపుతోందని వివరించారు. ప్రపంచంలోనే జీవించి ఉన్న దాతల నుంచి కాలేయ మార్పిడి సర్జరీలు అత్యధికంగా చేసే దేశం భారత్ అని నిపుణులు తెలిపారు. ఇక్కడ దాత, గ్రహీత ఇద్దరి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, పారదర్శకమైన, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరిస్తున్నారు. దాతలు సాధారణంగా దగ్గరి బంధువులే ఉంటారు. ప్రతి కేసును వైద్య, మానసిక, నైతిక కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతి ఇస్తారు. ఈ కఠిన నిబంధనల వల్లే అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా, కొన్నిసార్లు వారికంటే మెరుగైన సక్సెస్ రేటును భారత్ సాధిస్తోంది. ఇంటర్నేషనల్ లివింగ్ డోనర్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ మొహమ్మద్ రెలా మాట్లాడుతూ భారత ఎల్‌డీఎల్‌టీ నమూనా ప్రపంచానికే ఒక బంగారు ప్రమాణంగా నిలిచింది. మా అనుభవాలను పంచుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను అందరికీ సురక్షితంగా, అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. రేపటి వరకు జరగనున్న ఈ సదస్సుకు 20కి పైగా దేశాల నుంచి వెయ్యి మందికి పైగా నిపుణులు, పరిశోధకులు హాజరయ్యారు.

## హిందూ సమాజం లేకుంటే ప్రపంచమే ఉనికి కోల్పోతుంది..

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



**ఇంఫాల్, నవంబరు 22:** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకపాత్ర పోషిస్తోందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా ముఖ్యమనిమోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు.ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదన్నారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రంసహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు.

# అయ్యప్ప దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు

## టికెట్ల జారీలో ఆంక్షలపై భక్తుల్లో నిరసన వెల్లువ



**పతనంతిట్ట(కేరళ), నవంబరు 22:** మండల మకరు విళక్కు పూజల కోసం తెరిచిన శబరిమల అయ్యప్ప స్వామి దర్శనాల కోసం భక్తులు పోటెత్తారు. దీంతో సన్నిధానం నుంచి పంబ వరకూ క్యూలైన్ నిలిచిపోయింది. సౌకర్యాలు కూడా అంతంతమాత్రంగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై కేరళ హైకోర్టు జోక్యం చేసుకోవడంతో అధికారులు చర్యలు చేపట్టి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. స్పాట్ బుకింగ్ టిక్కెట్ల కోటాను 5 వేలకు తగ్గించడం సహా పలు ఆంక్షలు విధించారు. అలాగే, నిలక్కల్, వండిపెరియార్ వద్ద మాత్రమే స్పాట్ బుకింగ్ టిక్కెట్లను జారీచేస్తున్నారు. పంపా, ఎరుమేలి, చెంగనూరు లోని బుకింగ్ సెంటర్లను తాత్కాలికంగా నిలిపివేశారు. వర్చువల్ క్యూ దర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్‌లో భక్తులు బుక్ చేసుకోవాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు విజ్ఞప్తి చేసింది. శబరిమలలో పరిస్థితులు, టీడీబీ చేపట్టిన చర్యలపై కేరళ హైకోర్టు తీవ్ర విమర్శలు గుప్పించింది. నవంబరు 17 నుంచి శబరిమలలో దర్శనాలకు అనుమతించగా.. 48 గంటల్లోనే 2 లక్షల మంది భక్తులు తరలివచ్చారు. దీంతో భక్తులను నియంత్రించలేక అధికారులు చేతులెత్తేశారు. క్యూలైన్‌లో ఓ మహిళా భక్తురాలు చనిపోయిన సంగతి తెలిసిందే. నిలక్కల్‌లో అర్ధరాత్రి తర్వాత స్పాట్ బుకింగ్‌లు నిలిపివేయడంతో భక్తులు నిరసనకు దిగారు. ఆకస్మిక ఆంక్షలతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు గందరగోళానికి గురయ్యారు. స్పాట్ బుకింగ్‌లపై కేరళ హైకోర్టు ఆంక్షల గురించి తెలియక నిలక్కల్, పంపా వద్ద భారీగా భక్తులు బారులు తీరారు. బుకింగ్ మొదలైన కొద్ది సమయంలో టోకెన్ల కోటా పూర్తికావడంతో టిక్కెట్ దొరక్క వందల మంది నిరాశకు గురయ్యారు. శబరిమల వెళ్లేందుకు అనుమతించకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు కొత్త నిబంధనల గురించి వివరించేందుకు సిబ్బంది నానా తంటాలు పడ్డారు. శబరిమల ఏడీఎం అరుణ్ ఎస్ నాయర్ మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చిందన్నారు.

## ఢిల్లీ పేలుడు కేసులో కాశ్మీర్‌నుంచి మరొకరి అరెస్టు



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఢిల్లీ ఎర్రకోటవద్ద జరిగిన కారుబాంబు పేలుడుకేసులో జమ్ముకాశ్మీర్ దర్యాప్తుసంస్థ ఎస్ఐఎ, ఎస్ఒజి శనివారం మరొకరిని అరెస్టుచేసింది. పుల్వామా నివాసి అయిన తుఫైల్ అహ్మద్‌ను దర్యాప్తుదళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఒక పారిశ్రామిక ఎస్టేట్‌లో పని చేసే ఎలక్ట్రిషియన్ అయిన తుఫైల్‌ను ప్రస్తుతం పోలీసులు ఇంటరాగేషన్ చేస్తున్నారు. తుఫైల పాత్ర గతంలో తాము విశ్వసించిన స్థాయికంటే విస్తృతంగా ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని దర్యాప్తు బృందాలు పేర్కొంటున్నాయి. తుఫైల్‌కు ఉన్న సంబంధాలు, ఢిల్లీ కారుబాంబుదాడిలో పాత్ర ఎంతమేరకుందన్న అంశంపై దర్యాప్తు చేస్తున్నాయి. ఈ మొత్తం కుట్రలో భాగం ఉన్న అందరినీ ఛేదించాలనే ఈ దర్యాప్తుసాగుతున్నది.

## రెండేళ్లక్రితమే ఉగ్ర కుట్రలకు బీజం..



**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కేసుకు సంబంధించి దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇది కేవలం ఒక్క నగరానికి పరిమితమైన దాడి కాదని, దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సిరియల్ పేలుళ్లకు జైషే మహ్మద్‌తో సంబంధమున్న ఓ వైట్ కాలర్ ఉగ్రవాద ముఠా భారీ కుట్ర పన్నినట్లు తేలింది. ఈ కుట్రకు 2023లోనే బీజం పడిందని నిందితుల్లో ఒకరు విచారణలో అంగీకరించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ నెల 10న ఎర్రకోట సమీపంలో ఓ కారులో జరిగిన పేలుడులో 13 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే, ఇది ఉగ్రవాదులు భయంతో ముందుగానే పేల్చేయడం వల్ల జరిగిందని, అసలు ప్రణాళిక మరింత పెద్దదని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఆత్మాహుతి బాంబర్ ఉమర్ మహ్మద్ సహచరుడైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) విచారించగా కీలక వివరాలు వెల్లడయ్యాయి.

# శాంతికి బ్రాండ్ అంబాసిడర్ సత్యసాయి

### - బాబా సిద్ధాంతాల్ని సర్వవ్యాప్తం చేయాలి - ముఖ్యమంత్రి చంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**సత్యసాయి జిల్లా, నవంబర్ 22, ప్రభాత వార్త ప్రతినిధి :** భగవాన్ సత్యసాయి బాబా శాంతికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలుస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భగవాన్ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో కలిసి శనివారం ఉదయం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్య సాయిబాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారాలోకేష్‌తో పాటు ఆయా శాఖల మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు బాబా మహాసమాధినిదర్శించుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతియుతంగా ఉంటుందన్నారు. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. " అందరినీ ప్రేమించు - అందరినీ సేవించు (లవ్ ఆల్ - సర్వ్ ఆల్), "ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి - ఎవ్వరిని నొప్పించకూడదు (హెల్ప్ ఎవర్ - హర్ట్ నెవర్) అనేది సత్యసాయిబాబా సిద్ధాంతం అనీ , సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేది సత్య సాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలు గా అభి వర్ణించారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రా ల్లో తాగు నీటి సౌక ర్యాన్ని కల్పించారనీ, సత్యసాయి బాబాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారనీ, కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు, విరాళాలు సేకరించి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం జరిగిందన్నారు.

# భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులకు ఘనస్వాగతం

**పుట్టపర్తి , నవంబర్ 22, ప్రభాతవార్త :**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మధ్యాహ్నం సత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉప రాష్ట్ర పతి సి.పి.రాధాకృష్ణన్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, 13వ జాతీయ నెహ్రూ యువ కేంద్రం వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సీసీఎల్ఏ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, డిఐజి షిమోషి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అలాగే రాష్ట్ర పతి, ఉపరాష్ట్రపతులు తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రిలోకేష్‌తో పాటు మంత్రు లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, డిఐజి, ఎస్పి, అధికారులు వీడ్కోలు పలికారు.

## నిరుద్యోగ భృతి ఇవ్వండి - మంత్రి నారా లోకేష్ కు ఎఐవైఎఫ్ వినతి

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల వాగ్దానాల ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.3000 ఇవ్వాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మొజ్జడ యుగంధర్ పరుచూరి రాజేంద్ర రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్‌ను కలిసి పత్రం అందజేశారు.

## సత్యసాయి విద్యార్థులు విశిష్ట విద్యా విధానానికి ప్రతిరూపాలు : ముఖ్యమంత్రి చంద్రబాబు

**పుట్టపర్తి, నవంబర్ 22, ప్రభాత వార్త:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా యూనివర్సిటీ విద్యార్థులు బాబా విశిష్ట విద్య విధానానికి ప్రతిరూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ శతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, విలువల ఆధారిత, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా ఉన్న శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాతకోత్సవానికి హాజరైనందుకు గౌరవంగా ఉందన్నారు. బోధనా మాధ్యమం క్రమశిక్షణ, ప్రేమ అనేవి విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ లాంగ్వేజీలన్నీ సేవే అని సత్య సాయి బాబా చెప్పారని, ఇప్పుడు పట్టభద్రులు అయిన వారంతా నిస్వార్థ సేవ, కరుణ నిజాయితీ అనే విలువలను ఆచరించాలన్నారు. భారతదేశం వేల సంవత్సరాలుగా తన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటోందన్నారు. "వసుధైక కుటుంబకం" అనేది శాశ్వత సందేశం, మన సంస్కృతికి గుండె వంటిదన్నారు. సత్యసాయి యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్ట్స్ వంటి రంగాల్లో నైపుణ్యంతో పాటు, సామాజికంగా ఉపయోగపడే పరిశోధనలపై ఇక్కడ బలమైన ప్రాధాన్యత ఉందన్నారు. సాయి సిద్ధాంతాన్ని, సూత్రాల ద్వారా అత్యుత్తమ యువ మేధావులను తీర్చి దిద్దుతున్నారన్నారు. 21వ శతాబ్దం భారతదేశానిదనీ, అధిక జనాభా వల్ల ప్రయోజనాలు కలుగుతున్నాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం మనకు ఉందనీ, ఈ అనుకూలతలన్నీ సద్విని యోగం చేసుకోవడం ద్వారా దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ఉపయోగపడిందన్నారు. 2047 నాటికి మనం ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తామన్నారు. దీనిని సాధించడానికి మనం భవిష్యత్తు రంగాలు అయిన ఏఐ , డేటా సెంటర్లు, క్వాంటం, ఏరో స్పేస్, డ్రోన్, అంతరిక్షం, సెమీకండక్టర్, రక్షణ రంగాలలోని



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జ్ఞాపిక అందిస్తున్న ఆర్.జె.రత్నాకర్

పెట్టుబడులపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సీఐఐ సదస్సులో రూ. 13.25 లక్షల పెట్టుబడులు తెచ్చామని, 16 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. డేటా సెంటర్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులను గూగుల్ పెట్టనుందనీ, వినూత్న ఆలోచనలకు వేదికగా ఆర్టీఐహెచ్ ఉందన్నారు. దేశంలో తెలు గు వాళ్లు నెంబర్1గా ఉండేలా పనిచేస్తున్నామన్నారు.



## ప్రపంచ తెలుగు మహా సభలకు సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతి నిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్వర్యంలో గుంటూరులో 2026 జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనున్నారు. అమరావతి శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణం(హైవే)లోని నందమూరి తారక రామారాలు వేదికపై జనవరి 3న ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ సభ జరుగనుంది. ఈ నేపథ్యంలో ఏపీ సిఎం చంద్రబాబు ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ కలిశారు. ఈ కార్యక్రమానికి సతీసమేతంగా ముఖ్య అతిథిగా విచ్చేయాలని చంద్రబాబును కోరారు. ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారని, మాతృ భాషా వికాసం కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారని తెలుగు మహా సభల ముఖ్య సమన్వయకర్తలు పి.రామ చంద్ర రాజు,వాసిరెడ్డి విద్యాసాగర్‌లు తెలిపారు.

# హైకోర్టు ఆదేశాలతో పరకామణి కేసులో రిట్‌పిటిషనర్‌కి పోలీసుభద్రత


### - నిందితుడి ఆస్తులపై సిఐడి లోతైన దర్యాప్తు

**తిరుపతి,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించే కానుకలను లెక్కించే పరకామణి భవనంనుండి 2023లో 920 అమెరికన్ డాలర్లు చోరీ కేసులో సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతూ హైకోర్టులో రిట్‌పిటిషన్ వేసిన శ్రీనివాసులకు పోలీసు భద్రత కల్పించింది. అతను నివాసముంటున్న అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాధవనగర్‌లో ఆయన ఇంటి వద్దకు శనివారం అలిపిరి పోలీసులు వెళ్ళారు. అతనితో మాట్లాడి హైకోర్టు ఆదేశాలతో పోలీసు భద్రత విషయం తెలిపారు. అతని ఇంటి వద్ద రక్షక్, బ్లూకోల్ట్స్ పోలీసులతో నిఘా ఉంటుందని, అతని ఇంటికి ఉన్న సిసికెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. శ్రీనివాసులు ఇంటికి చేరుకుని అలిపిరి పోలీసులు సమాచారం తెలియజేశారు.

ఏదేని అనుమానాస్పద వివరాలు తెలిసినా, ఫోన్‌చేస్తే 24గంటలూ స్పందించి తగిన రక్షణ కల్పిస్తామని అలిపిరి సిఐ రామకిశోర్ సిబ్బంది ద్వారా సూచించారు. ఇప్పటికే సంచలనం కలిగించిన ఈ కేసులో కీలకఫిర్యాదిదారుడు టిటిడి పూర్వఏవిఎస్‌ఒ వై.సతీశ్‌కుమార్ అనుమానాస్పదంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగింది. అయితే తాడిపత్రి పోలీసులు హత్యకేసుగానమోదు చేయడంతో హైకోర్టు ఆందోళన చెందింది. దీంతో సాక్షులకు,రిట్‌పిటిషనర్‌కు భద్రత కల్పించాలని, ఈ కేసు విచారణ ముగిసేవరకు వారికి రక్షణ ఉండాలని ఆదేశించిన విషయం విదితమే. ఈ కేసుపై సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ బృందం లోతుగా అన్ని కోణాల్లో దర్యాప్తు సాగిస్తోంది.

# ఆర్థిక పటిష్టత ఉంటేనే సాంస్కృతిక అభివృద్ధి

### అసెంబ్లీ ప్యానెల్ స్పీకర్, అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్



జ్యోతి ప్రజ్వలనతో రెండు రోజుల జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభిస్తున్న డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, కలెక్టర్ చిత్రంలో కలిమిశ్రీతదితరులు

**విజయవాడ,నవంబరు 22,ప్రభాత వార్తప్రతి నిధి:** ఏ దైశమైతే ఆర్థికంగా పటి ష్టంగా ఉంటుందో అక్కడ, కళ సాంస్కృతిక రంగాలు వర్ధిల్లుతాయని ఏపీ శాసనసభ ప్యానెల్ స్పీకరు,అధికారభాషా సంఘం పూర్వాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు.గొప్ప సాంస్కృతిక కేంద్ర బిందువైన విజయవాడ నగరం కవులు రచయతలు కళాకారులకు పుట్టినిల్లువంటిదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కూచిపూడి నృత్యం ఉమ్మడి కృష్ణాజిల్లాకు కేంద్ర బిందువుకావడం జ్ఞాన పీఠం అవార్డు గ్రహీతలు, గాయక రత్నాలు, ఘన చరిత్ర కలిగిన ఎందరో జానపద కూచిపూడి భరతనాట్య కళాకారులు రచయతలు కవులు సినిరంగ కళాకారులు పుట్టినట్టువంటి గడ్డపై జాతీయ సాంస్కృతిక ఉ త్సవాలను నిర్వహించడం గర్వకారణమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కౌహాన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శనివారం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాదు, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ ృశతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సభలో మండలి మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టిటి రామారావు స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి సాంస్కృతిక రంగాన్ని ప్రాధాన్యతనిచ్చి కవులు రచయతలు కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు మరిన్ని నిధులను కేటాయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా రంగానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు.

## అరటి మార్కెట్ ధరపై రాష్ట్రస్థాయి సమావేశం

**సచివాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త :** అరటిపంట మార్కెట్ విషయంలో వచ్చిన సంక్షోభం మీద రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ అన్ని దళారి కంపెనీ ప్రతినిధులతో అంతర్జాల సమావేశం ఏర్పాటు చేశారు.దీనికి వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా ఎస్‌కె బనానా, ఐఎన్ఐ,నోవా,శాంద్రీయా విగ్రో,బందన్ కంపెనీ ప్రతినిధులు మరియు ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.అరటిలో నాణ్యత ఉన్న పంట రూ.7.50నుంచి 8.00ల రైతుల నుండి తీసుకోవడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలపడం జరిగింది.నాణ్యత పెరిగితే దూర ప్రాంతాలకు ఎక్కువ సరుకును మార్కెట్ చేసుకోవడానికి అవకాశమందదన్నారు.

## టన్ను అరటి పంటకు రూ.25 వేలు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి - వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** టన్ను అరటి పంటకు కనీసం రూ.25 వేలు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ధరల పతనంపై వెంటనే సమీక్షి ంచాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గల్ఫ్, యూరప్ దేశాలకు ఎగుమతులు ఎందుకు నిలిచిపోయాయనే విషయాన్ని పరిశీ లించి, తక్షణమే ఎగుమతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నదాతను అరటి పంట ముంచుతుంటే, వారి ఆక్రందన కూటమి ప్రభుత్వానికి పట్టకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. టన్ను ధర రూ.28 వేల నుంచి రూ.వెయ్యికి పడిపోవడం పరిస్థితికి అద్దం పడుతుందని తెలిపారు.

## దేశ సేవకు అత్యున్నత మార్గం అగ్నివీర్

**విజయవాడ, నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** భారత వాయుసేనలో అగ్నివీర్ ద్వారా దేశ సేవకు అత్యున్నత మార్గం అందుబాటులో ఉందని.. ఈ అవకాశాన్ని యువత సద్విని యోగం చేసుకోవాలని విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య శనివారం ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు. అగ్నివీర్ ఉద్యోగ అవకాశాలపై ఇప్పటికే లయోలా కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించామని.. భారత వాయుసేన అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీతో కలిసి అర్హత, ఎంపిక విధానం, దేహదారుఢ్య ప్రమాణాలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించినట్లు తెలిపారు. వివిధ కళాశాలలకు చెందిన దాదాపు 2,500 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారన్నారు.

## స్టార్ హోటళ్లలోనూ పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించాలి

### ప్రభుత్వానికి హోటళ్ల అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,. నవంబరు22,ప్రభాతవార్తప్ర తినిధి:** స్టార్ కంటే మించిన హోటళ్ళలో పర్యాటక కార్యకలాపాలకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం వెసులుబాట్లు కల్పించాలని రాష్ట్ర స్టార్ హోటళ్ళ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆతిథ్య రంగానికి ప్రోత్సాహంగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవడంపై అసోసియేషన్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. విదేశీ పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ప్రీమియం లిక్కర్,సీజనల్ ఎడిషనల్,అంతర్జాతీయ బ్రాండ్ కోసం సింగిల్ బాటిల్ ఇండెంట్‌లకు స్టార్ హోటళ్ళు అనుమతించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్,ప్రొహిబిషన్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్వీ స్వామి అధ్వర్యంలో ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు.

## . రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త నిర్వహణకు రూ.603 కోట్లు విడుదల

**విజయవాడ,నవంబరు 22,ప్రభాత వార్తప్రతి నిధి:**రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త నిర్వహణకు రూ.603 కోట్లు విడుదలయ్యాయి. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చెత్త నుంచి సంపద తయారీలో భాగంగా విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, వైఎస్ఆర్ కడప, అనంతపురం వంటి చోట్ల ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు.

## రాష్ట్ర ప్రజల సంతోషమే సిఎం చంద్రబాబు లక్ష్యం

### - సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి



**కుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలనేదే సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి,ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం తమిళనాడు సరిహద్దుల్లోని కుప్పం గ్రామీణ మండలం పెద్దవంక, నాయనూరు, దాసేగానూరు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించి ప్రజలు, మహిళలనుద్దేశించి ప్రసంగించారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో అభివృద్ధి పాతికేళ్ల వెనక్కు వెళ్లిందని పేర్కొన్నారు. 2014-19వధ్య రాష్ట్రానికి చాలా పరిశ్రమలు వచ్చాయని అయితే వైఎస్సార్సీ అరాచకాలతో వెనక్కు వెళ్లిపోయాయన్నారు. వైఎస్సార్సీ పాలనలో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గంజాయి విచ్చల విడిగా ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలు అర్ధరాత్రి సమయంలో కూడా ధైర్యంగా ఇంటికి వెళ్తున్నారని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. 16లక్షల మందికి ఉద్యోగాల కల్పనకు మౌఖిక ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. అమరావతి.. చంద్రబాబు రాజధాని అమరావతి నగరం, వైజాగ్ నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ చేయాలనే దిశగా సిఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల నుండి తిరుచానూరుకు శ్రీవారి పాదుకలు



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అలంకరించే బంగారుపాదుకలను తిరుమల ఆలయం నుండి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి అలంకరించేందుకు తీసుకెళ్ళారు. శనివారం ఉదయం ఆలయంలో బంగారుపాదాలకు పూజలు నిర్వహించిన అనంతరం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, సివిఎస్‌ఒ మురళీకృష్ణ ,ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ పాదుకలను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. మొదట తిరూచానూరు పసుపుమండపం వద్దకు తీసుకెళ్ళి అక్కడ నుండి మంగళ వాయిద్యాల నడమ ఆలయానికి చేర్చారు. శనివారం రాత్రి జరిగిన పద్మావతిఅమ్మవారి గరుడవాహనసేవలో బంగారు పాదాలను అలంకరించారు.

## వైకుంఠద్వార దర్శనాలకు 27నుండి ఇ డిప్‌లో రిజిస్ట్రేషన్

### - టిటిడి వెబ్‌సైట్, వాట్సాప్,మొబైల్‌యాప్‌ద్వారా బుకింగ్

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన ముక్తిమార్గం వైకుంఠద్వార దర్శనాలకు ఈ ఏడాది టిటిడి అమలుచేస్తున్న నూతన విధానంలో ఇ డిప్‌ద్వారా భక్తులు ఆన్‌లైన్‌లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈనెల 27వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. టిటిడి వెబ్‌సైట్‌ను ,వాట్సాప్‌ద్వారా, మొబైల్‌యాప్ ద్వారా భక్తులు వినియోగించుకుని డిసెంబర్ 30,31,జనవరి 1వతేదీల ఉచిత టైమ్‌స్లాట్ సర్వదర్శనాల టోకన్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. డిప్‌కోసం తెలుగు,తమిళం, హిందీ,కన్నడ,ఆంగ్ల భాషల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.డిప్ పద్ధతిలో ఎంపికయిన వారికి డిసెంబర్ 2వతేదీ సెల్‌ఫోన్‌లకు మెసేజ్ వస్తుంది. అ లింక్‌ద్వారా వైకుంఠద్వార దర్శనం టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంది. ఆ మూడురోజులు దర్శన టోకెన్లు ఉన్నవారిని మాత్రమే తిరుమలకు అనుమతించి వైకుంఠద్వార దర్శనానికి పంపుతారు. లేనిభక్తులకు నిరాశే. తిరుమల ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు టిటిడి అత్యధిక సమయం కేటాయించింది. గతం కంటే భిన్నంగా ఈ ఏడాది ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీ కౌంటర్‌లను రద్దుచేశారు. రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు, ప్రోటోకాల్ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శన టిక్కెట్లు జారీ చేస్తారు. జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిలెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. సిఫార్సులేఖలు స్వీకరించరు. తిరుపతి,తిరుమలలో ఉంటున్న స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తారు.జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు సాధారణసర్వదర్శనం అమలుచేసి వైకుంఠమ్ 2ద్వారా భక్తులను వైకుంఠద్వార దర్శనాలకు అనుమతించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## శ్రీవారి అన్నప్రసాదంపై యాంకర్ శివజ్యోతి వివాదాస్పద వ్యాఖ్యలు - తప్పుపడుతున్న భక్తులు



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు ఎంతో పవిత్రంగా, రుచిగా శుచిగా తయారుచేసి అందిస్తున్న అన్నప్రసాదాలస్వీకరణ రిచ్చెస్ట్ బిక్షగాళ్ళుగా యాంకర్ శివజ్యోతి వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.ఇటీవల భర్తతో కలసి దర్శనానికి తిరుమల క్యూలైన్‌లో స్నేహితులతో కలసి వచ్చిన ఆమె శ్రీవారి ప్రసాదాలపై వ్యాఖ్యలు చేయడంవివాదాస్పదంగా మారాయి. బాధ్యతాయుతమైన స్థానంలోఉంటూ ఇలా వ్యాఖ్యానించడం ధార్మిక సంఘాలు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడి ఉండగా టిటిడి సేవకులు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఆ ప్రసాదాలు అందుకున్న శివజ్యోతి ఆమె స్నేహితుడు తిరుమలలో "కాస్ట్లీప్రసాదం అడుక్కుంటున్నాం"రిచ్చెస్ బిక్షగాళ్ళం మేమే అంటూ వ్యాఖ్యానించారు. ఈ ప్రసాదం విషయం పెద్ద దుమారం రేపుతుండటంతో భక్తులు ఆమెపై తీవ్ర ఆగ్రహం చెందారు. ఆమె దేవుని ప్రసాదాన్ని కించపరిచారని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

## భక్తి లేకుంటే తిరుమలకు రావద్దు

### విహారయాత్రకు వచ్చినట్లు వ్యవహారించడం మంచిది కాదు

### - శివజ్యోతిపై జనసేననేత కిరణ్‌రాయల్ ఆగ్రహం

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన దేవుడని భక్తితో గాకుండా విహారయాత్రకు వచ్చినట్లు భావించడం యాంకర్ శివజ్యోతికి తగదని జనసేన నేత కిరణ్‌రాయల్ సూచించారు. కోట్లరూపాయలు సంపాదించినా దేవుని వద్ద భక్తితో ఒదిగి ఉండాలని, గర్వంతో వ్యవహరించి భక్తుల మనోభావాలు కించపరచడం మంచిదికాదని అన్నారు. శివజ్యోతి వ్యాఖ్యల దుమారంపై జనసేననేత కిరణ్‌రాయల్ మీడియాతో మాట్లాడారు. భక్తిలేకుంటే తిరుమలకు రావద్దని, భక్తుల ముసుగులో ఉన్న నాస్తికులకు టిటిడి టిక్కెట్లు జారీచేయకుండా ఉండాలన్నారు. సెలబ్రిటీలు ఏ కార్యక్రమం చేపట్టినా ముందుగా దేవుని ప్రార్థిస్తారని, మంచి జరగాలని వేడుకుంటారన్నారు. అను కున్న కార్యం దిగ్విజయమైతే దేవుళ్ళనే హేళన చేసే స్థాయికి కొందరు దిగజారుతున్నారని మండిపడ్డాడు. ఇలాంటి వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఫిక్నిక్, విహారయాత్రకు వచ్చినట్లు తిరుమలకు రావద్దని, అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని అన్నాడు. కాస్ట్లీ బిక్షగాళ్ళం అంటూ యాంకర్ శివజ్యోతి వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని, చాలా పవిత్రమైన శ్రీవారి ప్రసాదం కోటీశ్వరులు, ప్రముఖులు ప్రసా దాన్ని స్వీకరిస్తున్నారని కిరణ్‌రాయల్ గుర్తుచేశారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని వేడుకున్నట్లు సినీనిర్మాత నందమూరి రామకృష్ణ, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఛైర్మన్‌కూన రవికుమార్ తెలిపారు. శనివారం ఉదయం వేర్వేరుగా ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి అదనపు ఇఒవెంకయ్యచౌదరి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'వార్త' శీనయ్య ప్రస్థానం ముగిసింది



పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి( ఫైల్)

**సూళ్లూరుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త** తడ విలేఖరిగా నాలుగు దశాబ్దాల క్రితం తన ప్రస్థానాన్ని ప్రారంభించి వార్తలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎన్నో విశ్లేషణాత్మకమైన వార్తలు, ప్రజలకు ఉపయోగపడే మంచి సమాచారాన్ని అందించి సూళ్లూరుపేట నియోజకవర్గ స్థాయిలో 'వార్త' శీనయ్యగా పేరు తెచ్చుకున్న పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి (56) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో ప్రయోగం జరిగినా, అక్కడ ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించినా వాటిని విశ్లేషణాత్మకంగా ప్రజంటేషన్ చేయడంలో శీనయ్య దిట్ట. అలాగే రాజకీయపరమైన వార్తలతో పాటు సమాజంలో ఉండే సమస్యలపై కూడా మంచి వ్యాసాలు అందించేవాడు. అలాగే తనకున్న సినీ మక్కువతో సినిమాలకు సంబంధించి మంచి ఆర్టికల్స్‌ను అందజేసేవారు. ఎప్పుడు వార్తల కోసం పరితపిస్తూ నిరంతరం వార్తా శ్రామికుడిగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారు. గత 8 నెలలుగా తీవ్ర అనారోగ్యానికి గురై ఇంట్లోనే ఉంటూ వార్తలు అందించేందుకు పరితపించేవారు. అటు రాజకీయ నాయకులతో, అధికారులతో, ప్రజలతో మమేకమై తన పాత్రను సమర్థవంతంగా పోషించిన శీనయ్య ఇక లేరన్న నిజం ఈ ప్రాంత వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**శీనయ్య మృతికి పలువురు సంతాపం :**సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లో విలేఖరిగా పనిచేసి శుక్రవారం రాత్రి మృతిచెందిన పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డికి పలువురు సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోపాల్‌రెడ్డిపాలెంలోని శ్రీనివాసులురెడ్డి స్వగృహానికి వెళ్లి పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు నివాళి అర్పించారు. మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పలువురు రాజకీయ నేతలు శీనయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

23-11Pg7exHMNWJQE.qxd:23-11Pg7exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1



# ఇంధన పొదుపు , ఇంధన సామర్థ్యం పై షార్ట్ వీడియో పోటీలు



## - జెన్కో మేనేజింగ్ డైరెక్టర్, ఎపిఎస్ఇసిఎం సిఇఒ ఎస్ నాగలక్ష్మి

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంధన సామర్థం పై ఆంధ్ర ప్రదేశ్ ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసిఎం) ఏర్పాటు చేసిన 2025 షార్ట్ వీడియో పోటీలలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించేందుకు ముందుకు రావాలని, పాఠశాలలు విద్యార్థులను ప్రోత్సహించాలని ఏపీజెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. నాగలక్ష్మి ౖ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలో 8వ, 9వ, 10వ తరగతి చదివే విద్యార్థులకు తమ సృజనాత్మకతను చూపడంతో పాటు సమాజానికి ప్రయోజనం చేకూర్చే ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్య కార్యక్రమాలలో భాగస్వాములు కావడానికి ఈ షార్ట్ వీడియో పోటీ ప్రత్యేకమైన అవకాశమని సిఈఓ పేర్కొన్నారు. విద్యార్థులలో ఇంధన పొదుపు పై అవగాహనను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను సమిష్టిగా ప్రోత్సహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంధన సంరక్షణ-సామర్థ్య రంగంలో దిశానిర్దేశం, బలమైన ప్రోత్సాహం అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికె. విజయానంద్ ఎస్ఈసిఎం సీఈఓ నాగలక్ష్మి ౖ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారం వల్ల సమర్ధ ఇంధన వినియోగం , ప్రజలలో ఇంధన పొదుపు పై అవగాహన, విద్యార్థుల భాగస్వామ్యం వంటి విభాగాలలో రాష్ట్రంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేయగలుగుతోందన్నారు. ఈ షార్ట్ వీడియో పోటీ కూడా అదే దృష్టితో విద్యార్థుల్లో ఇంధన సంరక్షణపై చైతన్యం పెంపొందించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఈ ఏడాది డిసెంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా"బ్రైట్ ఐడియాస్, బ్రైటర్ ఫ్యూచర్: ఎనర్జీ ఎఫిషియెన్సీ ఛాలెంజ్ ఫర్ స్కూల్ చిల్డ్రెన్" అనే పేరుతో ఈ పోటీని ఏపీఎస్ఈసిఎం ఏర్పాటుచేస్తుందని, ఇంధన సామర్థం, సంరక్షణ, సస్టైనబిల్ ప్రాక్టీసులు వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు, ఆచరణాత్మక సూచనలను ప్రదర్శించడం ఈ పోటీ యొక్క లక్ష ్ౖయమన్నారు. చిన్న వయసులోనే ఇంధన వినియోగంపై సరైన అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యమని సిఈఓ పేర్కొన్నారు. రోజువారీ జీవనంలో విద్యుత్ ఆదా చేయడం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మకంగా తమ ఆలోచనలు తెలియజేయడానికి ఈ పోటీ ఉపయోగపడుతుందని నాగలక్ష్మి ౖ అన్నారు. ఈ పోటీ 8, 9, 10వ తరగతి చదువుతున్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు మాత్రమే ఉంటుందన్నారు. అన్ని నామినేషన్లు సంబంధిత పాఠశాలల ద్వారా మాత్రమే పంపించాలని, ఇంధన సంరక్షణ,ఇంధన సామర్థం లేదా సుస్థిర ఆచరణలపై ఆధారపడి, తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో30 సెకన్ల నుంచి 2 నిమిషాల నిడివితో, లీశ4 ఫార్మాట్‌లో ఒరిజినల్ గా చేసిన వీడియోలు మాత్రమే పంపించాలని, గతంలో సమర్పించిన వీడియోలు పరిగణలోకి తీసుకోబడవని సిఈఓ పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ 20,000, ద్వితీయ బహుమతి రూ 10,000, తృతీయ బహుమతి రూ 5,000 అలాగే 2,000 చొప్పున పది మంది పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడతాయని తెలిపారు . విజేతలను జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవం-2025 ముగింపు వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు అందజేయడంతోపాటు ఆ కార్యక్రమంలో విద్యార్థుల వీడియోలను ప్రదర్శించడంతో పాటు ఏపీఎస్ఈసిఎం సోషల్ మీడియాలో, వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడతాయని, వీడియోలు సమర్పించిన పాఠశాలలకు ప్రశంసాపత్రం అందజేస్తామని ఏపీ జెన్కో ఎండీ, ఎస్ఈసియం సీఈఓ శ్రీమతి నాగలక్ష్మి ౖ పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తాము రూపొందించిన వీడియోలు డిసెంబరు 5 వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోగా నామినేషన్లను తమ పాఠశాలల ద్వారా కేవలం గూగుల్ ఫారమ్ ద్వారా మాత్రమే అప్లోడ్ చేయాలని ఆమె తెలిపారు.

# విలువలతో కూడిన విద్య శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత: మంత్రి నారా లోకేష్

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త** విలువలతో కూడిన విద్య శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44 స్నాతుకోత్సవం లో మంత్రి పాల్గొన్నారు. ప్రశాంతి నిలయం పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో పాటు గౌరవ అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన సేవా కార్యక్రమాలు దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని చేరాయి. దూర ప్రాంతాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి వైద్యసేవలు అందించడంతో పాటు లక్షలాది మందికి దైవిక, ప్రేమ, ఆధ్యాత్మిక అనుభూతులు దేశం నలుమూలలా వ్యాపించాయన్నారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గారు ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరుకావడం ప్రత్యేక గౌరవంగా ఇస్తున్నామన్నారు. అణకువ, నిజాయతీ, ప్రజాసేవ పట్ల అంకితభావానికి ఆయన ప్రతిరూపం. ప్రజాసేవతో ప్రారంభమైన ఆయన ప్రయాణం ఉప రాష్ట్రపతి స్థాయి వరకు చేరడం ఇక్కడున్న ప్రతి గ్రాడ్యుయేట్ కు ప్రేరణగా నిలుస్తుంది. రాయలసీమ అనేది ధైర్యం, నిరాండబరత, త్యాగానికి ప్రతీక. ఆధ్యాత్మిక కాంతి కలిగిన పవిత్ర భూమి. ఈ నేలలోనే ప్రపంచ ఆధ్యాత్మిక కిరణం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మించారు. బాబా దర్శనం, దృష్టి, కరుణ ఈ విశ్వవిద్యాలయానికే కాదు ప్రపంచానికే మార్గనిర్దేశం. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడంబరత, త్యాగం నిండి ఉన్నాయి. అలాంటి నేలపై ఉన్న ఈ విశ్వవిద్యాలయం బాబా దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇదో ఆధునిక గురుకులం. ఇవే భారత భవిష్యత్ నాయకులకు కావాల్సిన లక్షణాలు. ఈ నేల నుంచే బాబా ప్రపంచం మెచ్చుకునే విద్యా నమూనాను నిర్మించారు. నేడు భారతదేశం కీలక మార్పు దిశగా ముందడుగు వేస్తోంది. వికసిత్ భారత్ లక్ష్యసాధనకు కేవలం మేధావులనే కాకుండా స్థిరమైన, బలమైన, సేవాభావం కలిగిన వారిని తీర్చిదిద్దే విద్యాసంస్థలు అవసరం.

శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ అలాంటి సంస్థలలో ముందువరుసలో ఉంది. ఈ పవిత్ర విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు. ముందుకు సాగండి ధైర్యంతో నడిపించండి, దయతో సేవ చేయండి, బలమైన భారతదేశాన్ని నిర్మించాలని, యువత రాజకీయాల్లో రావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.



స్నాతకోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేష్

# భూములిచ్చిన రైతులకు అన్యాయం జరగదు

## కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి నారాయణ హామీ

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిది:** ప్రభుత్వంపై నమ్మకంతో అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని కేంద్ర మంత్రి పెమ్మసాని, ఏపీ మున్సిపల్ మినిస్టర్ పి.నారాయణ:రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో కమిటీ సమావేశమైంది. దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష ్ౖయమని మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పెమ్మసాని అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారని, గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తారని కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడించారు. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారని, దీనిపై వైఎస్సార్సీపీ నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుందని, 90 శాతం రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని ఆయన వివరించారు. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశమవుతుందని పెమ్మసాని అన్నారు. త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు : రాజధాని అమరావతిలో సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. రాజధాని ప్రాంతాన్ని 16వ నంబర్ జాతీయ రహదారికి అనుసంధానం చేయడంలో సీడ్ యాక్సిస్ రోడ్డు ఎంతో కీలకమన్నారు. అయితే పెనుమాక, ఉండవల్లిలో భూసమీకరణకు కొంతమంది ముందుకు రాకపోవడంతో రోడ్డు పనులు ఆగిపోయాయన్నారు. రోడ్డు పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న ప్రాంతాలను నారాయణ పరిశీలించారు. ఇటీవల కొందరు రైతులు భూ సమీకరణకు అంగీకరించారు. దీంతో అడ్డంకులు కొంత మేర తొలిగాయి. అక్కడ పనులు చేపడుతున్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డులో కొండవీటి వాగు, గుంటూరు ఛానెల్, బకింగ్ హాం కెనాల్స్ పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను మంత్రి పరిశీలించారు. విజయవాడ నుంచి రాజధానికి కరకట్ట మీదుగా వెళ్లే అవసరం లేకుండా త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగు ఎత్తిపోతల వద్ద జరుగుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. రాజధానిలో ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని స్పష్టం చేసారు. రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయన్నారు.



రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ దృశ్యం

# జగ్గయ్యపేట మున్సిపల్ చరిత్రలో కొత్త రికార్డు

## - రూ.140 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు - ఘనంగా నాలుగు వసంతాల విజయోత్సవం

**జగ్గయ్యపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీ చారిత్రాత్మకంగా కొత్త రికార్డును సమోదుచేసినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రకటించారు. శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నాలుగు వసంతాల విజయోత్సవ వేడుక నిర్వహించారు. చైర్మన్ రాఘవేంద్ర కేక్‌కట్‌చేసి కౌన్సిలర్లు, సిబ్బంది, మీడియాకు పంచిపెట్టారు. జగ్గయ్యపేట పట్టణంలో ఏనాడు సాధించని రికార్డును తమ కౌన్సిల్ సొంతం చేసుకున్నదని రూ.140 కోట్లతో అభివృద్ధి పనులు జరుగటం మున్సిపాల్టీ ఉన్నంతకాలం ఒక చరిత్రంగా నిలిచిపోతుందని చైర్మన రాఘవేంద్ర సంతోషం వ్యక్తంచేశారు. స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సహకారం, పట్టణ ప్రజల విశ్వాసం సమిష్టి కృషితో ఈ అరుదైన, అద్భుత రికార్డు సాధించినట్లు చెప్పారు. శనివారంతో తమ కౌన్సిల్‌కు నాలుగు సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. మిగిలిన కాలంలో కూడా చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కౌన్సిలర్లు అందరూ సభలో ప్రసంగించారు. అభివృద్ధి పనులు నిర్వహించుకోవటంపట్ల ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకున్నామన్నారు. కాగా సమావేశంలో పలు ప్రాంతాల్లో ఇంకా నిర్వర్తించాల్సిన పారిశుద్ధ్య నిర్వహణ పనుల గురించి కౌన్సిలర్లు వివరించి అధికారులు దృష్టిసారించాలని కోరారు. కాగా సమావేశంలో కమిషనర్ కృష్ణారావు, డిఇ ఉలిసి శివకోటేశ్వర రావు, ఏఇ హానుమంతరావు, పట్టణ ఎస్ఐ ఉన్నారు.



# నైపుణ్య శిక్షణ కోర్సు ద్వారా దాదాపు రూ.64వేల వేతనం - ప్రభుత్వం వెల్లడి

విజయవాడ నవంబరు 22,,ప్రభాతవార్తప్రతినిధి: నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉజ్వల భవిష్యత్తు చూపించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ డెవలప్‌మెంట్ ఇన్ ఏపీ), డీడీయూ జీకేవై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన) ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు.

ఇంటర్, డిగ్రీ, బీటెక్‌లో ఎన్ని మార్కులొచ్చినా ఉద్యోగం రావాలంటే ప్రతి విద్యార్థికి కనీస నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి. ప్రైవేటు సంస్థల్లో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నా ఫీజు చెల్లించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. ఏపీలో రాష్ట్ర ఉద్యోగ కల్పన, వ్యవస్థాపకాభివృద్ధి (సీడాప్) విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. ప్రొడక్షన్ ఇంజినీర్ మల్టీ స్కిల్ టెక్నీషియన్ వేర్‌హౌస్ సూపర్‌వైజర్ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (నాన్ వాయిస్) రెస్టారెంట్ కెప్టెన్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్ స్పెషలిస్ట్ ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ అండ్ పెరిఫెరల్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. డొమైన్ కంప్యూటర్ ఇంటర్వ్యూ సాఫ్ట్ స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్‌లను నేర్పిస్తారు.,ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఏపీ ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడాప్) ఛైర్మన్ దీపక్‌రెడ్డి తెలిపారు. యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. యువతకు ఉపాధిని కల్పించడమే తమ లక్ష్యంగా దాదాపు 24 సెక్టార్స్ లో శిక్షణ కోసం ఐఎస్ బీతో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వన్ ఫ్యామిలీవన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదం సాకారం చేసేందుకు ఐఎస్ బీతో కొన్ని కోర్సులకు ఎంవోయూ చేసుకున్నామని అన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీతోనూ గతంలో ఒప్పందం చేసుకున్నామనీ, శిక్షణలో 40 శాతం ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో రానున్న మూడు సంవత్సరాల్లో దాదాపు 22,000 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సీడాప్ ఒక నోడల్ ఏజెన్సీగా ఉండేలా సీఎం చంద్రబాబు దిశానిర్దేశంలో పని చేస్తుందని ఈ సందర్భంగా ఛైర్మన్ దీపక్‌రెడ్డి వివరించారు. శిక్షణ పొందే యువతీ,యువకులకు ప్రత్యేక వసతి సదుపాయం ఉంది. రెండు జతల ఏకరూప దుస్తులు, బూట్లు, తదితరాలు అందిస్తారు. వివిధ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. జాతీయస్థాయి స్కిల్ ఇండియా సర్టిఫికెట్ అందిస్తున్నారు. కోర్సులో చేరిన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన శిక్షకులు నైపుణ్యాలు నేర్పిస్తారు. శిక్షణలో 90 రోజులు తరగతి గదిలో, 30 రోజులు క్షేత్రస్థాయిలో మెలకువలను నేర్పుతారు. పరిశ్రమల సందర్శనకు సైతం తీసుకెళ్తారు. భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేయడంతోపాటు కౌన్సెలింగ్ ఇస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు విశాఖతోపాటు తిరుపతిలోని శ్రీసిటీ, పుణె తదితర నగరాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఆసక్తిగా కోర్సు ముగించిన అభ్యర్థికి కచ్చితంగా ఉద్యోగం చూపిస్తున్నాం. ఒక్కో విద్యార్థికి కోర్సు ఆధారంగా రూ.36,000 నుంచి రూ.64,000 వరకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది. శిక్షణ వ్యవధి కనీసం 90 రోజుల వరకూ ఉంటుంది.

# సీడాప్ ఆధ్వర్యంలో త్వరలో డిడియూజికెవై 2.0 శిక్షణా కార్యక్రమాలు

**విజయవాడ, 23,ప్రభాతవార్తప్రతినిధి:**గ్రామీణ నిరుద్యోగ యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్ష ఆరోగ్యం, ఆటొమొబైల్, లాజిస్టిక్స్, హాస్పటాలిటీ, ఎలక్ట్రానిక్స్ సహా ప్రధాన రంగాల్లో శిక్షణ 3 నెలలపాటు ఉచిత శిక్షణ మరియు హాస్టల్ వసతి, శిక్షణ అనంతరం ఉద్యోగాల కల్పన ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలతో విస్తృత సమావేశం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్)మరిన్ని చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో గ్రామీణ యువతకు మార్కెట్ డిమాండ్ కు తగినట్టు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడమే సీడాప్ ప్రధాన లక్ష ్ౖయమని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా సీడాప్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న డీడీయూ జీకేవై 2.0 కార్యక్రమం ద్వారా 15,000 గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

# తెనాలి ట్యాంక్ బండ్‌పై గౌతులచ్చన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

## - బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు వినతి

**గుంటూరు, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులురైతు బాంధవుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి, కీ.శే.డా:సర్దార్ గౌతు లచ్చన్న నిలువెత్తు విగ్రహాన్ని తెనాలి ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు శనినివారం తెనాలిలోని పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో పలువురు బీసీ నేతలతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యమాల నిప్పు కణిక లచ్చన్న 17 ఏండ్ల ప్రాయంలోనే స్వాతంత్రోద్యమంలో దుమికిన యువకిశోరమన్నారు. 1930లో మహాత్మా గాంధీ పిలుపునందుకొని ఉప్పు సత్యాగ్రహాన్ని,1932లో శాసనోల్లంఘన ఉద్యమం తో పాటు, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమాలలోనూ, 1942 క్విట్ ఇండియా ఉద్యమాలలోనూ వారు చురుకుగా పాల్గొన్నారన్నారు. హరిజనవాడల్లో హరినామ సంకీర్తనలు పాడిస్తూ,వారికి ఆలయ ప్రవేశం కల్పించి అంటరానితనం నిర్మూలన చేసి చూపించారన్నారు. జై ఆంధ్ర ఉద్యమం చేపట్టి,పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను ఆనాడే గుర్తించి పోరాడిన యోధుడు వారన్నారు. బడుగుల ఆరాధ్య దైవం గౌతు లచ్చన్న తన గీత కార్మిక వర్గాల ఐక్యతను చాటుతూ గౌడ జాతిబీసీ బిడ్డల అభివృద్ధి కోసం వారు ఎనలేని సేవలు అందించారన్నారు. బడుగుల ఆరాధ్య దైవమైన డా.సర్దార్ గౌతు లచ్చన్న నిలువెత్తు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని ప్రభుత్వ వర్గాలకు శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుర్రా శ్రీను, తుళ్లూరు శ్రీనివాసరావు,కేసన స్వాములు,సిహెచ్. సురేష్, పి.అయ్యప్ప,బి.సురేష్,సిహెచ్. పసి,మన్యం సాయి పలువురు బీసీ నాయకులు.



మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రం అందజేస్తున్న చిత్రం

# చంద్రబాబు రాంగ్ ట్రాక్‌లో వెళ్తున్నారు

## - అరటి, టమోటా, వరి పంటలు సాగుచేసిన రైతులు దివాళ తీస్తుంటే చంద్రబాబు మోడీ భజన చేస్తున్నాడు: సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ





**అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాంగ్ రూట్లో వెళ్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు నక్సలైట్లను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని, అరటి, వరి, టమోటా, తదితర పంటలను సాగు చేసిన రైతులు దివాలా తీస్తుంటే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీ భజన చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. శనివారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. స్వాతంత్రం తర్వాత వచ్చిన ప్రధాన మంత్రులందరూ కలిసి దేశాన్ని అభివృద్ధి చేయడానికి 55 లక్షల కోట్లు అప్పులు చేస్తే 11 ఏళ్ల కిందట అధికారం చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2వందల లక్షల కోట్లకు అప్పు సమకూర్చాడని మండిపడ్డారు. భారత్ ఎలిగిపోతుందంటూ బిజెపి దాని అనుబంధ సంస్థలు సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు 11 ఏళ్ల మోడీ పాలనంత ఏం సాధించిందో చెప్పుకోలేని దీనావస్థలో ఉన్నారన్నారు. రూపాయి విలువ నానాటికి దిగజారి పోతుంటే దేశ ప్రగతి ఎలా సాధిస్తుందని ప్రశ్నించారు. ధరలు మండిపోతున్న నిరుద్యోగ యువతీ యువకులు దీనావస్థలో ఉన్న రైతులకు కనీస మద్దతు ధర లభించకుండా నష్టాల పాలవుతున్న రైతుల గోడు వింటుంటే బాదేంస్తుందుదన్నారు. మైనార్టీలపై రోజు దాడులు జరుగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం అవేమీ పట్టనట్లుగా వ్యవహారిస్తుందని ఆందోళన చెందారు. పుట్టపర్తిలో సినీనటి ఐశ్వర్యరాయ్ మానవత్వం అన్ని కులాలు సమానత్వంపై మాట్లాడితే బిజెపి దాని అనుబంధ సంస్థలు ట్రోల్ చేయడం సిగ్గు చేటన్నారు. సినీ దర్శకుడు రాజమౌళిని సైతం సోషల్ మీడియాలో టోల్ చేయడం ఖండించదగిన విషయం అన్నారు. అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి నక్సల్స్‌ను హత్యలు చేస్తున్నారని, ఈ కోవలోనే హిడ్మని చంపేశారని ఆవేదన చెందారు. రామరాజ్యం కాకుండా రావణ రాజ్యంగా మారిపోయిందని ప్రజాతంత్ర వాదులంతా నక్సల్స్‌ను చంపడాన్ని ఖండించాలన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వాలు చర్చలకు పిలిచి ఎన్కౌంటర్లు చేయడం బాధాకరమన్నారు. రైతులు ఎక్కడ సుభిచితంగా ఉన్నారో చెప్పండి రైతులు ఎక్కడ సుభిక్షంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు. అరటి రైతులు మామిడి, టమోటా, ఉల్లి, వరి ధాన్యం పండించే రైతులు దివాలా తీస్తుంటే చంద్రబాబు నాయుడు మోడీ భజన చేస్తున్నారని మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ కార్మికులను పనిచేయడం లేదని చంద్రబాబు మాట్లాడటం బాగాలేదన్నారు. రాంగ్ ట్రాక్‌లో వెళ్తూ పాలన సాగిస్తున్న చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అనంతపురం కార్పొరేషన్‌లో దోచుకుంటున్న టిడిపి నేతలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ..అనంతపురం నగర మునిసిపల్ కార్పొరేషన్ అధికార పార్టీ నాయకులకు దోచుకొనేందుకు అడ్డాగా మారిందని, అభివృద్ధి చేయకుండా అధికారులు, అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే మరియు అధికార పార్టీ నాయకులపై జగదీష్ మండిపడ్డారు.

# బులియన్ మర్చంట్ శ్రీరాం సుబ్బారావు-సూర్యకాంతం దంపతులకు స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు ప్రదానం

**జగ్గయ్యపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు-సూర్యాకాంతం (సునీత) దంపతులు స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు సాధించారు. 75 సంవత్సరాలకు పైబడి బంగారపు ఆభరణాల వ్యాపారం కొనసాగిస్తున్న శ్రీరాం విశ్వనాధం సన్స్ శ్రీరాం సుబ్బారావు జ్యూయలరీ షోరూమ్ అధినేత సుబ్బారావు-సునీత దంపతులను ఏపి జెన్ అండ్ జ్యూవెలరీ ఫెయిర్, ఏపి బులియన్ మర్చంట్ అసోసియేషన్ సంయుక్తంగా శుక్రవారం రాత్రి విజయవాడ నోవాటెల్ హోటల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సభలో ఈ ప్రత్యేక పురస్కారం ప్రధానంచేశారు. రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్‌కుమార్, చీఫ్ ఆర్గనైజర్ శాంతిలాల్‌జైన్, యునైటెడ్ ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ సాయి చైతన్య, జిల్లా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశ్వరరావు, స్థానిక షరాబు వర్తక సంఘ ప్రధాన కార్యదర్శి కొంకిమళ్ళ మల్లిఖార్జునరావు సుబ్బారావు దంపతులను ఘనంగా సత్కరించారు. శ్రీరాం సుబ్బారావు తాత శ్రీరాం రాజగోపాల్, తండ్రి విశ్వనాధం, మూడో తరంలో సుబ్బారావు బంగారం వ్యాపారంలో నాణ్యత మన్నికలతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక గుర్తింపు పొందివున్నారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాడేపల్లి సోమేశ్వరరావు, ప్రతినిధులు తుమ్మేపల్లి నరేంద్రరావు ఉన్నారు.





స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు స్వీకరిస్తున్న జగ్గయ్యపేట బులియన్ వ్యాపారి శ్రీరాం సుబ్బారావు-సూర్యాకాంతం దంపతులు.

23-11pg10fVRS.qxd:23-11pg10fVRS.qxd 1/1/02 5:57 AM Page 1



### మహిళల కబడ్డీ వరల్డ్ కప్..
## సెమీ ఫైనల్స్‌కు భారత్
### బంగ్లాదేశ్‌పై 16-51తో గెలుపు




**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించడానికి భారత్ 4/4 విజయాలతో లీగ్ దశను పూర్తి చేసింది. మహిళల కబడ్డీ ప్రపంచ కప్‌లో భారత్ తమ చివరి గ్రూప్ ఎ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను 51-16 తేడాతో ఓడించి లీగ్‌దశ రికార్డుతో సెమీఫైనల్‌కు చేరుకుంది. తద్వారా వారి అజేయ విజయాన్ని నాలుగుకు పెంచుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ అన్ని మ్యాచ్‌లలో పూర్తి నియంత్రణను కొనసాగించింది. దీంతో ఈ నెల 23న ఢాకాలోని షహీద్ సుహ్రావర్దీ ఇండోర్ స్టేడియంలో తమ సెమీఫైనల్ ఆడతారు. జర్మనీపై 63-22 తేడాతో విజయం సాధించిన తర్వాత భారత్ ఇప్పటికే అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో థాయిలాండ్ (65-20), ఉగాండా (72-15)పై మునుపటి విజయాలు సహా ఆధిపత్యాన్ని సంపాదించింది. ఆతిథ్య బంగ్లాదేశ్‌పై భారత్ తాజా విజయం టోర్నమెంట్‌లో అత్యంత స్థిరమైన, క్లినికల్ జట్టుగా స్థానాన్ని బలోపేతం చేసింది. ఈ ఫలితంతో, భారత్ 12 పాయింట్లు మరియు పోటీలో అత్యధిక పాయింట్ల తేడాతో గ్రూప్ దశను ముగించింది. బంగ్లాదేశ్, థాయిలాండ్, ఉగాండా, జర్మనీలను అధిగమించి పూల్ ఎ లో అగ్రస్థానంలో నిలిచారు. ఇదే జోరుతో 2012లో తొలిసారి గెలిచిన కిరీటాన్ని తిరిగి కాపాడుకోవడానికి ఒక అడుగు దగ్గరగా వెళ్లాలనే లక్ష్యంతో భారత్ జట్టు ఇప్పుడు నాకౌట్ దశకు సిద్ధమవుతోంది.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 బ్యాడ్మింటన్ టోర్నీలో చౌ టియన్ చెన్‌ను ఓడించి లక్ష్య సేన్ ఫైనల్‌కు చేరుకున్నాడు. సిడ్నీలో శనివారం జరిగిన ఈ ఓపెన్ సూపర్ 500 పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో భారత షట్లర్ లక్ష్య, చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 6వ ర్యాంకర్ చౌ టియెన్ చెన్‌పై మూడు గేమ్‌ల విజయంతో దూసుకెళ్లాడు. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత అయిన లక్ష్య ప్రారంభ ఆటలో ఎదురైన ఎదురుదెబ్బ నుండి కోలుకుని అద్భుత ప్రదర్శనతో 86 నిమిషాల సెమీఫైనల్లో రెండవ సీడ్‌ను 17-21, 24-22, 21-16 తేడాతో ఓడించాడు. ఈ ఏడాది ప్రారంభంలో హాంకాంగ్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్న 24 ఏళ్ల ఈ యువకుడు ఈ సీజన్‌లో ఇంకా టైటిల్ గెలవలేదు. ఈ నెల 23న జరిగే సమ్మిట్ పోరులో జపాన్‌కు చెందిన యుషి తనకా లేదా చైనీస్ తైపీకి చెందిన ఐదవ సీడ్ లిన్ చున్‌యితో తలపడనున్నాడు. లక్ష్య స్థిరమైన ఆట ఆట మధ్యలో విరామంలో అతనికి 11-6 ఆధిక్యాన్ని సంపాదించిపెట్టింది. తదుపరి 19-15 వద్ద ఇద్దరూ 44షాట్ల ర్యాలీని ఆడారు. లక్ష్య తన డిఫెన్సివ్ గ్రిట్‌ను అసాధారణమైన సేవ్‌లతో ప్రదర్శించి పాయింట్‌ను స్మాష్‌తో ముగించాడు. చెన్ చేసిన సర్వీస్ లోపం లక్ష్యను 17-9కి చేర్చడంతో పాటు, ఎనిమిది మ్యాచ్ పాయింట్లను సంపాదించిపెట్టింది. చెన్ నాలుగు సేవ్ చేసాడు కానీ చివరికి షటిల్‌ను గోల్ గా మార్చాడు, లక్ష్య అద్భుతమైన విజయాన్ని నమోదు చేశాడు.




### ఇండియన్ ఓపెన్ టైటిల్..
## ఫైనల్స్‌లో అనహాత్, జోష్నా ఢీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ 2025, ఆల్ ఇండియా ఫైనల్స్‌లో భారత్ స్క్వాష్ దిగ్గజాలు జోష్నా చినప్పతో అనాహత్ సింగ్ తలపడనున్నారు. అనహత్, జోష్నా ఫైనల్‌కు చేరుకోవడంతో ఇండియన్ ఓపెన్-2025లో మహిళల టైటిల్‌ను భారత్ ఖాయం చేసుకుంది. పిఎస్ఎ కాంస్య ఈవెంట్ ఇప్పుడు దేశంలోని వర్ధమాన స్టార్, అత్యంత అనుభవజ్ఞురాల మధ్య పోరో జరగనుంది. టోర్నమెంట్‌లో టాప్ సీడ్ అనహత్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. జర్మనీకి చెందిన కాటెరినా టైకోవాపై క్వార్టర్ ఫైనల్ విజయాన్ని సాధించి సెమీఫైనల్స్‌లో మరో అద్భుతమైన ప్రదర్శనతో టైటిల్ రౌండ్‌కు చేరుకుంది. 16 ఏళ్ల ఈ అమ్మాయి ఈ వారమంతా అద్భుతమైన ఫామ్‌లో ఉంది, ప్రత్యర్థులను అధిగమించడానికి, ఆమె మ్యాచ్‌లలో కనీస పాయింట్లను కోల్పోవడానికి తన వేగం మరియు ఖచ్చితత్వాన్ని ఉపయోగించింది. డ్రాకు వ్యతిరేక దిశలో, అనుభవజ్ఞురాలు జోష్నా చిన్నప్ప ఫైనల్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి మరో క్లినికల్ ప్రదర్శన ఇచ్చింది. మాజీ ప్రపంచ టాప్10 క్రీడాకారిణి, గతంలో క్వార్టర్ ఫైనల్స్‌లో స్పెయిన్‌కు చెందిన సోఫియా మాటియోస్‌ను ఓడించింది. ఆమె కెరీర్‌లో చివరిలో మరొక పిఎస్ఎ టైటిల్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నందున సెమీఫైనల్ విజయం పట్టుదల, స్థిరత్వంతో సాధించింది. ఇక పురుషుల ఈవెంట్‌లో, భారత్‌కు చెందిన రమిత్ టాండన్ క్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్ యూసఫ్ సోలిమాన్‌ను ఐదు గేమ్‌లకు ఓడించి సెమీఫైనల్ బెర్తును తృటిలో కోల్పోయాడు. చివరికి సోలిమాన్ 11-5, 9-11, 3-11, 11-3, 11-5 తేడాతో విజయం సాధించి తన టైటిల్ బిడ్‌ను సజీవంగా ఉంచుకున్నాడు. మహిళల ఫైనల్ ఇప్పుడు అఖిల భారత పోటీగా నిర్ధారించబడినందున, ఇండోర్‌లో అందరి దృష్టి ఈ నెల 23న జరిగే పోరుపైకి మళ్లింది.

## సౌతాఫ్రికా వన్డేకు రోహిత్, కోహ్లీ రీ ఎంట్రీ
### శుభ్‌మన్, పాండ్యా ఔట్.. శ్రేయస్ డౌట్




**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఈ నెల 26న గౌహతిలో రెండో టెస్ట్ ముగియనుండగా, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే అంటే ఈ నెల 30న రాంచీ వేదికగా తొలి వన్డే జరగనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది. ఈ సిరీస్ ద్వారా టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి వన్డే జట్టులోకి అడుగుపెట్టనున్నారు. ఆసియా కప్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. గాయం నుంచి కోలుకున్నప్పటికీ, నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోనున్నాడు. అలాగే ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకునే మరొకరికి కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించేందుకు సిద్ధమైంది. ఈ అవకాశం మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు అప్పగించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఇక వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా గాయంతో దూరమవడంతో రుతురాజ్ గైక్వాడ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు. మరోపక్క రాబోయే టీ20 సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ వన్డేల నుంచి విశ్రాంతినివ్వనున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియాలో పేసర్లుగా సిరాజ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణ రేసులో ఉండగా, స్పిన్నర్లుగా కుల్దీప్, వరుణ్ చక్రవర్తి కొనసాగే అవకాశం ఉంది. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్, బ్యాకప్‌గా రిషభ్ పంత్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

అంచనా జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు.

## రెండో టెస్టు తొలి రోజు భారత్‌పై ఆధిక్యంలో దక్షిణాఫ్రికా





**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆటలో దక్షిణాఫ్రికా పై చేయి సాధించింది. మొదటి రోజు ఆటముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 247 పరుగులు చేసింఇ. ప్రస్తుతం క్రీజులో ముత్తుస్వావి (25), వెర్రిన్ (1) ఉన్నారు. శనివారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రొటీస్ జట్టుకు ఓపెనర్లు మార్క్రమ్ (38), రికెల్టన్ (35) శుభారంభాన్ని అందించారు. బ్యాటర్లకు అనుకూలంగా ఉండే విధంగా పిచ్ తయారు చేయడంతో తొలి వికెట్‌ను సాధించేందుకు టీమిండియా బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. జస్ప్రిత్ బుమ్రా అద్భుతమైన బంతితో మార్క్రమ్‌ను ఔట్ చేయడంతో భారత్‌కు తొలి వికెట్ లభించింది. అనంతరం ట్రిస్టన్ స్టబ్స్ (49), కెప్టెన్ టెంబా బవుమా (41) నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను నడిపించారు. అయితే రెండో సెషన్‌లో మాత్రం భారత్ బౌలర్లు పుంజుకున్నారు. ముఖ్యంగా స్పిన్నర్లు కీలక వికెట్లు పడగొట్టారు. రికెల్టన్, స్టబ్స్, ముల్డర్‌లను కుల్దీప్ యాదవ్ పెవిలియన్‌కు పంపగా, బవుమాను జడ్డూ బోల్తా కొట్టించాడు. భారత్ బౌలర్లలో ఇప్పటి వరకూ కుల్దీప్ మూడు వికెట్లు పడగొట్టగా, బుమ్రా, సిరాజ్, జడేజా తలో వికెట్ దక్కించుకున్నారు.




### యాషెస్ సిరీస్:
## ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్ 2025-26ను ఆస్ట్రేలియా ఘనంగా ఆరంభించింది. పెర్త్ వేదికగా శనివారం జరిగిన తొలి టెస్టులో 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఆసిస్ చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యాన్ని కంగారులు కేవలం 2 వికెట్లు కోల్పోయి చేధించారు. లక్ష్య చేదనలో టీ20 తరహాలో బ్యాటింగ్ చేసిన ఆసిస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కేవలం 69 బంతుల్లో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 83 బంతులు ఎదుర్కొన్న హెడ్ 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123 పరుగులు చేశాడు. అతడితో పాటు మార్నస్ లబుషేన్ (51) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. కాగా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఇంగ్లండ్ బ్యాటర్లు తీవ్ర నిరాశపరిచారు. ఆసిస్ స్పీడ్ స్టార్ మిచెల్ స్టార్క్ (7) వికెట్లు ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలిన స్టోక్స్ సేన, రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే తీరును కనబరిచింది. బోలాండ్, స్టార్క్, డాకెట్‌లు నిప్పులు చెలరేగడంతో ఇంగ్లండ్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి ఆసిస్ ముందు 205 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ ఉంచింది. అయితే తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌లో విఫలమైన ఆసిస్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసిస్ కేవలం 132 పరుగులు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగులు చేసి ఇంగ్లండ్‌ను ఓడించింది.

TRUE VALUE
MARUTI SUZUKI
TRUE VALUE కార్స్
ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా
మరింత చవకగా లభ్యం




ఈరోజే మీకు దగ్గరలో ఉన్న True Value డీలర్‌షిప్‌ను సందర్శించండి.

ఇక్కడ యాప్ డౌన్‌లోడ్ చేయండి.

నమ్మకం
- ధృవీకరించబడిన కారు చరిత్ర**
- 3 ఉచిత సేవలు** పొందండి @ 5000++ మారుతి సుజుకీ సర్వీస్ స్టేషన్స్

నాణ్యత
- 376 నాణ్యతాపరమైన తనిఖీ పాయింట్స్
- 1 సంవత్సరం వరకు వారంటీ**

TRUE VALUE CERTIFIED

For enquiry, call 1800 102 1800 | Visit www.marutisuzukitruevalue.com

VISAKHAPATNAM: VARUN MOTOR - SIRIPURAM: 9966739777, PENDURTHI: 7799224440 GAJUWAKA: 8886020044, MURALINAGAR: 9052267733 | JAYABHERI AUTOMOTIVES MADDILAPALEM : 8008333557, GOPALAPATNAM :7780636899 | SRIKAKULAM: VARUN MOTOR: 8886521999 | VIZIANAGARAM: JAYABHERI AUTOMOTIVES: 8886662205 | RAJAHMUNDRY: SB MOTOR (AUTO NAGAR) 9885173738 | VARUN MOTORS (HUKUMPETA) 8886616717 | KAKINADA: SB MOTOR: 8886661920.

*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మకమైన నియమాలు మరియు షరతుల కోసం దయచేసి మీకు దగ్గరలో ఉన్న డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర మరియు ట్రూ వేల్యూచే ధృవీకరించబడిన కార్లపై వారంటీ వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ అనేది లేబర్ ఛార్జీల పై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు కేవలం ఉదాహరణ లక్ష్యం కోసం మాత్రమే ఇవ్వబడ్డాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

# జనసేన' బలోపేతంపై కసరత్తు

## -అధినాయకత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు! -ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసిన 'వంశీకృష్ణ' -ముఖ్యనేతలతో సమావేశం.. శ్రేణులకు దిశనిర్దేశం



(ప్రభాతవార్త ప్రతినిధి -విశాఖపట్నం)

క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై 'జనసేన' అధినాయకత్వం దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ముందుగా పార్టీకి సంబంధించిన అన్ని రకాల కమిటీలను నియామకం చేయడంపై జనసేనాని పవన్‌కళ్యాణ్ నిమగ్నమైనట్టు తెలుస్తోంది. డిప్యూటీ సీఎంగా వున్న పవన్‌కళ్యాణ్ ప్రభుత్వం పరంగా బీజీ బీజీగా వుండడం తో.. పార్టీ బలోపేతంపై నిర్ణయాలకు కాస్త జాప్యం జరిగినట్టు చెబుతున్నారు. ఇకపై పూర్తి స్థాయిలో పార్టీపై దృష్టిసారించాలనే యోచనలో పవన్‌కళ్యాణ్ వున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు వున్న చోట.. ఆయా నియోజకవర్గాలు, ప్రాంతాల అభివృద్ధి చేయడంలోనూ ప్రధానంగా దృష్టిసారించాలని ఆ పార్టీ అధినాయకత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్టు తెలుస్తోంది. భవిష్యత్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రధానంగా ఆ పార్టీ నాయకత్వం క్షేత్ర స్థాయిలో పాఈర్ట బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ.. వాటిని అమలు చేయడంలో జాప్యం చోటుచేసుకుందనే వాదన వినిపిస్తోంది. పార్టీ బలోపేతంలో భాగంగానే... పట్టు నాయకులను పార్టీలోకి ఆహ్వానించాలని జనసేన అధినాయకత్వం ఇప్పటికే జిల్లాలు, నియోజకవర్గాల వారీ ముఖ్య నేతలకు స్పష్టంచేసినట్టు సమాచారం. ఇందులో భాగంగానే ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున పలువుర్ని పార్టీలో చేర్చుకున్నట్టు తెలుస్తోంది. భవిష్యత్‌లో కూడా భారీగానే చేరికలు వుండే అవకాశముందని నేతలు వివరిస్తున్నారు. కాగా, పార్టీ ఆదేశాల మాటేమో కానీ.. విశాఖ నగరంలో మాత్రం పార్టీ బలోపేతం అంశంపై జనసేన పార్టీ నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ ముందుగా దృష్టిసారించారు. పార్టీ బలోపేతం చర్యల్లో భాగంగానే ప్రజల్లో పట్టు వున్న నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్టు తెలుస్తోంది. చాపకింద నీరులా.. పార్టీలోకి చేరికలు జోరును పెంచినట్టు తెలుస్తోంది.

### పార్టీ ముఖ్యలతో సమావేశమైన 'వంశీకృష్ణ'

జనసేన పార్టీ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శనివారం సీతంపేటలో వున్న జనసేన పార్టీ కార్యాలయంలో వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. వార్డుల్లో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు క్షేత్ర స్థాయికి పార్టీని తీసుకొని వెళ్లే అంశాలపై ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా వివిధ అంశాలపై పార్టీ శ్రేణులకు దిశనిర్దేశం చేశారు. వార్డుల్లో సమస్యలతో పాటు ఆయా ప్రాంతాల్లో జరగవలసిన అభివృద్ధి పనులు, వార్డుల్లో పార్టీ బలోపేతం అంశాలపై కూడా ఎమ్మెల్యే వంశీకృష్ణ సుదీర్ఘంగా చర్చించి.. పలు సూచనలు చేసినట్టు తెలుస్తోంది.

# సరిహద్దు ప్రాంతాల్లో హై అలర్ట్

## నేడు మావోయిస్టుల బంద్ -మొహరించిన పోలీస్ బలగాలు -ముమ్మరంగా వాహనాల తనిఖీలు





చింతూరు, నవంబర్ 22 ప్రభాతవార్త

మావోయిస్టు కీలక నేత మాడవి హిడ్మా ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు ఆదివారం భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. మావోయిస్టుల బంద్ నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుట్టారు. చత్తీస్గడ్, ఒరిస్సా సరిహద్దులను ఆనుకొని ఉన్న ఏపీలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు బలగాలు ముమ్మరంగా వాహనాల తనిఖీలు 10వ పేజీలో




నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ అఫ్ఫైర్స్ ఆధ్వర్యంలో నవంబర్ 21, 22 తేదీలలో ఢిల్లీ, ఐఐటీలో 'డిస్సేమినేషన్ వర్క్ షాప్ ఆన్ ఇంక్లూసివ్ నెట్ - జీరో ట్రాన్స్‌పోర్ట్ ఫర్ ఇండియన్ సిటీస్' అంశంపై నిర్వహించిన వర్క్ షాప్‌నకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రమేష్ హాజరయ్యారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

# ఘనంగా మహా అన్న సమారాధన



## శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆర్చ్ వద్ద అన్నదాన కౌంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త:

శ్రీ మణికంఠ సేవా పీఠం గణేష్ గురు స్వామి ఆధ్వర్యంలో శనివారం వన్ టౌన్ పరిధిలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆర్చ్ వద్ద 'మహా అన్న సమారాధన' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని, అన్నదాన కౌంటర్‌ను ప్రారంభించారు. ముందుగా స్వామివారి పీఠంలో ప్రత్యేక హారతిని అందజేసి అనంతరం స్వామివారికి అన్న అన్నాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నరసింహాచారి దంపతులు, మాజీ కార్పొరేటర్ ఉమా మహేష్, పార్టీ నేతలు శ్రీనివాస్, హరి, నాయుడు, శ్రావణి ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : అవంతి






10లో

## ఘనంగా ఫార్మా న్యూటికల్ సైన్సెస్ ఫ్రెషర్స్ డే 2025 వేడుకలు

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

అవంతి కళాశాలలో చదువుకోవడం మాకు మాకు మా సొంత ఇంట్లో ఉన్న అనుభూతిని కలిగించేలా ఉందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అవంతి ఇంజినీరింగ్ కళాశాల తగరపువలసలో అవంతి సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఫార్మా న్యూటికల్ సైన్సెస్ ఫ్రెషర్స్ డే 2025 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకి అవంతి సంస్థల అధినేత మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ ప్రియాంక, కేజి.హేచ్ సూపర్డెంట్ ఐ.వాణి- ఈ.ఐ.బీ ఎస్.సి- ఏఎంటి జెడ్ శాస్త్రవేత్త నరేష్ కుమార్ - ఎండాడ మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ మల్లెశ్వరి - బ్రహ్మకుమారీ సేవా పీఠం సోదరి తనూజలు ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ముఖ్య అతిథులుకు ప్రిన్సిపాల్ పూర్ణ నాగశ్రీ ఘనమైన సాదర స్వాగతం పలికారు. అవంతితో పాటు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన విద్యార్థులు కు అవంతి శుభాకాంక్షలు తెలిపగా సీనియర్ లు వారికి స్వాగతం పలికారు. అవంతి ఫార్మసీ విద్యార్థులు సాంప్రదాయ సాంస్కృతిక ఆట పాటలు వీక్షకులను అకర్షితులను చేశాయి. అవంతి విద్యా సంస్థల జనరల్ సెక్రటరీ ప్రియాంక మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు అంటే సీనియర్ జూనియర్‌లని ఒకరిని ఒకరు పరిచయం చేసుకోవడంతో పాటు స్నేహం బందం పెంపొందించడం అని, జీవితంలో ప్రతీ ఒక్కరు ఉన్నత స్థాయికి వెళ్ళాలనే లక్ష్యాన్ని కలిగి ఉండాలని అవంతి కళాశాలలో చదివిన వారిలో ఈరోజు ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉండటం దీని వెనుక

# లైట్ హౌస్ బీచ్‌లో ఇద్దరు విద్యార్థులు గల్లంతు



10లో

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

# ఘనంగా ఎంఎస్ఎంఈ రుణ ప్రోత్సాహిక కార్యక్రమం



విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త:

నగరంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ రుణ ప్రోత్సాహిక కార్యక్రమం శుక్రవారం వైజాగ్ పట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు ఉన్నతాధికారులతో పాటు ప్రముఖ అతిథులైన కేవైసీ జాయింట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, కేవీబీ జాయింట్ డైరెక్టర్ పద్మ, అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రమౌళి, డీసీ జనరల్ మేనేజర్ ఆదిశేషు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీలు, వాటి అర్హత ప్రమాణాలు, వాటి ప్రయోజనాలను అధికారులు సరళమైన భాషలో వివరణాత్మకంగా వివరించారు. అదేవిధంగా వ్యాపార సమాజానికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న ప్రధాన రుణపథకాలైన సెంట్రల్ బిజినెస్, సెంట్రల్ జీఎస్టీ, సెంట్రల్ టెక్స్టైల్స్, సెంట్రల్ షాపీ, సెంట్రల్ రైస్ మిల్, సెంట్రల్ హోటల్ తదితర ప్రముఖ స్కీములపై అవగాహన కల్పించారు. ఈ రుణపథకాల ద్వారా వ్యాపారులు పొందగల గరిష్ట లాభాలు, వాటి వినియోగ విధానాలపై సూచనలు, మార్గదర్శకాలు అందించారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పార్వతీపురం జిల్లాల పరిధిలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల నుండి పాల్గొన్న కస్టమర్లకు మొత్తం రూ.56 కోట్లు 10వ పేజీలో

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన



గాజువాక,నవంబర్22,ప్రభాతవార్త:

నోవల్ ఇన్ఫోటెక్ సంస్థ అధినేత అభిలాష్, మ్యాజిక్ బస్సు సంస్థ వారి సౌజన్యంతో శనివారం గాజువాకలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్టు డా.కరణం రెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నోవెల్ ఇన్ఫోటెక్ సంస్థ ఈ ప్రాంతంలో ఉన్న కంపెనీలతో మాట్లాడి నిరుద్యోగుల కోసం ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఐటీ బ్యాంకింగ్ రంగంలో 30 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. 3000పై చిలుకు నిరుద్యోగులను ఇంటర్వ్యూ చేయడం జరుగుతుందని వారిలో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రతి ఏడాది సుమారు ఏడు లక్షల మంది నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన పోస్టల్ రైల్వే నేవీ వంటి సంస్థలలో ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. వాటికి తోడు నోవెల్ మేజిక్ బస్ ఇటువంటి ప్రైవేట్ సంస్థలు కూడా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు, మండల అధ్యక్షులు ఒమ్మి రంగనాయకులు, సంతోష్, పెంటిరాజు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.


## యూజీడీ పనులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన

ఆరిలోవ, నవంబర్ 22, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక పదో వార్డ్ ఇందిరా గాంధీనగర్‌లో శనివారం వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. సుమారు 34 లక్షలు జీవీఎంసీ నిధులతో యూజీడి పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేమల వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, యూనిట్ ఇంచార్జిలు చనుమోలు శ్రీనివాసరావు, తాలాడ లక్ష్మణరావు, కుందూరు కొండమ్మ, ధనలక్ష్మి, మోహన్, బెవర రామకృష్ణ, గ్రామ సంఘం పెద్దలు తదితరు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాథరావు వర్ధంతి వేడుకలు



గాజువాక,నవంబర్ 22,ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాథరావు 24వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం 68వ వార్డ్ మింది ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమంలో తనయుడు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ అప్పల రామూర్తి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, గుడివాడ లతీష్, గుడివాడ కుటుంబ సభ్యులు, గుడివాడ అభిమానులు, మింది గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై గుడివాడ గురునాథరావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ చేసిన ప్రజాసేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల నిత్య అన్నదానం

ఆరిలోవ, నవంబర్ 22, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ, శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం అయ్యప్ప స్వామి, భవాని మాలలు ధరించిన భక్తులకు నిత్య అన్న దాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగుతుంది. పీఠం గురు స్వాములు ఆహ్వానం మేరకు శనివారం విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు పాల్గొని అయ్యప్ప స్వామి భక్తులకు ఆయన చేతుల మీదగా వడ్డించారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం స్వాములు మాట్లాడుతూ తేదీ 24న సోమవారం రాత్రి 7 గంటలకు శ్రీ పోలమాంబ ఆలయం వద్ద అంబలం పూజ నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెల 18 నుంచి ప్రారంభించిన నిత్య అన్నదానం ఈనెల 27తో ముగిస్తుందని అదే రోజున ఇరుముడులతో అయ్యప్ప స్వామి కొండకు బయలుదేరి వెళ్తామని గురు స్వాములు సీతారాం స్వామి, కోడి బోయిన అప్పలరాజు స్వామి, బోని దిలీ స్వామి, రాపాల గోవింద్ స్వామి, శివకుమార్ స్వామి, కృష్ణ స్వామి తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



గాజువాక,నవంబర్22,ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. జీవీఎంసీ 75వ వార్డ్ నెలిముక్కు ఎస్సీ కాలనీ వద్ద వార్డ్ వైకాపా అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజల అభిప్రాయాన్ని కూటమి ప్రభుత్వం గౌరవించి ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కాలేజీలు కొనసాగే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేని యెడల ప్రజల అగ్రహానికి కూటమి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మర్దపూడి పరదేశి, గొందేసి మహేశ్వర్ రెడ్డి, గొందేశ వెంకటరమణారెడ్డి, నక్క వెంకటరమణ, గొందేసి పైడిరెడ్డి, ములకలపల్లి వెంకటేష్, పెట్టా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

విశాఖపట్నం, నవంబర్22,ప్రభాతవార్త



విశాఖపట్నం సూర్య బాగ్ దరి పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపా హోమ్‌లో విశాఖపట్నం ఛాతి, ఊపిరితిత్తుల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం ఈరోజు పాపా హోమ్ బాలురు, బాలికలు అందరికీ ఈ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వారికి ఊపిరితిత్తులు, చాతికి సంబంధించి వ్యాధులను గుర్తించడంలో పరీక్షలు చేసి వారికి తగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నమెంట్ ఛాతి, ఊపిరితిత్తుల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఈ సీజన్లో వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఎటువంటి వ్యాధులు దరిచేరవని పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో పాపా హోం అధ్యక్షులు సూర్యప్రకాశరావు ఉపాధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు ట్రెజరర్ రమేష్ చంద్ జైన్, జయశ్రీ, పాపా హోం సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## 10వ వార్డు యువజన విభాగం అధ్యక్షుడిగా కంటుబోతు తులసీ రామ్



ఆరిలోవ, నవంబర్ 22, ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ పార్టీ 10వ వార్డు నూతన కమిటీని పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు కార్యాలయంలో ప్రకటించారు. ఈ కమిటీలో యువజన విభాగం అధ్యక్షుడుగా కంటుబోతు తులసీరామ్‌ను నియమించారు. ఈ సందర్భంగా తులసీ రామ్ మాట్లాడుతూ 10వ వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 10వ వార్డు విజయంలో కీలక పాత్ర పోషిస్తానని అన్నారు. అలాగే నాపై నమ్మకం ఉంచి నాకు ఈ స్థానం కల్పించిన పార్టీ జిల్లా అధ్యక్షులు కె.కె.రాజుకు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 32వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

### అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి -ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం -డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమం -170 మంది పేదలకు కళ్ళద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, నవంబర్22,ప్రభాతవార్త

జీవీఎంసీ 32వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లిపురం 32వ వార్డు కార్పొరేటర్ డా.కందుల నాగరాజు కార్యాలయంలో నిర్వహించిన కళాద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన చేతుల మీద 170 మంది నిరుపేదలందరికీ కలద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే 32వ వార్డు అభివృద్ధికి కూడా స్థానిక కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నిలబెట్టుకుంటామని చెప్పారు. ఈ క్రమంలోనే దశల వారీగా వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ వార్డులో ప్రతి పని త్వరలో పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో వార్డు అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చలువ తోటలో కళ్యాణ మండపం నిర్మాణం త్వరలో పూర్తికానుందని వెల్లడించారు. అలాగే 80 ఏళ్ల చరిత్ర ఉన్న ఏడుగుళ్ల ప్రాంత నివాసులకు సొంత ఇల్లు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. అలాగే వార్డులో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని పూర్తి కావడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమ విషయంలో తాను రాజీ పడే ప్రసక్తి లేదని చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే తన లక్ష్యమన్నారు. నవంబర్ 30న తన పుట్టినరోజు సందర్భంగా అల్లిపురం తన కార్యాలయం ప్రాంగణంలో సుమారు పదివేల మందికి భోజనాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే నిరుపేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, జనసేన పార్టీ నాయకులు కందుల కృష్ణ, సిపిఐ బుజ్జి, ఆధిబాబు, గీత, కందుల బద్రీనాథ్ కందుల కేదార్నాథ్, జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు తెలుగు లక్ష్మి, బిజెపి నాయకులు శాలివాహన, రమేష్ పాడి, అప్పారావు, హేమ, భారతి, జ్యోతి, కుమారితో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రేయసి కోసం ఇద్దరు యువకుల మధ్య ఘర్షణ



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలో ఓ ట్రై యాంగిల్ లవ్ స్టోరీ కలకలం సృష్టించింది. మూడో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి శనివారం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోగాపురానికి చెందిన ఓ యువతి సిరిపురం సమీపంలోని ఓ హోటల్లో హౌస్ కీపింగ్ పని చేస్తుంది. యువతికి భోగాపురం ప్రాంతానికి చెందిన చైతన్యతో రెండున్నరేళ్లగా ప్రేమ వ్యవహారం నడిచింది. ఇదిలా ఉండగా 5 ఏళ్ళ కిందట ఫ్రీ ఫైర్ గేమ్‌లో చెన్నై కడలూరుకి చెందిన కార్తికేయకు యువతితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఈ క్రమంలో వీరి ముగ్గురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో చైతన్యను యువతి దూరం పెట్టడంతో అతను పగ పెంచుకొన్నాడు. దీంతో సిరిపురం వద్ద గల సర్క్యూట్ హౌస్ సమీపంలో వీరి ముగ్గురు మధ్య శుక్రవారం పంచాయతీ జరిగింది. అక్కడ వీరి మధ్య కాసేపు వాగ్వివాదం జరిగింది. ప్రేమించిన యువతి కోసం ఇద్దరు యువకులు ఆమె ఎదురుగానే ఘర్షణకు దిగారు. ప్రేయసి కోసం చైతన్య చాకుతో కార్తికేయపై దాడికి పాల్పడగా తోపులాటలో చైతన్యకు గాయమైంది. దీంతో యువతి వెంటనే 112 నెంబర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక పోలీసులు అక్కడకు చేరుకొని ఇద్దరు యువకులతో పాటు యువతిని కూడ అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఇరువురిని హెచ్చరించి స్టేషన్ బెయిల్ ఇచ్చి పోలీసులు వదిలేశారు. సీఐ పైడయ్య ఆధ్వర్యంలో మూడో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సెట్విస్ సీఈవోగా ఎం.రమ్య బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నం సెట్విస్ నూతన సీఈవోగా మెట్ట రమ్య నియమితులయ్యారు. 2016 గ్రూప్ -1 బ్యాచ్ కు చెందిన ఈమె ఇప్పటి వరకు విశాఖపట్టణంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గా విధులు నిర్వర్తించారు. తాజా ఉత్తర్వుల ప్రకారం స్థానిక జడ్పీ జంక్షన్ సమీపంలో ఉన్న సెట్విస్ కార్యాలయంలో శుక్రవారం ఈమె బాధ్యతలు స్వీకరించారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు ఇన్చార్జి సీఈవోగా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కె. కవిత అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ



విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

నగర పరిధి లోని సీతంపేట కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలు వార్డుల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి శనివారం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పరిష్కారం కాని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులుతో జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

## వృక్ష శాస్త్ర విభాగంలో జాతీయ వర్క్ షాప్



విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 16, 17 తేదీలలో జాతీయ వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నారు. ఈ వర్క్ షాప్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ ఈరోజు విడుదల చేశారు. పర్యావరణ- అటవీ- క్లైమేట్ చేంజ్ మంత్రిత్వ శాఖ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ రెండు రోజుల వర్క్ షాప్‌కు సహకారం అందిస్తున్నాయి. ఆంధ్రవిశ్వ విద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిజర్వింగ్ ద ప్లానెట్స్ గ్రీన్ హెరిటేజ్ ద రోల్ ఆఫ్ ప్లాంట్ బయోడైవర్సిటీ కన్జర్వేషన్ అనే అంశంపై ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. పీజీ విద్యార్థులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు, ఆచార్యులు ఈ వర్క్ షాప్ లో పాల్గొనవచ్చు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం వి ఆర్ రాజు, విభాగాధిపతి ఆచార్య డి. సంధ్యా దీపిక, వర్క్ షాప్ సమన్వయకర్త ఆచార్య ఎస్.బి పడాల్, విభాగ ఆచార్యులు ఆచార్య పి.కె రత్నకుమార్, డాక్టర్ పి.బలరామ స్వామి యాదవ్, డా.ఎస్‌వివిఎన్ దొర, డా. ప్రకాశరావు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.. కార్మిక చట్టాలను కాపాడాలి : సిఐటీయు

విశాఖపట్నం, నవంబర్ 22, ప్రభాతవార్త



కార్మికులను కట్టు బానిసలుగా చేసి,కార్పొరేట్ యజమానులకు ప్రయోజనాలు చేకూర్చేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. కార్మిక సంఘాల ఐక్య వేదికలు మేధావులు కార్మిక, శ్రామిక వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. లేబర్ కోడ్స్‌ను శుక్రవారం నుండి అమలులోకి తీసుకొచ్చిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ శనివారం మధురవాడ జోనల్ కార్యాలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ అధ్యక్షులు డి అప్పలరాజు మాట్లాడుతూ కార్మిక వర్గానికి సామాన్య ప్రజానీకానికి తీవ్ర హాని చేసే లేబర్ కోడ్స్ ను దేశ ప్రజలు అందరూ వ్యతిరేకించాలని కోరారు. అనేక త్యాగాలు చేసి నిర్బంధాలను అనుభవించి ప్రాణాలర్పించి కార్మికులు సాధించుకున్న ఈ చట్టాలు లేకపోతే పోరాడే హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం చేసిందని గుర్తు చేశారు. ఇదంతా కార్మిక వర్గాన్ని మరింత కష్టాల పాలు చేయడానికి చంద్రబాబు నాయుడు,నరేంద్ర మోడీ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునే పోరాటంలో ప్రజలు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ నాయకులు ఎస్ రామప్పుడు, సిహెచ్ శేషుబాబు, బి నర్సింగరావు, టి జాన్,బాలకృష్ణ, రమణ, లక్ష్మి, కే అచ్చయ్యమ్మ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

9వ పేజీ తరువాయి ..

విలువైన ఎంఎస్ఎంఈ రుణ మంజూరు పత్రాలను కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్న, సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమలకు అభివృద్ధి దిశగా మరింత ముందడుగు పడేలా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలకమైన పాత్ర పోషించింది.

## లైట్ హౌస్ బీచ్‌లో ఇద్దరు విద్యార్థులు గల్లంతు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని వుడా పార్కు, లైట్ హౌస్ బీచ్‌లో సముద్ర స్నానానికి దిగిన నలుగురులో ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. శనివారం సాయంత్రం సుమారు 5:45 సమయంలో 8 మంది యువకులు వుడా పార్కు వెనుక ఉన్న లైట్ హౌస్ బీచ్ ప్రాంతానికి వెళ్లారు. ఈ మేరకు వారిలో 4 గురు వ్యక్తులు సముద్ర స్నానానికి దిగారు. ఆ సమయంలో వారు కెరటాల్లో చిక్కుకున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న స్విమ్మర్లు వెంటనే సముద్రంలోకి దిగి ఇద్దరిని కాపాడి ఒడ్డుకు చేర్చారు.. మిగిలిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు.. గల్లంతైన వారు బుల్లయ్య కళాశాలలో మైక్రో బయాలజీ థర్డ్ ఇయర్ విద్యార్థులు నరేంద్రపురపు ఆదిత్య(20), మానెపల్లి తేజేష్( 20)లుగా గుర్తించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లచే గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేశారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : అవంతి

9వ పేజీ తరువాయి ..

మీ తల్లితండ్రులు మీ కృషి అవంతి కళాశాల క్రమ శిక్షణతో కూడిన విద్యా బోధన అని, రాబోయే తరాలకు మీరే ఒక స్ఫూర్తిగా నిలవాలి అన్నారు. అనంతరం అవంతి విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతీ మనిషికి తాను అనుకున్నది సాదించాలనే తపన ఉంటుంది కానీ అలా అనుకున్న వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారని, కొందరైతే లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోదాలకు భయపడి కనీసం చేయాల్సిన పనిని కూడా చేయకుండా అనువైన మార్గం గురించి ఆలోచించకుండా అపజయాలను చూస్తారని, లక్ష్య సాధన అనేది అంతసులు వైనదేమీ కాదని, అనుకూలత కాకుండా ప్రతికూల పరిస్థితులే లక్ష్య సాధనకు అవరోధాలుగా ఉంటాయని,ఎన్నో అవరోధాలను అదిగమించాల్సి ఉంటుంది అని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి అదిగమించిన వారే మీలా విజయం పొందుతారని, మీ విజయం ఇక్కడితో ఆగి పోకుండా ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా సరే ప్రతీ రోజూ ఇంకా ఎదగాలనే ఆలోచన గాని - కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనే తపన గాని - ఏదైనా సాదించాలనే ఆశయం గాని మీలో ఏకోశాన తాగకండా గురి యెద్దకు ముందుకు సాగిలని, ఎంత ఉన్నత స్థాయికి వెళ్ళినా సొంత ఊరిని పెంచిన తల్లిదండ్రులను మరిచిపోకూడదని, మీరే కాక మీతోటి వారికి సహాయం అందించే ఉన్నతమైన వ్యక్తిత్వం లక్షణాలు కలిగి ఉండాలని మాట్లాడారు. కెజి.హేచ్ సూపర్డెంట్ వాణి మాట్లాడుతూ విద్యతో పాటు ఆరోగ్యం కూడా అంతే అవసరం కనుక మీరంతా మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడికి దూరంగా ఉంటూ మంచి ఆహారపు అలవాట్లుతో చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం మంచిదని సూచించారు. అనంతరం అవంతి ముఖ్య అతిథులను అవంతి ఘనంగా సన్మానించి మెమొంటోలు అందించారు. క్రీడల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులు విథ్యార్థినులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా సర్టిఫికెట్‌లు మొమెంటాలు అందించారు. ఈ కార్యక్రమంలో అవంతి ఫార్మసీ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్స్ కే.పూర్ణ నాగశ్రీ, హెచ్.ఆర్.ఏ.చంద్ర శేఖర్ - డైరక్టర్ (అడ్మిన్) ఎస్.విశ్వ ప్రసాద్ - పిడి కోలా చంద్ర శేఖర్, జి.చందర్రావు అసిస్టెంట్ పిడిలు మద్దిల శంకర్ - ప్రకాషమ్మ అధ్యాపకులు పాల్గొన్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో హై అలర్ట్

9వ పేజీ తరువాయి ..

చేపట్టి పరిస్థితుల్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. అటవీ ప్రాంతాల్లో రాకపోకలను పూర్తిస్థాయిలో నిలిపివేయడంతో పాటు అత్యవసరమైన పరిస్థితిల్లో డైవర్షన్ ఏర్పాటు చేసి వాహనాలను దారి మళ్ళీ స్తున్నారు. తెలంగాణలోని భద్రాచలం మీదుగా ఏపీ ఛత్తీస్గడ్ ఒరిస్సా వైపు వెళ్లే వాహనాలను నెల్లిపాక వద్ద నిలిపివేసి వయా కూనవరం మీదుగా చింతూరు వరకు దారి మళ్ళిస్తున్నారు. ఒరిస్సా,ఛత్తీస్గడ్, ఏపీ నుంచి తెలంగాణ వైపు వెళ్లే వాహనాలను చింతూరు మండలం చట్టి సమీపంలోని కూనవరం జంక్షన్ నుంచి దారి మళ్లించి కూనవరం మీదుగా భద్రాచలం వైపు వాహనాలను మళ్ళిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా రాత్రి సమయాల్లో ఏజెన్సీ ప్రాంతాల వైపు వెళ్ళే అన్ని బస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేశారు. మావోయిస్టుల బంధు నేపథ్యంలో ఇది తాజా పరిస్థితి.

## బాబు పాలనలో దిగజారిన ఏపీ పోలీసు వ్యవస్థ

### ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి



విశాఖపట్నం, నవంబర్22,ప్రభాతవార్త

చంద్రబాబు పాలనలో ఏపీ పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిందని... రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాని ఫలితమే ఏపీ పోలీసుల పనితీరు దేశంలో అట్టడుగు స్థాయికి పడిపోయిందని మండిపడ్డారు. చివరకు బీహార్ వంటి రాష్ట్రాల కంటే వెనుకబడి... అత్యంత దారుణంగా 36వ స్థానానికి దిగజారడం.. ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తేల్చి చెప్పారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్‌గా మారి,. ప్రజల రక్షణ కోసం ఉపయోగపడాల్సిన పోలీసింగ్...అరాచకాలు, అక్రమ కేసులు, అడ్డగోలు అరెస్టులకు అడ్రస్ గా మారిందని ఆక్షేపించారు. ప్రజల రక్షణలో విఫలమైన సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైయస్.జగన్ పై కేసులకు కారణం.. కాంగ్రెస్, టీడీపీ కుమ్మక్కై నమోదు చేసిన అక్రమ కేసులే. ఇప్పటికైనా కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు కోసం పోలీసులను ఉపయోగించుకోవడం మానేసి... అంబేద్కర్ రాజ్యాంగం అమలుకు కృషి చేయాలి. ప్రజలు కట్టిన పన్నులతో విలాసాలు చేస్తూ... స్పెషల్ ఫ్లైట్లలో విహరిస్తున్న కూటమి నేతలు ఆ ప్రజలకు రక్షణ కల్పించకపోవడం అత్యంత దారుణం. ఇప్పటికైనా ప్రజల, మహిళలు, చిన్నారుల రక్షణ కోసం పోలీసులను ఉపయోగించాలని వరుదు కల్యాణి డిమాండ్ చేశారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, విజయనగరం(048100) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీమతి అరసాడ నాగజ్యోతి, (అకౌంట్ నెం.048100ND70000169) భర్త : ఎ. ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.202, 1వ ఫ్లోర్, ఎస్సీ సౌధా, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం వార్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. హామీదారు: ఎ. ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.202, 1వ ఫ్లోర్, ఎస్సీ సౌధా, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం వార్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. డిమాండ్ నోటీసు తేది.03-02-2023, బకాయి మొత్తం: తేది.31-01-2023 నాటికి రూ.37,71,061/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే). మరియు తేది.01.02.2023 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
భౌతిక స్వాధీనతా తేది : 12-05-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 17-12-2025, మధ్యాహ్నం 3 గం||ల వరకు

ఇ -వేలం తేది మరియు సమయం : 17-12-2025 ఉ|| 11.00 గం||ల నుండి సా|| 4.00 గం||ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధి, జోన్-5, రైతు బజార్, అల్లిపురం, నరసింహ నగర్, వార్డు నెం.34, ప్లాట్ నెం.11, ఎస్.నెం.538/6&7 లోని 400 చ||గ||ల మొత్తం విస్తీర్ణంలో 30 చ||గ||లు లేదా 25.08 చ||మీ||ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో "ఎస్సీ సౌధా" మొదటి అంతస్తు నందు డోర్ నెం.45-57-12/4తో గల నివాస ఫ్లాట్ నెం.202 ఆస్తి శ్రీ అరసాడ ఆదిశేఖర్ & శ్రీమతి అరసాడ నాగజ్యోతి గార్ల పేరున కలదు. ఆస్తి హద్దులు (స్థలం / భూమి): తూర్పు : ఫ్లాట్ నెం.10లోని ఆస్తి (శ్రీ సాయి నరసింహ టవర్స్), పడమర : రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.12ఎలోని ఆస్తి, దక్షిణం : రోడ్డు. ఆస్తి హద్దులు (ఫ్లాట్) : తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : ఖాళీ ప్రదేశం, ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : కారిడార్, లిఫ్ట్ & మెట్లు, తదుపరి ఫ్లాట్ నెం.201. (సేల్ డీడ్ నెం.2231/2007 & 1569/2007). | రూ. 43.40 లక్షలు | రూ. 4.35 లక్షలు |
| | బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- | |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.17.12.2025న ఉదయం 11.00 గం||ల నుండి సా|| 4.00 గం||ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 20-11-2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్




## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా గొర్లె బాబురావు ప్రమాణ స్వీకారం



**ఎలమంచిలి, నవంబర్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా గొర్లె బాబురావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తనిధి స్టోరేజ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్





**ఎలమంచిలి, నవంబర్ 22, ప్రభాతవార్త**

పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర సేవల నిమిత్తం రక్తనిధి స్టోరేజ్ను శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి పట్టణానికి సమీపంలోనే హైవే ఎక్కువగా ఉండడం రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి సరైన సమయంలో రక్తం అందక ఎంతోమంది మృత్యువాత పడటంతో, ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిధి ఎంతైనా అవసరం ఉన్నదన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకొని ఇక్కడ రక్త నిధి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ నిహారిక,హాస్పిటల్ పాలకమండలి డైరెక్టర్ గుర్రాల శేఖర్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గోపీనాథ్, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మాకవరపాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్తు అంతరాయం



**మాకవరపాలెం నవంబర్ 22 ప్రభాతవార్త**

మండల కేంద్రం మాకవరపాలెం ఫేడర్ పరిధిలో 23 నవంబర్ ఆదివారం మరమ్మత్తులు రీత్యా విద్యుత్తు అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్ ఇంజనీరింగ్ అధికారి బాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం స్థానిక విరేఖలతో మాట్లాడుతూ ఆదివారం మాకవరపాలెం మండల సముదాయ కార్యాలయాలతో పాటు, మెయిన్ రోడ్డు, కొత్త వీధి,పట్టాలమ్మ వీధి, రాజారావుపేట, స్టేట్ బ్యాంక్ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం కలుగుతుందన్నారు. సబ్ స్టేషన్ పరిధిలో మాకవరపాలెం ఫీడర్ కు సంబంధించి మెయింటినెన్స్ (నిర్వహణ) కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందితో సహకరించాలని కోరారు.

## అయ్యప్ప దేవాయ నమః నేత్ర పర్వంగా లక్ష పుష్పార్చన, బిల్వార్చ నపులకించిన రేబా



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రేబాక గ్రామం శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకూ అయ్యప్ప, శివయ్య లక్ష బిల్వార్చన, పుష్పార్చనతో పులకించింది. అనేక గ్రామాల నుంచి తరలివచ్చిన అయ్యప్ప దీక్షాపరుల శరణుఘోష, సామూహిక హారతులతో రేబాక పరవశించింది. దీక్షాపరులు పడినృత్యాలు భక్తులను తన్మయత్వానికి గురిచేశాయి. రేబాక సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, రేబాక అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గ్రామ ప్రధాన జంక్షన్ లో అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ జాతీయ అధ్యక్షుడు చంటి గురుస్వామి, కాకినాడకు చెందిన వేదపండితుడు రవి శర్మ, ఒంటిమామిడికి చెందిన శంకర్ స్వామి,లక్ష బిల్వార్చన, పుష్పార్చన,అయ్యప్ప సహస్రార్చన, పదునెట్టాంబడి వర్ణన తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. వందలాది కిలోల చామంతులు, గులాబిలతో చేసిన పుష్పార్చన, సప్తహారతులు పూజలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయ్యప్ప దీక్షాపరుల పడిపాట, శరణుఘోష భక్తులను ఆకట్టుకుంది. ఈ పూజ కోసం ఏర్పాటు చేసిన సెట్టింగ్స్. లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రేబాక పంచాయతీ గురుస్వాములు, దీక్షాపరులు, పలు గ్రామాల నుంచి వచ్చిన గురుస్వాములు, దీక్షాపరులు ఈ పూజలో పాల్గొన్నారు.

## విధినిర్వహణలో మరణించిన సిబ్బందికి ఆర్థిక సహాయం

**అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త**

ఉమ్మడి అనకాపల్లి-అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ఎస్పీ తుహీన్ సిన్హా ఆర్థిక సహాయం అందజేసారు. వారికి అందాల్సిన ప్రయోజనాలు పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు అన్ని ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే డిసీజ్డ్ ఫ్యామిలీస్ మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫైళ్ళలో పెండింగ్ ఉన్న వాటి పై సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. కారుణ్య నియామకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా సూచించారు. సిబ్బంది పిల్లల చదువు, ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్తు భద్రతపై సమగ్ర సమీక్ష జరిపారు. ఈ సమావేశం అనంతరం, అనకాపల్లి జిల్లా పోలీసు అడ్హాక్ కమిటీ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ..50,000/ చెక్కులను జిల్లా ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఏవో సి.హెచ్.తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు ఎస్.అప్పలనాయుడు, బి.రామకృష్ణారావు, పోలీస్ అడహక్ కమిటీ సభ్యులు, ఆఫీస్ సూపర్డెంట్లు ప్రతాప శేషయ్య, దేవరాజు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు..

- రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి: హోం మంత్రి అనిత - 69వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల స్కూల్ గేమ్స్ ప్రారంభించిన హోం మంత్రి అనిత









**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లిలో అండర్-19 రాష్ట్ర స్థాయి బాలబాలికల హాకీ చాంపియన్‌షిప్ పోటీలు శనివారం నక్కపల్లి హాకీ గ్రౌండ్లో అట్టహాసంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి విద్యార్థులు హాజరయ్యారు. మూడు రోజుల పాటు బాల, బాలికల జట్ల మధ్య ఆసక్తికర పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముందుగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం మంత్రి అనిత విద్యార్థులను పరిచయం చేసుకుని వారి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల ఆకర్షణీయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఆటలు జీవితంలో ఒక ముఖ్య భాగమని మంత్రి అనిత పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో కొంతమంది తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెడతున్నారని, మార్కులు ముఖ్యంకాదని, క్రీడలు ముఖ్యం అని ఆమె స్పష్టం చేశారు. ఉమెన్ క్రికెట్‌కు పెరుగుతున్న గుర్తింపును ప్రశంసిస్తూ, బాలికలకు క్రికెటర్ చరణ్ శ్రీ ఆదర్శమని పేర్కొన్నారు. నక్కపల్లిలోనే 40-50 మంది హాకీ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే క్రీడలను ప్రోత్సహించడంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలను ఆమె అభినందించారు. ఆటల్లో గెలుపు-ఓటములు సహజమని, క్రీడల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ విజేతలే అని అన్నారు. ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. త్వరలో నక్కపల్లిలో హాకీ అకా డమీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్, మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్, పాయకరావుపేట టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, వినోద్ రాజు, పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, చింతలపు పద్దు, ప్రజాప్రతినిధులు కోసూరి శ్రీనివాసరావు, మేడేటి శంకర్, మండల మైనార్టీ శాఖ అధ్యక్షులు అజీమ్ ,మార్కె ట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, మునిషా బేగం, దార్ల కృష్ణ, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎంపీడీవో చైతన్య ,అధికారులు డి.వి.ఈ.ఓ విశాఖపట్నం పి. ఉమారాణి, డి.ఐ.ఈ.ఓ అనకాపల్లి వినోద్ బాబు, ఆర్.ఐ.ఓ మురళి, డి.ఎస్.డి.ఓపూజారి శైలజ, ఆర్గనైజింగ్ కార్యదర్శి, వి.ఎ. పుష్ప లత, బియస్ హాకీ క్లబ్ ఫౌండర్ బి. సూరిబాబు, చిన్నఅప్పారావు, రామచంద్ర రావు, కొల్నాటి తాతాజీ, రాంబాబు, పాల్గొన్నారు.





## ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రచారం చేయండి: మంత్రి అనిత

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సమన్వయ కమిటీ సమావేశంలో సూచించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర హోం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి అనిత ఆధ్వర్యంలో కీలక నాయకుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వివిధ అంశాలపై విస్తృత చర్చ జరిగింది.నాయకులు గ్రామస్థాయిలో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ చేరేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆమె ఆదేశించారు.ఈ సమావేశంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు చింతలపు పద్దు, అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, గుర్రం రామకృష్ణ తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కార వేదికలో.. దరఖాస్తుదారులు వాద..ప్రతివాదనలు

**గొలుగొండ నవంబర్ 22, ప్రభాతవార్త**



భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి శనివారం నిర్వహించే వేదికలో దరఖాస్తుదారులు వాద ప్రతివాదనలు బలంగా వినిపించారు. డిప్యూటీ తహసిల్దార్ వెంకట చైన్లు, ఎస్ ఐ పి రామారావు ఆధ్వర్యంలో పాకలపాడు, పప్పుశెట్టిపాలెం రెవెన్యూ పరిధిలో భూ సమస్యలపై విచారించారు. పాకలపాడు రెవెన్యూలో వారసత్వంగా వచ్చిన భూముల కొనుగోలు రిజిస్ట్రేషన్ లో వ్యత్యాసం ఉందని ఇరువర్గాలు తమ వాదనలో తెలిపారు.పాకలపాడు గ్రామస్తుడు బంగారు చిన గంగరాజు పిత్రాజితము భూమైన, ముంగర్లపాలెం రెవిన్యూలో సర్వే నెంబర్ 276. య0.28 సెంట్లు భూమి హక్కు , అనుభవం సాగు ఉన్న భూమిలో 2లక్ష50వేలు విలువ చేసే సరుగుడు తోట పంటను కొరుప్రోలు గంగరాజు, కుమారుడు రాము, కుమార్తె జిగిరెడ్డి సత్యవతి అల్లుడు జిగిరెడ్డి శివ, మరియు మరికొందరు వీరి అనుచరులతో రాత్రికి, రాత్రే తోటను నరికివేసి ట్రాక్టర్ల పై దొంగలించకపోయారు. ఈ విషయమే పి జి ఎస్ ఆర్ లో బాధిత రైతులు బంగారు చిన గంగరాజు, అతని కుమారుడు బంగారు రాజుబాబు ఫిర్యాదు చేయడంతో ఈరోజు మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఎస్సై గారు, డిటి గారు సమక్షంలో విచారణ చేపట్టుగా సరుగుడు తోట ఫిర్యాదులో పేర్కొన్న వారి రాత్రికి రాత్రే దొంగలించకపోయినట్టు నిర్ధారించారు. పప్పుశెట్టిపాలెం రెవెన్యూ పరిధిలో రాజమండ్రి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల 46 ఎకరాల భూమిలో కొన్ని సర్వే నెంబర్లలో ఆక్రమణకు గురై ఉందని ఫిర్యాదు చేశారు. ఈ భూమిలో 25 ఏళ్లుగా సాగులో ఉంటున్నామని గ్రామానికి చెందిన దళితులు ప్రతి వాదన వినిపించారు. ఫిర్యాదారుడికి ఆ భూమి ఎలా సంక్రమించిందో అక్కు పత్రాలు చూపాలని ఆక్రమణదారులు డిమాండ్ చేశారు. పూర్తి వివరాలు సమర్పించాలని వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఘనంగా గౌరీపరమేశ్వరుల సారే ఊరేగింపు

**నర్సీపట్నం,నవంబర్ 22,ప్రభాతవార్త**



మున్సిపాలిటీ మున్సిపాలిటీ 6వ వార్డు గవరవీధిలోని శ్రీగౌరీపరమేశ్వరుల మహోత్సవాల్లో భాగంగా శనివారం గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపులో మహిళలు రకరకాల పిండి వంటలు, పండ్లు, పుష్పాలను పళ్లెంలలో అమర్చి పట్టణ పురవీధుల గుండా భారీ ఊరేగింపుగా తీసుకెళ్లారు. డప్పువాయిద్యాలు మధ్య కోలాహలంగా ఈ ఊరేగింపు సాగింది. అనంతనం గౌరీపరమేశ్వరులకు సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

## అభ్యసన ఫలితాలుపై దృష్టి సారించాలి: ఎంఈవో నరేష్

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు అందరూ అభ్యసన ఫలితాలను విద్యార్థుల నుండి రాబట్టేలా అకర్షణీయమైన బోధన చేయాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి కే.నరేష్ అన్నారు. శనివారం స్థానిక హైస్కూల్ లో పాఠశాల సహాయకుల ఒకరోజు స్కూల్ కాంప్లెక్స్ సమావేశమునకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో అందరూ విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిసెంబర్ 5 నుండి 100 రోజుల ప్రణాళికలు అమలు అవుతున్నాయి అన్నారు. వీటిపై ఈ సమావేశంలో ఉపాధ్యాయులు చర్చించి మెరుగైన ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. పాఠ్యాంశాలను ఆసక్తికరంగా బోధించడానికి ఎలాంటి బోధన వ్యూహాలు అవలంబించాలో ఈ సమావేశంలో చర్చించాలన్నారు. పరీక్షా సంస్కరణలో వచ్చిన మార్పులను తెలుసుకోవాలన్నారు. విద్యాశక్తి కార్యక్రమం పాఠశాలలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు గత రెండు పర్యాయములుగా నిర్వహించిన నిర్మాణాత్మక పరీక్షలో సంగ్రహణాత్మక పరీక్షలలో వచ్చిన మార్కులను విశ్లేషణ చేసి వెనుకబడిన విద్యార్థుల కు అదనపు తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆర్. నాగన్న దొర, హై స్కూల్ హెచ్ఎం పి. విజయ, వేమగిరినూకరాజు, ఎస్. జయ శ్రీ, శ్రీలక్ష్మి చిన్నతల్లి, వరలక్ష్మి, బషీర్ ఖాన్ తదితరులు తోపాటు రిసోర్స్ పర్సన్ లు ఎన్. వి ఎస్ ఆచార్యులు ,టి.వి.రమణ ప్రియదర్శిని, వైవి రమణ, సి హెచ్ రమేష్, ఏసు దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

## సీఐ శంకరయ్య డిస్మిస్ అభినందనీయం



**అనకాపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగిన రోజు సాక్ష్యాలు చెరిపేసిన వారించలేదని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం కేసు దర్యాప్తు కూడా సక్రమంగా చెయ్యలేదని ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి పులివెందుల సిఐ శంకరయ్యపై పోలీస్ శాఖ, విచారణకు హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ రాకపోవడంతో డిఐజి ప్రవీణ్ కోయ ప్రవీణ్ సర్వీస్ నుంచి తొలగించడం హర్షణీయమని మాజీ శాసన మండల సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. నాడు హత్య స్థలములో జగన్ రెడ్డి అనుచరులు రక్తపు మరకలు శుభ్రం చేస్తున్న సాక్షాధారాలు చెరిపేస్తున్న అక్కడే ఉన్న శంకరయ్య నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించాడని, అక్కడ జరిగిన సంఘటన అడ్డుకోకుండా సహకరించారని దోషులకు సహకారం అందించారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో పలుమార్లు ప్రస్తావించారని, కూటమి ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీ సమావేశాల్లోనూ, కలెక్టర్లు ఎస్పీలు సదస్సులోనూ శాంతి భద్రతలపై సమీక్ష చేస్తున్న సమయంలో వివేకానంద రెడ్డి హత్య కేసు ప్రస్తావించారని, ఈ వ్యాఖ్యలు తన ప్రతిష్టకు భంగం కలిగించాయని, సెప్టెంబర్ 18న సీఐ శంకరయ్య ముఖ్యమంత్రికి లీగల్ నోటీసులు పంపడం వెనుక జగన్ రెడ్డి కుట్రలు స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ హత్యని మసి పూసి మారేడుచేయడం, దోషులతో కలిసి చేతులు కలిపి సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పత్రికలకు ఎక్కడ ఏనాడు పోలీస్ డిపార్ట్మెంట్లో చూడలేదని, ఇది పోలీసు శాఖకు మాయని మచ్చ అని పోలీస్ శాఖ సరైన చర్య సిఐ శంకరయ్య పై తీసుకున్నారని డిస్మిస్ చేయడంపై ప్రజా సంఘాలు ప్రజాస్వామ్యవాదులు సర్వత్రా హర్షం ప్రకటిస్తున్నారని అన్నారు.

## చిట్టిబాబుని సత్కరించిన హోం మంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్గా ఇటీవల నియమితులైన పెద్దిరెడ్డి చిట్టిబాబునక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోం మంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి అనిత, చిట్టిబాబును డైరెక్టర్గా నియమితులైనందుకు అభినందిస్తూ సత్కరించారు. పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, డైరెక్టర్ విలియం కేరి, దేవర సత్యనారాయణ,బొలిశెట్టి గోవింద్, అయినంపూడి అప్పలరాజు, గుర్రం రామకృష్ణ, వైబోయిన వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## సమాచార హక్కు చట్టం2005 నర్సీపట్నం ప్రధాన కార్యదర్శిగా జానకిరామ్ నియామకం



**నర్సీపట్నం,నవంబర్ 22,ప్రభాతవార్త**

ప్రజాసంకల్పవేదిక(సమాచార హక్కు చట్టం2005) నర్సీపట్నం మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఉడతపల్లి జానకిరామ్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది మదిరే రంగసాయిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన బాధ్యతలకు న్యాయం చేసేలా శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. అందరితో మమేకమై అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ప్రజా సంకల్పవేదికను ముందుకు తీసుకొని వెళతానని తెలిపారు. తనను నియమించినందుకు గాను జాతీయ అధ్యక్షులు మదిరే రంగసాయిరెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి, స్టేట్ జనరల్ సెక్రటరీ(హెచ్ ఆర్ పీసి) షేక్ జీలానీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/23/2025 12:13 AM Page 1






# నాలుగు లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా నిరసన

**అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త**

లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా శనివారం సిఐటియు ఆధ్వర్యంలో అరకులోయ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా నాలుగు లేబర్ కోడ్ల కు సంబంధించిన జీవోల జెరాక్స్ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలకు వలస పాలన వాసనలు ఉన్నాయని, వాటిని ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్ల తెస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా అబద్ధమన్నారు. వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మికవర్గం మీద రుద్దేందుకు, కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను చూపించారన్నారు. ఇప్పటి వరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లేఆఫ్ చేయాలన్నా,లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది, అంతకు మించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని, నేడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చారని తెలిపారు. అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లేఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చన్నారు. ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద, ఉద్యోగ భద్రత మీద, జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం ఇస్తున్నారని పేర్కొన్నారు. .ఇలాంటి ఆయుధాలు లేబర్ కోడ్ల ద్వారా కార్పొరేట్లకు అనుకూలంగా అందిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేస్తున్నారని చెప్పారు. కనీస వేతనం, పర్మినెంట్, ఇతర కార్మిక మోలిక సౌకర్యాలు అడగకుండా గొంతు నొక్కే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న వైసిపి కేంద్రం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ కి అనుకూలంగా



ఉంటూ నరేంద్ర మోడీకి, కార్పొరేట్లకు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో నాలుగు లేబర్ కోడ్ లు రద్దుకై పెద్ద ఎత్తున కేంద్రం పై ప్రతిఘటన చేసేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దాడి రాజు, అప్పలరాజు, జిసిసి సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ సత్యారావు, గిరిజన సంఘం నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలను ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీలు

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమో న్నత పాఠశాలను ఎంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 319 గిరిజన విద్యార్థుల నిత్యవసరాలకు నీటి సమస్య ఉందని వార్డెన్ రాజబాబు ఎంపిడిఓ కు తెలిపారు. 2 వేల లీటర్ల నిల్వ నీటి పధకం ఉన్నా వంటలు, భోజన సమయంలో మాత్రమే నీరు



సరిపోతుందన్నారు. భోజనాలను పరిశీలించారు. మోనో అమలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్ ను చూసారు. వంట గదిలో ఫ్లోరింగ్ చేయించాలని వార్డెన్ కు ఎంపిడిఓ సూచించారు. ఈకార్యక్రమంలో ఇన్ ఛార్జి ప్రధానోపాధ్యాయులు జంపా రాంబాబు, వెల్ఫేర్ ఆఫీసర్ కోపూరి రాజబాబు, పి. డి సుజనదొర, వర్కర్స్ గోము రత్నం, పూసం వెంకటేష్, పరిశిక బాబీ, లక్ష్మీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులు ధరకాస్తులు ఇవ్వండి

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో 18 సం నుండి 35 సం.లోపు నిరుద్యోగ యువతీ యువకులు వారి వివరాలను సచివాలయాలకు ఇవ్వాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు శనివారం తెలియజేసారు. రంపచోడవరం పి. ఓ ఆదేశాలు ప్రకారం కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రతీ సచివాలయం పరిధిలో యూత్ క్లబ్ ఏర్పాటు చేసి వీరికి జీవనోపాదులు కల్పన జరుగుతుందన్నారు.

## మండల టిడిపి బి. సి సెల్ అధ్యక్షులుగా నానాజీ

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల బి. సి సెల్ అధ్యక్షులుగా తంటికొండ పంచాయితీ వట్టిగడ్డ గ్రామానికి చెందిన పల్లి నానాజీ ఎంపిక కావడం జరిగిందని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. తనకు ఈఅవకాశం కల్పించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్, మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరాజుకు నానాజీ కృతజ్ఞతలు తెలిపారు.

## 179 ఉపాధిహామీ జాబ్ కార్డులు తొలగింపు..

**- ఏ. పి. ఓ శ్రీనివాస్**

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో 179 ఉపాధిహామీ జాబ్ కార్డులు 786 మంది అనర్హులుగా సర్వేలో తొలగించడం జరిగింది. దీనిపై శనివారం 19 పంచాయితీ కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలు తీర్మానంపై తొలగించామని ఏ. పి. ఓ శ్రీనివాస్ తెలిపారు. వీరిలో చనిపోయినవారు, వలసలు, వివాహం అయ్యి వెళ్ళి పోయినవారు ఉన్నారన్నారు.

## ఉపాధి హామీలో ఇంకుడు గుంటలు వినియోగించుకోండి

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**




ఉపాధిహామీ పధకంలో ఇంకుడు గుంటలను వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. శనివారం శరభవరంలో ఉపాధిహామీ గ్రామసభ సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మీ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా పంచాయితీ కార్యదర్శి శివ మాట్లాడుతూ ఉపాధిహామీ ఇ. కె.వై.సి. డబుల్ ఎంట్రీ ఉన్న ఓకార్డు దారుని పేరుని తొలగించినట్లు ప్రకటించారు. పొలం పనులు చేసుకొనే రైతులు ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త పై ఫీల్డ్ అసిస్టెంట్ చంటిబాబు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లోతా లక్ష్మణరావు, పంచాయితీ కార్యదర్శి శివ, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ, వెలుగు, గ్రామస్తులు పాల్గొన్నారు. కొండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కుంజం జగన్నాదం అధ్యక్షతన ఉపాధిహామీ గ్రామసభ జరిగింది. ఉపాధిహామీ 27 మంది పేర్లను తొలగించారని కార్యదర్శి హేమశ్రీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంజం జగన్నాదం, పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ, ఉపాధి టి. ఏ తులసి తేజస్వని, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## నేడు పుట్టపర్తి సాయిబాబా పుట్టినరోజు వేడుకలు

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**




ఆదివారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ పుట్టినరోజు రోజు వేడుకలను కలెక్టర్ ఆదేశాలు ప్రకారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనాలని ఎంపిడిఓ కోరుతున్నారు.

## ప్రాధమిక విద్యలో వెనుకబడిన వారిపై దృష్టి సారించాలి

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**

ప్రాధమిక విద్యలో వెనుకబడిన వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సింగంపల్లి కాంప్లెక్స్ హెచ్. యం సుబ్రమన్యేశ్వరి అన్నారు. శనివారం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికో న్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్. యం. సుబ్రమన్యేశ్వరి అధ్యక్షతన ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిఆర్పీ సతీష్ మాట్లాడుతూ మూడో తరగతి నుండి ఐదోతరగతి వరకూ సి, డి గ్రేడ్ విద్యార్థులకు అదనపు తరగతులు ద్వారా విద్యాప్రగతికి కృషి చేయాలన్నారు. డిసెంబరు ఐదో తేదీన మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహణపై ముందుగా విద్యాకమిటీ, తల్లిదండ్రులకు తెలుపాలన్నారు. బోధన తీరుపై సింగంపల్లి ఎంపిపిపాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్ విజయకుమారి తెలుగు బోధన చేశారు. దూసరపాము స్కూల్ ఉపాధ్యాయులు పి. మల్లేశ్వరరావు ఇంగ్లీష్ బోధన వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్. యం. సుబ్రమన్యేశ్వరి, సిఆర్పీ నీలాద్రి విష్ణువర్ధన్, 12 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జిసిసి 102 శాతం పురోగతి: జిసిసి వార్షిక లక్ష్యం

**- రూ.62,016.02 లక్షలు ఉండగా, ఇప్పటి వరకు రూ.24,048.59 లక్షలు సాధించాం**

**- జిసిసి సమీక్ష సమావేశంలో జిసిసి వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి వెల్లడి**

**పాడేరు,నవంబర్22, ప్రభాతవార్త**



గిరిజన సహకార సంస్థ (జి.సి.సి).కార్యకలాపాలపై ప్రధాన కార్యాలయంలో గిరిజన సహకార సంస్థ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో జి.సి.సి. డివిజనల్ మేనేజర్లు, సొసైటీ మేనేజర్లు, ఉన్నతాధికారులతో ఎండి కల్పనా కుమారి సంస్థ కార్యకలాపాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాఫీ, అటవీ మరియు వ్యవసాయ ఉత్పత్తు ల(ఎంఎఫ్ పి/ఏపీ)ల కొనుగోలు అమ్మకాలపై 2025 26 సంవత్సరానికి గాను అధికారులతో ఏండి చర్చించారు. గత సంవత్సరంలో కొనుగోలు చేసిన ఉత్పత్తుల అమ్మకాలు మరియు





ఈ సంవత్సరం ఇప్పటివరకు సాధ్నిచిన ప్రగతిపై డివిజనల్ మేనేజర్లు, సొసైటీ మేనేజర్లు సమావేశంలో వివరించారు. 2025-26 సంవత్స రానికి సంబంధించిన నవంబర్ నెల వరకు సాధించిన ప్రగతి వివరాలు ఎండి కల్పనాకుమారి విడుదల చేసారు. మొత్తం వార్షిక లక్ష్యం రూ. 62,016.02 లక్షలు ఉండగా, నవంబర్ వరకు సమాఖ్య సాధించిన మొత్తం రూ.24,048.59 లక్షలు. గత సంవత్సరం ఇదే కాలంలో సాదించిన రూ.23,478.86 లక్షలతో పోలిస్తే 102 పురోగతి సాధించినట్టు ఎండి కల్పనా కుమారి పేర్కొన్నారు. మిగిలిన రూ.37,967.43 లక్షల లక్ష్యాన్ని కుడా తప్పకుండా సాధించాలని జిసిసి అధికారులకు మేనేజర్లను ఎండి సూచించారు. 2025-26 సంవత్సరానికి 1175 టన్నులుగా కాఫీ కొనుగోలు లక్ష్యాలను సాధించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. కాఫీ కొనుగోలు ధరలను ధరలు అరెబికా పార్చ్ మెంట్ రకానికి రూ.450/ కిలో కు, అరెబికా చెర్రీ రకానికి రూ. 270/ కిలో కు మరియు రోబస్టా చెర్రీ కాఫీ రకానికి రూ.170/ కిలో కు చొప్పున నిర్ణయించడం జరిగినదని జీసిసి ఎండి కల్పనాకుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో జి.సి.సి. డివిజనల్ మేనేజర్లు, సొసైటీ మేనేజర్లు, సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎటపాక తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల తనిఖీ

**ఎటపాక: నవంబర్ 22, ప్రభాతవార్త**



స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో శనివారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ మానవ హక్కులు నేర నిరోధక సంస్థ రాష్ట్ర సమన్వయ కర్త గంగాధర కిశోర్ కుమార్ రికార్డులు తనిఖీ చేశారు అని పత్రిక ప్రకటన లో తెలిపారు. గత ఏడాది ఎట పాక మండలంలోని లక్ష్మీదేవి పేట రెవెన్యూ గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూముల వివరాల కొరకు సహ చట్టం కింద దరఖాస్తు చేసినా ఎటువంటి సమాధానం రాకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ కు రెండవ అప్పీలు చేశారు. దీనిపై రాష్ట్ర సమాచార కమిషన్ నోటీసులు జారీ చేయడంతో ప్రస్తుతం విధుల్లో ఉన్న ఎమ్మార్వో కొప్పిశెట్టి శ్రీనివాస రావు దరఖాస్తు దారుణ్ణి రికార్డుల తనిఖీ కోసం ఆహ్వానించాడు. ఇందులో భాగంగా ఎటపాక మండలం లక్ష్మీదేవి పేట రెవెన్యూ గ్రామానికి సంబంధించిన కేవలం ఆరు రికార్డులు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్ర విభజన అనంతరం ఇవి మాత్రమే తమ కార్యాలయానికి ఇచ్చినట్లు ఎమ్మార్వో తెలిపారు. దరఖాస్తులో కోరిన సర్టిఫికెట్లు, గతంలో పని చేసిన ఎమ్మార్వో తడికపల్లి పృథ్వీ టూర్ డైరీ వివరాలు కార్యాలయంలో లభించలేదని, సమాచార హక్కు దరఖాస్తుకు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత మండల రెవెన్యూ అధికారి తడికపల్లి పృథ్వీ పై చట్టపరమైన చర్యల కోసం కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు దరఖాస్తుదారుడు తెలిపారు.

## విచారణ నివేదిక ఉన్నతాధికారుకు అందిస్తా..!

**- అత్యవసరవేళల్లో సరుకులు ఇచ్చి పుచ్చుకునే వెసులుబాటు ఉంది: జిసిడివో ఎం. కవిత**

**కొయ్యూరు నవంబర్ 22 ప్రభాతవార్త**



కేజీబీవీ నుండి నిత్యవసర సరుకులు అక్రమ తరలింపు జరుగుతుందన్న ఆరోపణలపై శనివారం కేజీబీవీ విచ్చేసి విచారణ నిర్వహించిన జిసిడిఓ ఎం. కవిత మాట్లాడుతూ విచారణ నివేదికను సంబంధిత ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ శుక్రవారం సాయంత్రం కేజీబీవీ నుండి కొన్ని నిత్యవసర సరుకులు అక్రమ తరలింపునకు గురవుతున్నాయంటూ, తాము రెడ్ హ్యాండెడ్ గా



పట్టుకున్నామంటూ గ్రామానికి చెందిన పోకిరి చిన్నారావు, దిబ్బ సతీష్ తదితరులు ఆరోపించడంతో శనివారం ఉదయం జిసిడిఓ ఎం.కవిత కేజీబీవీకి విచ్చేసి సాయంత్రం వరకు విచారణ కొనసాగించారు. ఫిర్యాదుదారులు, ప్రత్యేక అధికారిణి పరిమళ, విద్యార్థులు, సిబ్బందిని వేరువేరుగా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసర వేళల్లో నిత్యవసర సరుకులు స్థానిక వ్యాపారుల నుండి తెచ్చుకొని, వంవండరు సప్లై చేసిన వెండరు సప్లై చేసిన వెంటనే, ఆ సరుకులను తిరిగి వ్యాపారులకు ముట్టజెప్పే వెసులుబాటు ఉందని స్పష్టం చేశారు. ఈ విచారణలో ఫిర్యాదుదారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీప్రాంత పీఎస్సీల్లో మెంటినేన్స్ నిధులు విడుదల చేయాలి

**- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్**

**హుకుంపేట, నవంబరు 22,ప్రభాతవార్త**




గిరిజన ప్రాంతంలో (పి,హెచ్,సి)లో అభివృద్ధి కి నిధులు విడుదల చేయలని గిరిజనసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర కోరారు.శనివారం హుకుంపేట పిహెచ్ సి సందర్శించిన పుడు పీహెచ్ ఇళ్లలో మందులు కొరత ఉన్నట్టు స్పష్టంగా అర్థమైందన్నారు. పాడేరు ఏజెన్సీలో 35( పి హెచ్ సి) లో అభివృద్ధికి హాస్పిటల్ మెయింటెనెన్స్ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వాటా70 మరియు 30 శాతం నిధులు విడుదల చేస్తుంది ఏడాదికి ఒక (పి హెచ్ సి)కి 1,70,000 రూపాయల మంజూరు చేసి హాస్పిటల్ అభివృద్ధికి నిధులు ఖర్చు చేసేవారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హాస్పిటల్ అభివృద్ధి నిధులు నిలిచిపోయిందని ఆరోపించారు. తక్షణమే హాస్పిటల్ అభివృద్ధి నిధులు విడుదల చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు విస్తృత పరసాలని డిమాండ్ చేశారు. పాడేరు ఏజెన్సీలో 35 లో అందుబాటులో ఉండాల్సిన 18 అంబులెన్స్ మరమ్మత్తులకు గురై అంబులెన్స్ అందుబాటులో లేక రోగులకు హాస్పిటల్ కి తరలించడంకూడా ఇబ్బందులు పడుతున్నారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే అంబులెన్స్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసి ఆదివాసీ రోగులకుఅందుబాటులో ఉంచాలని కోరారు. గతంలో సినీ నటుడు సోనూసూద్ పాడేరు ఏజెన్సీలో 9 అంబులెన్స్ కూడా విరాళాలుగా అందించారు అవి కూడా ( పిహెచ్ సి) లకు కేటాయించి రోగులకు వినియోగించాలని పేర్కొన్నారు. పాడేరు మెడికల్ కాలేజీలో ప్రభుత్వ వైఫల్యం వలన 2025,2026 సంవత్సరములో 50 ఎంబిబిఎస్ సీట్లు కోల్పోయిందని తిరిగి సీట్లు పొందుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఆదివాసీ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకుని రావడంలో నిధులు మంజూరు మెడికల్ కాలేజీలో సీట్లు తీసుకుని రావడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందారని ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటు చెయ్యడంలో ఉన్న ఉచ్ఛాహం పాడేరు మెడికల్ కాలేజీ సీట్లు , పిహెచ్ సిల లో నిధులు అంబులెన్స్ సమకుర్చడంలో ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.చిన్నం నాయుడు హుకుంపేట మండల ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణరావు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లల అవసరాలపై వివిధ శాఖల సిబ్బందితో సమన్వయ సమావేశం

**- జిల్లా లేప్రసి ఎయిడ్స్ మరియు టీబి అధికారి, డా. ఎం. కిరణ్‌కుమార్**

**పాడేరు, నవంబర్ 22, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు పి.యం.ఆర్.సి కార్యాలయం సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లల అవసరాల పై వివిధ శాఖల సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించినట్టు జిల్లా లేప్రసి ఎయిడ్స్ మరియు టీబి అధికారి, డా. ఎం. కిరణ్ కుమార్ శనివారం పేర్కొన్నారు. జిల్లా లేప్రసి ఎయిడ్స్ మరియు టీబి అధికారి డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లలు మరియు వారి కుటుంభ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు మరియు విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖవారితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసామన్నారు. హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లలు అవసారాలు మరియు ఎదుర్కొటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారాలను లక్ష్యంతో హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లలతో పలు జాగ్రత్తలు తెలిపారు. ప్రభావిత రోగులు తీసుకుంటున్న జాగ్రత్తలు, చర్యలను డాక్టర్ అడిగి తెలుసుకున్నారు. హెచ్.ఐ.వి. ప్రభావిత పిల్లలు ఏ.ఆర్.టి మందులను సక్రమంగా తీసుకుంటూ, పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్యం మేరుగుపరుచుకోవచ్చని ఆయన అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న మండలాల్లో హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న మరియు హెచ్.ఐ.వి. ప్రభావితమైన 14 నుండి 25 సంవత్సరాల వయస్సు గల పిల్లలతో సమస్యలు, అవసరాలు గుర్తింపు పరిష్కారానికి అవసరమైన చర్యల గురించి జిల్లా స్థాయి హెచ్.ఐ.వి./ఎయిడ్స్ ఎస్.వి.డి.ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు నెట్ వర్క్ సిబ్బంది కూడా భాగస్వామ్యం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించేల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి హెచ్.ఐ.వి./ఎయిడ్స్ కార్యక్రమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమనలో జిల్లా లేప్రసీ, ఎయిడ్స్ మరియు టి.బి. అధికారి, డా. కిరణ్ కుమార్, విద్యా శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డా. బాలకృష్ణ, ప్రాథమిక విద్యా అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్, ఉన్నత విద్యా నోడల్ ఆఫీసర్ గౌరీ శంకర, జిల్లా డిప్యూటి డెమో పి. సింహాచలం, జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, పాడేరు ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ శారద దేవి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కె. రామచందర్, డి.ఎం.డి.ఒ.ఎస్ చిరంజీవి, హెచ్.ఐ.వి./ఎయిడ్స్ ఎస్.వి.డి.ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్‌పై ప్రజల్లో విద్యుత్ శాఖ అవగాహన

**- పాడేరులో ర్యాలీ**

**పాడేరు,నవంబర్22, ప్రభాతవార్త**



సోలార్ విద్యుత్ ద్వారా పర్యావరణాన్ని కాపాడుదామని ప్రతి ఒక్కరు రాయితీతో ఇంటిపై సోలార్ రూప్ నిర్మించుకోవాలని కోరుతూ పాడేరు పట్టణంలో విద్యుత శాఖ అధికారులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాడేరు సెక్షన్ ఆఫీస్ నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి మీదగా బజార్,ఎంపీడీఓ కార్యాలయం వరకు విద్యుత్ శాఖ అల్లూరి జిల్లా ఎస్ ఈ జి ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ర్యాలీలో ఈఈ పీ.వేణు గోపాల్ ఏఓ శ్యామలరావు,ఎల్. చినబాబు పాత్రుడు,ఈ ఈ టి ఎం. వెంకట రమణ పాడేరు ఏఇ , ఏం.వి.రమణ,జి. మాడుగుల ఏఇ సి హెచ్ త్రిమూర్తులు లైన్ ఇన్స్పెక్టర్ జే. అప్పలరాజు లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మేన్ లు సి హెచ్ కొండలరావు,డి.. శ్రీనివాసరావు,పీ.. సంజీవరావు, పీ. సోమేశ్వరరావు,పీ. సింహాచలం విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/23/2025 12:14 AM Page 1



## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సమాయత్తం కావాలి

**- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**

**నర్సీపట్నం,నవంబర్ 22,ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సమాయత్తం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం మండలంలోని ముఖ్య నాయకులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బాధ్యతల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరు జనసైనికులు పొత్తు ధర్మాన్ని పాటించాలని చెప్పారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తెలియజేయాలన్నారు. అలాగే జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కలిషి చేయాలని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించి పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని, పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాయకులు పైల వెంకటరమణ, మంగల భాస్కరరావు, పోలుపర్తి శ్రీనివాస్, బొడ్డు శేఖర్, రమణ, పర్ల లింగాలు, పొన్నం పోతురాజు, రెడ్డి నాయుడు, వర్రె నరసింహ, శివలంక సత్యనారాయణ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

**నర్సీపట్నం,నవంబర్ 22,ప్రభాతవార్త**




కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ల అమలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని నర్సీపట్నం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నర్సీపట్నం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిపై చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని మరోసారి తేటతెల్లమైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం 4 లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు. బీహార్ ఎన్నికల అనంతరం నోటిపై చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం కుట్టిలత్వాన్ని బయట పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ రద్దుకు భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఈరెల్లి చిరంజీవి, మున్సిపల్ యూనియన్ నాయకులు రమణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నర్సీపట్నం,నవంబర్ 22,ప్రభాతవార్త**



నర్సీపట్నం మండల వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. పూర్వపు అధ్యక్షులు చిన్నంనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షులుగా డీవీ.లక్ష్మీ, ఉపాధ్యక్షులుగా భూపతిదేవ్, కార్యదర్శిగా శివభాస్కర్, సహాయ కార్యదర్శిగా మోహన్ దుర్గా, కోశాధికారిగా సన్యాసి సాహెబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ తహశీల్దార్ రామారావును కలిసి కార్యవర్గ వివరాలను తెలియజేశారు. ఈ ఎన్నికలో మండల వీఆర్వోలు పాల్గొన్నారు.

## మీగడ సత్యనారాయణ మూర్తిని పరామర్శించిన రవణం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



చిరంజీవి ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర నాయకులు మీగడ సత్యనారాయణ మూర్తిని జాతీయ మెగా ఫ్యామిలీ అధ్యక్షులు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు రవణం స్వామి నాయుడు శనివారం పరామర్శించారు. ఇటీవల సత్యనారాయణమూర్తి కాలుకి గాయమైన విషయం తెలిసినదే.! ఇంటి వద్ద చికిత్స పొందుతున్న మూర్తి విషయాన్ని తెలుసుకున్న రమణ స్వామి నాయుడు హైదరాబాదు నుంచి నేరుగా నక్కపల్లి లో ఉంటున్న మూర్తి ఇంటికి చేరుకొని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు చిరంజీవి ఫ్యాన్స్ అభిమానులు లంక శ్రీనివాసరావు, రాజా రమేష్ ,కర్రి వెంకట సత్యనారాయణ, మేడేటి శంకర్, పాము గణేశ్వరరావు, తూము కామేశ్వరరావు ,పెద్దిరెడ్డి రమేష్, అల్లాడపందు తదితరులు ఉన్నారు.

## టీచర్ జోష్నా భాయ్ మృతిపట్ల హోంమంత్రి అనిత సంతాపం.!

**నక్కపల్లి /పాయకరావుపేట ప్రభాతవార్త**





అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రాజానగరం పాఠశాలలో జరిగిన దురదృష్టకర ప్రమాదంలో మృతి చెందిన టీచర్ జోష్నా భాయ్ పార్థివ దేహానికి,తునిలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పూలమాలలు అర్పించి నివాళులు తెలిపారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ఇది అత్యంత బాధాకరమైన సంఘటన అని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు స్పందించారని, స్థానిక నాయకులు జోష్నా భాయ్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రాణాలు నిలువలేదని తెలిపారు. జోష్నా భాయ్ చాలా మంచి టీచర్ అని, ఆమెను కోల్పోవడం గ్రామస్తులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని మంత్రి అన్నారు. టీచర్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వానిదే అని వెల్లడించారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కష్ట సమయంలో కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆమె కోరారు. జోష్నా భాయ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన మంత్రి, ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు.

## అప్పలరాజు పుట్టినరోజు వేడుకల్లో "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పురం దాసు అప్పలరాజు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ,పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏ గోవిందరావు, పాము గణేశ్వరరావు తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## జర్నలిస్టులు మీడియా పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోండి

**- సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్**

**అనకాపల్లి ( కలెక్టరేట్), నవంబర్ 22, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో విశాఖపట్నం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరం ప్రత్యేకంగా పాల్గొని 2026-27 మీడియా అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియపై సమగ్రంగా వివరించారు. అక్రిడిటేషన్ దరఖాస్తుల అప్లోడ్‌లో ఎదురవుతున్న సమస్యలు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం, యూనియన్లు-సంఘాలతో సమన్వయం చేసే అంశాలు, అవసరమైన పత్రాలు వంటి కీలక విషయాలపై సూచనలు, మార్గదర్శకాలు అందించారు. జర్నలిస్టులందరూ వ్యక్తిగతంగా పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకొని తమ యొక్క వివరాలను, సంస్థ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారుఈ సమావేశంలో వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొని తమ సందేహాలను నివేదించగా, సంయుక్త సంచాలకులు వాటికి స్పందించి పరిష్కార మార్గాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచారం కార్యాలయం నుండి చేకూరి బాలాజీ, అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, పిఆర్వో శణ్ముఖరావు, అలాగే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో పనిదినాలు కావాలంటే ఈకేవైసి నమోదు తప్పనిసరి

**గొలుగొండ నవంబర్ 22, ప్రభాతవార్త**




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పని దినాలు పొందాలంటే ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఉపాధిహామీ గ్రామ సభలో స్పష్టం చేశారు. సోషల్ ఆడిట్ మండలంలో 27 గ్రామ పంచాయతీల్లో జరుగుతుందని తెలిపారు. మండలంలో 27 గ్రామపంచాయతీలో శనివారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభల్లో పాల్గొని ఉపాధి హామీలో ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రధాన పంచాయతీల్లో జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. లేని పక్షంలో ఉపాధి హామీలో పాల్గొనే అవకాశం కోల్పోతారని తెలిపారు. కార్యక్రమంలో గొలుగొండ సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ పంచాయతీలో జాబ్ కార్డు కలిగి ఉన్న ఉపాధి హామీ కూలీలు పని దినాలు సద్వినియోగం చేసుకొని 100 రోజు పనిదినాలు పూర్తి చేయాలి అన్నారు. సోషల్ ఆడిట్ ప్రారంభమవుతుందని ఇప్పటివరకు నిర్వహించిన పనులను సక్రమంగా ఆడిట్లో తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు టీవీ రమణ, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, జాజుల రమణ, జాబ్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో ప్రభుత్వం కళ్ళు తెరవాలి: పార్టీ పరిశీలకులు పైలా

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ ఆర్ సీపీ ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద శనివారం పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాసరావు సారధ్యంలో ప్రారంభించారు. ముందుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు శీరం నర్సింహా మూర్తి సంతకాలు చేసి ఈ కార్యక్రమం పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద వాడికి వైద్యం విద్యా ఉచితంగా అందించేందుకు జగన్ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజ్ లి నిర్మిస్తే కూటం ప్రభుత్వం ప్రవేట్ చేసిందన్నారు. పేద వాడికి వైద్య దూరం చేసిందనర్. దీన్ని నిరసిస్తూ ప్రతి పక్షం పార్టీ కోటి సంతకాల కార్యక్రమం మొదలు పెట్టిందన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని అందరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రభుత్వ కుట్రలు తెలియజెస్తామన్నారు.కోటి సంతకాలు రాష్ట్రపతి కి అందజేయడం తో పాటు న్యాయ పోరాటం చేస్తామన్నారు. రామకృష్ణ శ్రీనివాసరావును ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ ,పార్టీ నాయకులు ఎలమంచిలి తాతబాబు ,గొర్ల బాబురావు, గొర్ల గోవిందు, తల్లా భార్గవ్ ,గంట తిరుపతిరావు, సురకాసుల గోవిందు ,గొర్ల నరసింహమూర్తి ,ఎరుపల్లి నగేష్, గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు ,బచ్చల రాజు, వంకా కృష్ణ ,గొర్ల నాగ అప్పలరాజు, ముద్ద శ్రీను ,ఎరుపల్లి ముసలయ్య కొవిరి కొండబాబు, రమణ లతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## హోరాహోరీగా తలపడ్డ హాకీ జట్లు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి హాకీ గ్రౌండ్లో శనివారం ఉదయం 69వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాలో స్కూల్ గేమ్స్ అండర్ 19 హాకీ పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు హోరాహోరీగా తలపడ్డారు. బాలురు విభాగం లో కడప ప్రకాశం తలపడగా కడప 70తో విజయం, గుంటూరు విజయనగరం తలపడగా గుంటూరు 41 తో విజయం, నెల్లూరు కృష్ణ తలపడగా 130 తో నెల్లూరు విజయం, శ్రీకాకుళం ఈస్ట్ గోదావరి తలపడగా వీ5 తో ఈస్ట్ గోదావరి విజయం, అనంతపురం గుంటూరు తలపడగా 20 తో అనంతపురం విజయం, వెస్ట్ గోదావరి చిత్తూరు తలపడగా వీ9 చిత్తూరు విజయం , విశాఖపట్నం కృష్ణ తలపడగా 70 తో విశాఖపట్నం విజయం..బాలురు విభాగం లో కడప ప్రకాశం తలపడగా కడప 70తో విజయం, గుంటూరు విజయనగరం తలపడగా గుంటూరు 41 తో విజయం, నెల్లూరు కృష్ణ తలపడగా 13 0 తో నెల్లూరు విజయం , శ్రీకాకుళం ఈస్ట్ గోదావరి తలపడగా వీ5 తో ఈస్ట్ గోదావరి విజయం, అనంతపురం గుంటూరు తలపడగా 20 తో అనంతపురం విజయం , వెస్ట్ గోదావరి చిత్తూరు తలపడగా వీ9 చిత్తూరు విజయం , విశాఖపట్నం కృష్ణ తలపడగా 70 తో విశాఖపట్నం విజయం..బాలికల విభాగం లో ప్రకాశం విజయనగరం తలపడగా 20 తో ప్రకాశం విజయం, నెల్లూరు కడప తలపడగా 06 తో కడప విజయం, వెస్ట్ గోదావరివిశాఖపట్నం తలపడగా 04 తో విశాఖపట్నం విజయం, ఈస్ట్ గోదావరి ప్రకాశం ఆట ముగిసే సమయానికి ఈస్ట్ గోదావరి 70 తో ఈస్ట్ గోదావరి ముందంజ లో ఉందని నిర్వాహకులు తెలిపారు.

## చోడవరంలో అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ల అరెస్టు 250 కిలోలు గంజాయి స్వాధీనం: డిఎస్పి శ్రావణి

**చోడవరం, నవంబర్ 22, ప్రభాతవార్త**



గంజాయి అక్రమ రవాణా చేస్తూ రాజస్థాన్ కు చెందిన ఇద్దరు అంతర్జాతీయ గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 246 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు అనకాపల్లి డిఎస్పి శ్రావణి తెలిపారు. శనివారం చోడవరం పోలీస్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ గంజాయి స్మగ్లర్ రేష్ డ్రైవింగ్ కారణంగా ఇద్దరు కి గాయాలు అయ్యాయని చెప్పారు.ఈనెల 21న సాయంత్రం చోడవరం మండలం, హోండా షోరూమ్ వద్ద పోలీసులు సమక్షంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, వడ్డాది వైపు నుండి హోండా సిటీ కారు లో సాధారణ పౌరులను గుద్దుకుంటూ పోలీస్ వారిని చంపి తప్పించు కోవాలి అనే ఉద్దేశంతో రాజస్తాన్ కి చెందిన ఇద్దరు యువకులు 240 కిలోగ్రాముల గంజాయిని చోడవరం మీదగా రాజస్తాన్ తీసుకుపోవుటకు చోడవరం చేరుకొని భీబత్సం సృష్టించారని వివరించారు. ఇద్దరు సాధారణ పౌరులును ఢీకొట్టి తప్పిచుకొనే ప్రయత్నం లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్థంభానికి ఢీకొని కారు ఆగిందిని చెప్పారు.అరెస్టు చేసిన నిందితులు రాజస్థాన్ కు చెందిన దినేష్ చౌదరి(27) భర్వాలాల్ చౌదరి(24)గా తెలిపారు.

## వీరమరణం పొందిన హిడ్మా హీరో భారత్ ఆదివాసీపార్టీ నేతల స్పష్టం

**కొయ్యూరు నవంబర్ 22 ప్రభాతవార్త**



వీరమరణం పొంది హిడ్మా హీరో అయ్యాడని ఆదివాసీయైన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మడావి హిడ్మాని ఉద్దేశించి భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అభిప్రాయపడ్డారు. మారేడుమిల్లి ఎదురు కాల్పుల్లో చనిపోయాడని పోలీసులు ప్రకటించగా,పట్టుకుని చంపారని మావోయిస్టు సానుభూతి పరులు,ప్రజాసంఘాలు,రాజకీయపార్టీలు అంటున్న సమయంలో రాజబాబు మాట్లాడుతూ చంపినా లేదా చంపబడ్డా హిడ్మా హీరో అయ్యాడని,ఇప్పుడు కాకపోతే తర్వాత అయినా చంపబడతాడని అయితే లొంగిపోవడానికి వస్తే చంపేసారని ఒక వాదన వినిపిస్తుందని, లొంగి పోవడానికి వచ్చే అగ్రవర్ణాల మల్లోజుల వేణుగోపాల్ ని, తక్కళ్లపల్లి వాసుదేవరావులను రాజ్యం ఒకలాగా ట్రీట్ చేసిందని,అదే గోండ్ ఆదివాసీ అయినా హిడ్మా ని మరోరకంగా ట్రీట్ చేసిందని,హిడ్మా లొంగిపోయి బ్రతుకుంటే దండకారణ్యంలో భవిష్యత్ లో జరిగే మైనింగ్ తవ్వకాలకు ఎదురు తిరుగుతాడని కూడా రాజ్యం ఆలోచించిదని,అందుకే చంపబడ్డాడని,దేశంలో మొట్టమొదటి మావోయిస్టు ఎన్ కౌంటర్ దారగెడ్డలో అయ్యిందని, దేశంలో మావోయిస్టుల చేత ఐఏఎస్ అధికారుల కిడ్నాప్ గుర్తేడులో అయ్యిందని,హిడ్మా చంపబడ్డా ప్రదేశం కూడా అదే ప్రాంతం కావడం విశేషమన్నారు. గోండ్ వీరుడు హిడ్మా అని,ఆదివాసీలను చంపడం కాదు ఆదివాసీల సమస్యలను చంపితే ఈ దేశం అభివృద్ధి చెందుతుంది కానీ సమస్యలు లేవనెత్తిన వాడిని చంపితే సమస్య ఝటిలమోతుందని, దళితుడైనా తిప్పిరి తిరుపతి (దేవ్ జీ)ని మావోయిస్టు చీఫ్ చెయ్యడంతో బయటకు వచ్చిన అగ్రవర్ణాల మల్లోజుల వేణుగోపాల్,తక్కినపల్లి వాసుదేవరావులకు రాజ్యం ఇచ్చిన ట్రీట్ మెంట్ ,గోండ్ ఆదివాసీ అయినా హిడ్మాకు ఇచ్చిన ట్రీట్ మెంట్ చూస్తే అంబేద్కర్ అన్నట్లు ఈ దేశంలో కులం నిచ్చెన మెట్లులాగ ఉందని,రాజ్యాంగంకు బదులుగా.మనుధర్మ శాస్త్రం నడుస్తుందని,మాజీ ఐపిఎస్ జెడీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ హిడ్మా ఎంతోమందిని చంపాడని అన్నారు,అదే మావోయిస్టు తక్కళ్లపల్లి వాసుదేవరావు ఆలియాస్ ఆశన్న ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్రను చంపారు కదా,మధ్యభారతంలో ఆరు నెలల ఆదివాసీ పసిపాప మంగ్లీ కూడా మావోయిస్టులాగా రాజ్యం చూపడం దురదృష్టకరమని,దేశంలో రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజవర్గం ఇన్చార్జి మద్దేటి అంజిరెడ్డి, రంపచోడవరం మండల అధ్యక్షులు పండా కృష్ణమూర్తి, వై రామవరం మండల అధ్యక్షులు కురసం సత్యనారాయణ దొర,మారేడుమిల్లి మండల అధ్యక్షులు బలిజే చిన్నారెడ్డి, గంగవరం మండల అధ్యక్షులు కుంజం తమ్మన్న దొర, రంపచోడవరం నియోజవర్గం యూత్ లీడర్ నక్కెల శ్రీనివాస్ రావు, ఆదివాసి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కత్రం రామదాసు దొర, మడకం వెంకన్నదొర తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూ జఆదర్శ వివాహం

**- యువ ఐఏఎస్ అధికారుల నిరాడంబరమే వివాహం ఆదర్శం**

**పాడేరు,నవంబర్22, ప్రభాతవార్త**



పెళ్ళంటే నూరేళ్ళ పంట..ఆ పెళ్లిని ఎవరి ఆర్థిక స్తోమత బట్టి జరుపుకుంటూ ఉంటారు..మధ్యతరగతి చెందిన వారు సామాన్యంగా..ఆర్థిక స్తోమత ఉన్న వారు వారి స్తాయి కి తగ్గట్టు అంగరంగ వైభవంగా... కొంతమంది అయితే ఆకాశమే హద్దుగా పెళ్ళిళ్ళు జరుపు కోవడం చూస్తూ ఉన్నాం.కొంతమంది అయితే నిశ్చితార్థాన్ని కూడా పెళ్ళిగా ఎంతో ఆర్భాటంగా జరుపుకుంటారు..ఇక సినిమా హీరోలైతే అంగరంగ వైభవంగా పెళ్ళిళ్ళు జరుపుకోవడం చూస్తున్నాం. దేశంలో ఐఏఎస్ లు, ఐపీఎస్లు ఇలా ఉన్నత పదవుల్లో ఉన్న యువ అధికారులు అట్టహాసంగా పెళ్లిళ్లు జరుపుకోవడం చూస్తున్నాం. అయితే యువ ఐఏఎస్ నిరాడంబరంగా ముందుగా విశాఖపట్నం కైలాస గిరి వద్ద ఉన్న శివాలయంలో దండు మార్చుకుని పెళ్ళిచేసుకుని అక్కడ నుంచి నేరుగా వన్ టౌన్ సూపర్ బజార్ ఆవరణలో ఉన్న జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోకి దండలతో వెళ్లగా అక్కడ డిఐజీ బాలకృష్ణ దగ్గర ఉండి రిజిస్టర్ మ్యారేజ్ వ్యవహారాన్ని దగ్గరుండి జరిపించారు.ఎవరు ఆదర్శయువ ఐఏఎస్ లు ఏమిటా పెళ్ళి కథ వ్యవహారం ఈ విధంగా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా ఐఏఎస్ తిరుమణి శ్రీ పూజ సెప్టెంబర్ 8 వ తేదీన పీఓ గా బాధ్యతలు చేపట్టారు.ఈమె స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం దొంగపండి గ్రామానికి చెందిన శ్రీపూజ కర్ణాటకలో బిటెక్ చేసారు. ఐఏఎస్ పై అశక్తితో సివిల్స్ తొలిప్రయట్నంగా పరీక్షలు రాయగా విఫలం చెంది రెండవ ప్రయత్నంలో ఆలిండియా 62 ర్యాంక్ సాధించారు.పాడేరు ఐటిడిఎ పిఓ గా బాధ్యతలు చేపట్టిన యువ ఐఏఎస్ అధికారి శ్రీపూజ పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారు.ఈ నేపథ్యంలో యువ ఐఏఎస్ పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ మరో యువ ఐఏఎస్ అధికారి మేఘాలయ లో జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆదిత్య వర్మ తో ఇరుకుంటుంబాల పెద్దలు అంగీకరించి కుదిర్చిన పెళ్లిని పీఓ శ్రీపూజ ఎంతో సింపుల్ గా అందరూ ఆశ్చర్యపోయేలా నిరాడరంభరంగా విశాఖలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకోవడం అల్లూరి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.యువ ఐ ఏ ఎస్ ల వివాహం రెండు కుటుంబాలు మరియు ఆత్మీయుల సమక్షంలో, పూర్తిగా నిరాడంబరంగా వివాహం చేసుకన్నారు. ఆర్భాటాలు కాదు.. ప్రేమ, పరస్పర గౌరవం, ఆర్థిక భారం లేని నూతన జీవితంనే అసలు శోభ అని చూపించిన ఈ యువ ఐఏఎస్ జంటకు హృదయపూర్వక శుభాభినందనలు ప్రతి ఒక్కరు తెలియజేస్తున్నారు.

## మావోయిస్టులు బంద్‌తో బస్సులు నిలుపుదల

**రాజవొమ్మంగి, నవంబరు 22, ప్రభాతవార్త**



మావోయిస్టులు బంద్ నేపథ్యంలో ఆదివారం ఏలేశ్వరం డిపో నుండి బస్సు సర్వీసులు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలకు నిలుపుదల చేసినట్లు ఏలేశ్వరం డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. సోమవారం సాయంత్రం అరుగంటలు వరకూ మాత్రమే బస్సు సర్వీసులు ఉంటాయని అన్నారు.

## మానవత్వం చాటుకున్న మోతుగూడెం పోలీస్ ఎస్సై సాదిక్

**మోతుగూడెం, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా చింతూరు మండలం మోతుగూడ్నె గ్రామంలో నక్సలైట్స్ బంద్ సందర్భంగా బస్ లు లేకా మంగంపాడు కీ చెందిన గిరిజన కుటుంబం మోతుగూడెం లో ఉండిపోయింది. నెలలు పిల్లలు ఉన్న కుటుంబం కీ మోతుగూడెం ఎస్సై సాధిక్ దుప్పట్లు పంచి చిన్నపిల్ల కీ పాలు ఆ కుటుంబానికీ ఆహారం అందించారు.

## డిసెంబర్ 13 జాతీయ లోక్ అదాలత్

**చోడవరం, నవంబర్ 22, ప్రభాతవార్త**



డిసెంబర్ 13న చోడవరం కోర్టుల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు చోడవరం నైన్త్ అదనపు జిల్లా జడ్జి ఎం హరి నారాయణ చెప్పారు. శనివారం ఆయన చోడవరం కోర్టు పరిధిలో గల పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీలైనంతవరకు ఈ లోకదాలతో ఎక్కువ కేసులు రాజీ పడేవిధంగా కృషిచేయలన్నారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు సందేహాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కారం గురించి చర్చించారు. కక్షి దారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కే గౌరీ శంకరరావు, జి స్వర్ణ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్, బి సూర్యకళ అదనపు సివిల్ జడ్జి జూనియర్ డివిజన్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమణమ్మ, ఏపీపి హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## గోడకు అమిర్చిన విద్యుత్ మీటర్లు తొలగింపు



వార్త ప్రభావం

రాజాం, నవంబర్ 22 ప్రభాతవార్త

రాజాం పట్టణంలో బొబ్బిలి రోడ్డులో పైడి తల్లి గుడి ఎదురుగా ఉన్న ఓ పాడుబడిన గోడకు విద్యుత్ మీటర్‌ను అమర్చిన విషయాన్ని వార్త దినపత్రికలో కథనం ప్రచురించగా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి అక్కడ నుండి మీటర్‌ను తొలగించారు. ఈ విధంగా గోడకు అమర్చిన విద్యుత్ మీటర్‌ను సకాలంలో తొలగించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మెళియాపుట్టి, నవంబర్ 22 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలో 21 రైతు సేవ కేంద్రాలకు గాను 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు అధ్యక్షులు సలానా మోహనరావు తెలిపారు. పీఏసీఎస్ 9 కేంద్రాలు, ఎఫ్‌పీఓఎస్ 4 కేంద్రాలు, డీసీఎంఎస్ 1, జీసీసీ 2. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు రూ.2,369లు ఉందని తెలిపారు. మద్దతు ధరతో పాటుగా గోనె సంచులు, హమాలీ చార్జీలు, రవాణా చార్జీలు కూడా ప్రభుత్వం రైతుకు చెల్లిస్తుందని తెలిపారు. పారదర్శకంగా రైతులు దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది రైతుల వద్ద ధాన్యాలు సేకరించి పరీక్షలు జరిపి తదనుగుణంగా ట్రాక్ షీట్స్ జనరేట్ చేసి మిల్లులకు పంపిస్తారని తెలిపారు. రైతులకు ధాన్యం డబ్బులు 24 నుంచి 48 గంటల్లో అకౌంటుకు జమ అవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.పాపారావు, మండల వ్యవసాయాధికారి దానకర్నుడు, సివిల్ సప్లై డీటీ కుమారి, మండల టిడిపి నాయకులు వెంకటరావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి దినకర్‌రావు, గౌడ్ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, తెలుగుదేశం మండల నాయకులు వసంతరావు, శ్రీనివాసరావు, పోలినాయుడు, సోమేశ్వర రావు, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద చిన్నారులకు ఆర్థిక సహాయం



కవిటి, నవంబర్ 22 ప్రభాతవార్త:

బి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయి నిరుపేదలైన చిన్నారులు చరణ్, అనన్యలకు నరసన్నపేటకు చెందిన శ్రీ ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.

## ఇంటర్ పరీక్షలలో జిల్లాకే వీరఘట్టం ఆదర్శంగా నిలవాలి..డిఐఈఓ నాగేశ్వరరావు



వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త

రానున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదర్శంగా నిలవాలని, ఇందుకు అధ్యాపకులు ప్రత్యేక దృష్టిని కనబరచాలని డిఐఈఓ వై.నాగేశ్వరరావు అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని, అలాగే సకాలంలో పాఠ్యాంశాలను పూర్తి చేసి రివిజన్ వైపు దృష్టి పెట్టేలా అధ్యాపకులకు సూచించడం జరిగిందని ఆయన అన్నారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం కొనసాగుతుందని, ఆ దిశలోనే తమ అధ్యాపకులు, విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదును ఇస్తున్నారని ఆయన చెబుతూ ఈ ఏడాది జిల్లాలో మంచి ఫలితాలను సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా తరగతుల గదులకు వెళ్లి విద్యా ర్థులు ఏ విధంగా విద్యనభ్యసిస్తున్నారో ఆయన స్వయంగా తెలుసుకున్నారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదులను ఆయన పరిశీలించారు. కళాశాల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయనతో పాటు ప్రిన్సిపాల్ డిజిఎస్‌వి త్రినాథ్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## భద్రాచలంకు కాలినడకన హనుమాన్ భక్తులు



సంతబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సంతబొమ్మాళి నుంచి ఐదుగురు హనుమాన్ భక్తులు కాలినడకన భద్రాచలంకు శనివారం బయలుదేరారు. హనుమాన్ దీక్ష తీసుకొని 25రోజులు పూర్తి చేసుకున్న సంతబొమ్మాళి గ్రామానికి చెందిన చాలపాకు నాగరాజు, కొన్న లింగరాజు, కొన్న మణి (బాల స్వామి), ఒడిస్సాకు చెందిన జగత్ మోహన్, అలాగే బృందావనంకు చెందిన అచ్చుతరావు స్వాములు ఉదయం స్థానిక పంచముఖంజనేయ ఆలయం సన్నిధి నుంచి గురు స్వామి రాజు జెండా ఊపి వీరి యాత్రను ప్రారంభించారు. ఈ స్వాములు సుమారు 600కిలోమీటర్లు 18రోజులు పాదయాత్ర చేసి డిసెంబర్ 12న భద్రావలం చేరుకొని స్వామి వారికి ఇరుముడులు సమర్పించుకోనున్నారని గురుస్వామి తెలిపారు.

## తూతూ మంత్రంగా జంగిల్ క్లియరెన్స్ పనులు...?



ఆమదాలవలస, నవంబర్ 22 (ప్రభాతవార్త)

ఆమదాలవలస మండలంలో జంగిల్ క్లియరెన్స్ పనులు తూతూ మంత్రంగా జరిగాయని ఆ పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ పనులను కాంట్రాక్ట్ దక్కించుకున్న వ్యక్తి పార్వతీశం పేట జంక్షన్ నుండి గాజుల కొల్లివలస జంక్షన్ వరకు ఇటీవల జరిగిన జంగిల్ క్లియరెన్స్ పనులు తూతూ మంత్రంగా మమ అనిపించుకున్నారని ఆ పరిసర ప్రాంత ప్రజలు బహిరంగముగా ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోడ్లను మలుపులు వద్ద ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చిన్న చిన్న మొక్కలను తొలగించాలని ప్రభుత్వం ప్రతి ఏటా తగినన్ని నిధులు మంజూరు చేస్తుంది. ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషి వల్ల నియోజకవర్గంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నారు. కానీ కొందరు కాంట్రాక్టర్ల తప్పిదాల వల్ల, అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి, నాయకులకు చెడ్డ పేరు వస్తుందని ఆ గ్రామ పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరం సుమారు రూ.4 లక్షల రూపాయలు ఈ జంగిల్ క్లియరెన్స్ పనులు ఒక్కరోజులోనే తూతూ మంత్రంగా చేపట్టి మమ అనిపించారని ప్రయాణకులు ఆరోపిస్తున్నారు. గత వైకాపాలో కూడా ఈ కాంట్రాక్టర్ పనులు దక్కించుకొని తూతూ మంత్రముగా పనులు చేపట్టి బిల్లులు పొందారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు, ఎమ్మెల్యే కూన రవికుమార్ వీటిపై దృష్టి సారించాలని పలువురు ప్రయాణికులతో పాటు, ఆ పరిసర ప్రాంత గ్రామ ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై ఆర్ అండ్ బి ఈ ఈ తిరుపతిరావు వద్ద ప్రస్తావించగా క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించి చర్యలు చేపడతానని తెలిపారు.


## ఉల్లాసంగా ఉత్సాహంగా సహపంక్తి భోజనం



సీతంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త

క్షణం తీరిక లేకుండా నిత్యం పని ఒత్తిడితో బిజీబిజీగా ఉన్న వివిధ శాఖలకు చెందిన అధికారులు శనివారం సీతంపేట ఐటిడిఏ హెచ్‌ఎన్‌టిసి ఫారంలో సహపంక్తి భోజనం జరుపుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. జిల్లాకు చెందిన వివిధ శాఖలకు చెందిన అధికారులు ఐటీడీఏ అధికారులు ఈ సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఉల్లాసంగా అధికారులు వివిధ క్రీడలు ఆడి ఉత్సాహ పరిచారు.

## శతశాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా పనిచేయాలి



పాతపట్నం, నవంబర్ 22 ప్రభాతవార్త:

రానున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ఇప్పటినుంచే ప్రణాళికలు తయారు చేసుకోవాలని, విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి వై.యశోద లక్ష్మి అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను శనివారం ఆమె సందర్శించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని, విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులందరూ ఇప్పటి నుంచే ప్రణాళికలు వేసుకోవాలని, వందరోజుల యాక్షన్ ప్లాన్ అనుగుణంగా చదువుకుంటే నూరు శాతం ఉత్తీర్ణత సాధించవచ్చు అని ఆమె తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని, హాస్టల్ గదులను, మరుగుదొడ్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.పద్మావతి మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన శారదాదేవి

సంతకవిటి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మండల ప్రత్యేక అధికారి శారదా దేవి శనివారం పరిశీలించారు నాణ్యమైన భోజనం వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని కోరారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందో లేదో తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించి పెట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.



కంచిలి మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుమ్మడి రామదాస్ కంచిలిలో ఉన్న రాజు గురుస్వామి సన్నిధానం స్వాములకు శబరి యాత్ర ఖర్చులకు గాను 4000 రూపాయలు తన వంతుగా అందజేశారు.
ప్రభాతవార్త-కంచిలి

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం



కోటబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త:

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతలు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు.

## 25న సంతబొమ్మాళి మండల సమావేశం



సంతబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ తెలిపారు. ఉదయం 10గంటల కు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి గౌరవ సభ్యులు మాత్రమే విధిగా హాజరు కావాలని అయన కోరారు. అలాగే మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీఓ సూచించారు. హాజరు కాకపోతే క్రమశిక్షణ చర్యలు కోసం ఉన్నతాధికారులకు సిఫార్స్ చేస్తామని ఆయన తెలిపారు.

## ఉపాధి ద్వారానే గ్రామాలు అభివృద్ధి



వీరఘట్టం, నవంబర్ 22 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం పనుల ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతున్నాయని, ఇందుకు అందరి సహకారం ఎంతో అవసరమని ఎంపీడీవో బి.వెంకటరమణ అన్నారు. శనివారం ఉపాధి హామీ పథకం ఏపీవో జి.సత్యంనాయుడు అధ్యక్షతన స్థానిక గ్రామ సచివాలయం ఆవరణలో జరిగిన గ్రామసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. గ్రామ సభల్లో కొత్తగా మంజూరైన జాబ్ కార్డులను అందజేయడంతో పాటు, జాబ్ కార్డులో ఏమైనా లోపాలు ఉంటే వాటిపై చర్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కొత్తగా జాబ్ కార్డులు కావాలనుకునేవారు దరఖాస్తుల అందజేయవచ్చునని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించడమే ఈ పథకం ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. అదేవిధంగా నూతనంగా గ్రామాలకు అవసరమయ్యే ఎటువంటి పనులను గుర్తించాలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరుగుతుందని, నూతనంగా చేపట్టబోయే పనుల ద్వారా గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ఉపాధి పథకంలో ఎవరికైనా ఎటువంటి సందేహాలు ఉంటే గ్రామ సభ ద్వారా నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో వై.గిరి, వీరఘట్టం పట్టణ టిడిపి అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ తూముల రమేష్, జంపు శేఖర్, చుక్కా శ్రీను, సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు మహా అన్న ప్రసాద వితరణ



ఆముదాలవలస, నవంబర్ 22 (ప్రభాతవార్త)

అయ్యప్ప స్వామి మాలధారణ దీక్ష స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. శనివారం ఆముదాలవలస పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు 13వ వార్డ్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్ (తంబి) గురుస్వామి దంపతులు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణతో పాటు రాత్రి భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అయ్యప్ప పాటలతో మారు మ్రోగింది. అయ్యప్ప పడిపూజతో పాటు అల్పాహారం వితరణ కార్యక్రమాన్ని ఆ దంపతులు చేపట్టారు. గురు స్వాములకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అయ్యప్ప భక్తులకు, శివ భక్తులకు, భవాని భక్తులకు, ఫలదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎడ్ల రమణయ్య గురుస్వామి, రామారావు గురుస్వామి, సూర్యారావు గురుస్వామి, తమ్మినేని చిరంజీవి నాగ్ స్వామి, సీల్లా మల్లికార్జునరావు స్వామి, ఆలయ కమిటీ నిర్వహణ సభ్యులు అన్నెపు సురేష్ స్వామి, అయ్యప్ప భక్తులు కెవి రమణమూర్తి స్వామి, గోండు రమణమూర్తి స్వామి, రేగాన సత్యనారాయణ స్వామి, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకలు



పాతపట్నం, నవంబర్ 22 ప్రభాతవార్త:

వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకలను శనివారం మండలంలోని లాభర ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి.భాస్కరరావు, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా భారతమాత చిత్రపటానికి, వందేమాతరం గేయం రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటాలకు జాతీయ నూలు పోగులు అలంకరించారు. భారతమాత చిత్రపటం, బంకించంద్ర ఛటర్జీ చిత్రపటం, జాతీయ జెండాలతో వందేమాతరం అంటూ వందేమాతరం గేయం పాడుతూ లాభర గ్రామ పురవీధులలో ఊరేగింపు చేశారు. వందేమాతరం గేయంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ట్రస్ట్ తరుపున జ్ఞాపికలు బహుకరించారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి అంపోలు దేవి శ్రీ ప్రసాద్‌కి రామరాజు అభినందన పురస్కారం మరియు నగదు పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని ప్రసిద్ధ బెంగాలీ కవి బంకించంద్ర ఛటర్జీ సంస్కృత భాషలో 1875 నవంబర్ 7వ తేదీన రచించారని, ఈ పాటను తన నవల ఆనందమఠంలో భాగంగా రాశారని, వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిందని, 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ జాతీయ గేయంగా స్వీకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పి.గణపతి, రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, కె.చంద్రశేఖరరావు, ఉపాధ్యాయులు జె.కైలాసరావు, ఎం.వెంకటరావు, పి.కన్నయ్య, పి.భాగ్యారావు, బి.దాదాజీ, పి.నారాయణరావు, వి.ఆనందరావు, టి.ప్రసాదరావు, టి.ఆదినారాయణ, ఎ.జగ్గులు, సిహెచ్ సింహాచలం, ఎస్.కామేశ్వరరావు, జి.సంజీవరావు, సిహెచ్ నీలకంఠం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తాం

### కొనుగోలు చేసిన 48 గంటలో రైతుల ఖాతాలో డబ్బులు జమ -వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త:

రైతు పండిరచిన చివరి ధాన్యంపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఆహ్మద్ ఖాన్‌తో కలిసి ఆయన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 6లక్షల 50వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం లక్ష్యంగా 406 ధాన్యపు కొనుగోలు కేంద్రాలు ద్వారా 264 రైస్ మిల్లులకు అందివ్వటం జరుగుతుందన్నారు. గత ఏడాది ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగటంతో ఇబ్బందులు పడ్డారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం 100శాతం ఈ క్రాఫ్ నమోదు జరిగిందని, డి పట్టా భూమలు, ఎండోమెంట్ భూములు కూడా విడిచి పెట్టకుండా నమోదు చేయటం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో కొత్త విధానం తీసుకువచ్చి అస్తవ్యస్తం చేసిందని, దీనిని ప్రస్తుతం సరిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం సివిల్ సప్లై కార్పోరేషన్‌కు రూ.50వేలు కోట్లు అప్పులు చేశారని, అయినప్పటికీ రైతులకు అనుకున్న సమయానికి నగదు చెల్లింపులు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో నగదు జమచేస్తామని చెప్పి నాలుగు గంటల్లో వేయటం జరుగుతుందని, ఇది ప్రథమంగా నరసన్నపేట మండలం కంబకాయ గ్రామ రైతు ఖాతాలో జమచేసి చూపించామని మంత్రి తెలిపారు. గతంలో రైతులు ఇచ్ఛాపురంలో ధాన్యం అమ్మితే వాటిని కోటబొమ్మాళి, నరసన్నపేట మిల్లులకు పంపించేవారని దీంతో రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారని ప్రస్తుతం రైతుకు నచ్చిన రైస్ మిల్లుకు వెళ్ళి ధాన్యం విక్రయించుకోవచ్చునన్నారు. అకాల వర్షాలు వల్ల రంగు మారిన, తడిచిన ధాన్యంను ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేస్తామన్నారు. అలాగే వర్షాలు దృష్టిలో పెట్టుకొని ప్రతీ రైతు సేవా కేంద్రంలో బర్కాలను అందుబాటులో ఉంచామని రైతు దీనికి తీసుకువెళ్ళి పని అయిపోయిన తరువాత మళ్లి ఆర్‌ఎస్కేలకు అందించాలని ఆయన సూచించారు. ఈ యేడాది ఏ గేడ్ ధాన్యం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 100 కేజీలకు రూ.2389లు కాగా సాధారణ రకం 100 కేజీలకు రూ.2369 ప్రకటించిందని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా నవంబర్ నుంచి మార్చి వరకు అమ్ముకోవచ్చునని అన్నారు. అనంతరం వేరుశెనగ విత్తనాలను రైతులు మంత్రి పంపిణీ చేశారు. బ్యాంకు గ్యారంటీ తీసుకోవడంతో రైస్ మిల్లర్లుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకు గ్యారంటీలు సులభతరం చేయమని లీడ్ బ్యాంకు మేనేజర్‌కు ఆదేశాలు ఇచ్చామని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లర్లు చూడాలని ఆయన సూచించారు. జిల్లా సివిల్ సప్లై అధికారి వేణుగోపాల్, టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఏడీఏ కె.జగన్మోహన్నరావు, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయ లక్ష్మి, కామేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరి ప్రసాద్, జిల్లా మిల్లర్ల అద్యక్షుడు బోయిన రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టిడిపి నాయకులు కర్రి అప్పారావు, సాసుమంతు ఆనందరావు, పూజారి శైలజ, బాడాన రమణమ్మ, కోరాడ గోవిందరావు, కోటబొమ్మాళి మిల్లర్ల అద్యక్షుడు ఎస్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న నీ కోసం కార్యక్రమంపై సన్నాహక సమావేశం



కవిటి, నవంబర్ 22 ప్రభాతవార్త

రైతన్న నీ కోసం కార్యక్రమంపై సన్నాహక సమావేశం వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి, విలేజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ లైన్‌మన్, ఫిషరీస్ అసిస్టెంట్, పశుసంవర్ధక సహాయకులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మురళీధర్, ఎండిఓ ఎల్.త్రినాధ్, డిప్యూటీ ఎండీఓ వరప్రసాద్, వ్యవసాయాధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రాష్ట్ర రెడ్డిక డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్‌గా కొండ శంకర్‌రెడ్డి



ఇచ్ఛాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త:

రాష్ట్ర రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్పోరేషన్ చైర్మన్‌గా కొండ శంకర్‌రెడ్డిని నియమించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 11 కార్పోరేషన్‌లకు చైర్మన్లు నియమించింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి కొండ శంకర్‌రెడ్డిని నియమించారు. ప్రస్తుతం కొండ శంకర్‌రెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా పని చేస్తున్నారు. గతంలో ఇదే పదవి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్ఛాపురంనకు చెందిన దుక్క లోకేశ్వరరెడ్డికి వరించింది. మరోమారు అదే పదవి ఇచ్ఛాపురంనకు కేటాయించడంపట్ల స్థానిక రెడ్డిక సామాజిక వర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బయోరిసోర్స్ సెంటర్‌లో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



నరసన్నపేట, నవంబర్ 22 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం మాకివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ బయోరిసోర్స్ సెంటర్‌లో నీమాస్త్రం మరియు బ్రహ్మాస్త్రం, అగ్నిస్త్రం, దశపర్ణి కషాయాలు తయారీపై ఓల్డ్ ఐసిఆర్పిలు, ట్రైనీ ఐసిఆర్పిలకు ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ తోట రమణ శిక్షణ ఇవ్వడం జరిగింది. రమణ మాట్లాడుతూ అన్ని రకాల పంటలకు పురుగులు, తెగుళ్ళు, నివారణ కొరకు ఈ కషాయాలు ఉపయోగపడుతుందని, అందుకనే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి మండలానికి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని. ఇక్కడ అన్ని రకాల కషాయాలు, ద్రావణాలు, గ్రోత్ ప్రమోటర్స్ లభిస్తాయిని తద్వారా రైతులకు ఖర్చు తగ్గుతుందని, పంట ఆరోగ్యకరంగా ఉంటుందని. ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండవ రోజు శిక్షణ భాగంగా రమణ ఐసిఆర్పిఎస్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాజేశ్వరమ్మ, కమలమ్మ పాల్గొన్నారు.

## రాజాం మున్సిపాలిటీలో దోమల బెడదకు చర్యలు ఎక్కడ..?



రాజాం, నవంబర్ 22, ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో అమ్మవారి కాలనీ పలు వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో దోమలు బెడద ఎక్కువగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం పడితే ఖాళీ ప్రాంతాల్లో మురుగునీరు చేరి నిల్వ ఉండడంతో రాత్రి సమయంలో దోమలు ఎక్కువగా ఉంటున్నాయని అలాగే వాటివలన విష జ్వరాలు వ్యాపించి అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ దోమలు నియంత్రణ విషయంలో మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి దోమలు నివారణకు క్రిమిసంహారక మందులు, బ్లీచింగ్ పౌడర్లు పిచికారి చేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## ఎస్ఎస్‌సి ఫిజికల్ సైన్స్ మెటీరియల్ పంపిణీ

కంచిలి, నవంబర్ 22 ప్రభాతవార్త



ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియంలలో ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు జనరల్ సైన్స్ పేపర్ 1 (ఫిజికల్ సైన్స్) సైన్స్ ఫోరం లక్ష్మణరావు తయారు చేసిన మెటీరియల్‌ను బివీఆర్ జ్ఞాపకార్థం వాణి సౌజన్యంతో ఎంఈఓ శివరాంప్రసాద్, ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పంపిణీ జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమం కంచిలి మండలం జెడ్పీహెచ్‌ఎస్ సబ్జెక్ట్ కాంప్లెక్స్‌లో జరిగింది.

## మరువాడలో ఉచిత మెగా వైద్య శిబిరం

సంతబొమ్మాళి, నవంబర్ 22 ప్రభాతవార్త





మండలంలోని మరువాడ పంచాయతీ ప్రజా వేదిక ఆవరణంలో జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యం లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు జరిపి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. అలాగే బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు వంటి సేవలను కూడా వైద్యులు అందించారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత నివాసులు పెద్ద సంఖ్యలో హాజరై సేవలను పొందారు. సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ గంట లోకేశ్వరరావు, మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య, నిరాకరి, వీరభక్తులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, నవంబర్ 22 ప్రభాతవార్త:



మండలంలోని చిన్నపద్మాపురం గ్రామానికి చెందిన పుప్పల రాజేశ్వరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు దరఖాస్తు చేశారు. అలాగే తామర గ్రామానికి చెందిన కొమనాపల్లి విజయ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మరణించిన కారణంగా కుటుంబ సభ్యులు స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫార్సు చేయించి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబాలకు సుమారు మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పుప్పల రాజేశ్వరి కుటుంబ సభ్యులకు రెండు లక్షల యాభై తొమ్మిది రూపాయలు, కొమనాపల్లి విజయ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సిఎంఆర్‌ఎఫ్ నిధులు అందిస్తున్నామన్నారు. కూటమి నాయకులు పైల బాబ్జీ, సైలాడ సతీష్, శివాల చిన్నయ్య, కలమట భుజంగరావు, రుంకు చలపతి, ఆనందరావు, పాల్గొన్నారు.

## కొండంపేట గ్రామ కంఠ భూములు ఆక్రమణకు గురి.!!

### చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న సంబంధించిత అధికారులు

రాజాం, నవంబర్ 22, ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొండంపేట గ్రామంలో ఉన్న గ్రామ కంఠం భూములు ఆక్రమణలకు గురువుతున్నట్లు స్థానికుల నుంచి గుసగుసలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.అలాగే గురైన భూము ల్లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు భోగట్టా. ఏదైనా ఒక గ్రామ కంఠం భూముల్లో ప్రజలకు అవసరమ య్యే రీతిలో ప్రభుత్వ పాఠశాలలు గాని, దేవాలయాలు గాని నిర్మాణం చేపట్టాలే తప్ప మరి ఏ విధ మైన నిర్మాణాలు చేపట్టకూడదు. వీటి నిర్మాణాలకు కూడా తప్పనిసరిగా పంచాయతీ సర్పంచ్, అలాగే పంచాయతీ అధికారులు, అనుమతులు తప్పనిసరి. ఈ విధంగా వీళ్ల అనుమతి పొందిన పిమ్మట జిల్లా కలెక్టర్ అనుమతి కోసం పంపించాలి. ఆ విధంగా పంపించిన పిమ్మట కలెక్టర్ అనుమతితో గ్రామంలో గ్రామ కంఠం భూమి ఎంత ఉంది అనేది నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే ప్రజలకు అవ సరమయ్యే రీతిలో గుడి, బడిని గాని నిర్మాణం చేయాలి. అంతేకానీ ఇష్టం వచ్చినట్లు నిర్మాణాలు చేయ డానికి వీలు లేదు. కానీ కొండం పేట మాత్రం నిబంధనలకు తూట్లు పొడిచే క్రమంలో నిర్మాణాలు చేపడుతున్నట్లు బోగటా ఆంజ నేయస్వామి గుడి సమీపంలో గ్రామ కంఠ భూముల్లో ఇలాంటి అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నట్లు స్థానికులు చెప్పు కోవడం విశేషం. ఈ గ్రామకంఠ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై మున్సిపాలిటీ సంబంధించిత అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో చూడాలి.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

WANTED BRIDES

★ వధువు కావాలి, Caste No bar, కట్నం లేదు, Orphan / First / Sec, Goa / Engineer: 6304751936.
(Ro.No.31348)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిసరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ ఉండాలి ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



కొమరాడ,నవంబర్22 ప్రభాతవార్త

ప్రజారోగ్యం దృష్ట్యా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డా.టి.జగన్ మోహన రావు సూచించారు. కుమ్మరిగుంట, చినకేర్జిల, పెదఖేర్జిల గ్రామాల్లో అందుతున్న వైద్య సేవలు తీరుపై పరిశీలించారు. సంచార చికిత్సా శిబిరాన్ని సందర్శించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం ప్రతీ నెలా ఏ మేరకు మెరుగు పడుతుందనీ ఆరోగ్య పరీక్షల నివేదికలు తనిఖీ చేశారు. వారితో మాట్లాడి జీవన శైలి, ఆహార నియమావళి పై తెలుసుకొని తగు సూచనలు చేశారు. హెల్త్ వెల్నెస్ కేంద్రంలో రికార్డులు, మందుల లభ్యతపై తనిఖీ చేశారు. ఎన్సిడి,ఆర్బి.ఎస్.కె,లేప్రసీ, శాన్స్ సర్వేలపై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు.వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో సందర్శిస్తూ సకాలంలో రోగాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమరాడ పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ జి. దేవేంద్ర, సూపర్వైజర్స్,, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు గ్రాసం సాగుపై అవగాహన



కొమరాడ నవంబర్ 22 ప్రభాతవార్త

జట్టు ఆశ్రమం వారి ప్రోద్బలంతో కొమరాడ మండల పశు సంవర్ధక శాఖ సహకారంతో పశుగ్రాసం సాగుపై అవగాహన కల్పించినట్లు కొమరాడ మండల పశు వైద్యులు డా.సత్యనారాయణ తెలిపారు. మండల పశుసంవర్ధక శాఖ సిబ్బంది కి సూపర్ నేపియర్ పశుగ్రాసం నాటే విధానము, వివిధ అంశాలు ఆచరణాత్మక పద్ధతిలో సిబ్బందికి తెలియజేస్తూ అవగాహన కల్పించారు. పశు వైద్యులు సత్య నారాయణ మాట్లాడుతూ పాడిపశువులకి పశుగ్రాసం అందించడం వల్ల పాల దిగుబడి అధికమై ఇతర రోగాలకి పశువులు దూరంగా ఉంటాయన్నారు ప్రతి ఒక్కరూ పశుగ్రాసం పెంచుకోవాలని కోరారు. గ్రామాలలో పశువుల పెంపకం దారులతో పశుగ్రాస క్షేత్రాలు వేసేలా సిబ్బంది అంతా కృషి చేయాలని కోరారు. మండలంలో ఉన్న వివిధ సచివాలయాల పరిధిలో ఉన్న పశు వైద్య సహాయకులు పాల్గొన్నారు.

## ఎన్.జి.ఓ అసోసియేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల



నెల్లిమర్ల, నవంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నెల్లిమర్ల తాలూకా యూనిట్ కార్యవర్గ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా సంఘం నాయకుడు. వై.ఆనందకుమార్ వెల్లడించారు. నెల్లిమర్లలో శనివారం ఆయన విలేఖర్ల తో మాట్లాడారు. ఈ మేరకు ఎన్నికల అధికారులుగా తనను, సహాయ ఎన్నికల అధికారి గా ఎం.శ్రీనివాసరావును జిల్లా నాయకత్వం నియమించిందని ఆయన తెలిపారు. ఈ నెల 26 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నామినేషన్ స్వీకరిస్తామని, డిసెంబర్ 3న ఎన్నికలు జరుపుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరుగుతుందని తెలిపారు. నెల్లిమర్ల, గుర్ల మండలాల్లో గల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన సూచించారు.

## సారిపల్లి మత్స్యకార సొసైటీ అధ్యక్షుడిగా పాపారావు

నెల్లిమర్ల, నవంబర్ 22, ప్రభాత వార్త



మండలంలోని సారిపల్లి శ్రీ పరదేశమ్మ మత్స్యకార సొసైటీ అధ్యక్షులుగా సింగిడి పాపారావు ఎన్నికయ్యారు. శనివారం ఆ గ్రామంలో జరిగిన ఈ ఎన్నికకు ఎలక్షన్ అధికారిగా మత్స్య శాఖ అధికారి పి.జానకి, నవాజ్ సరీఫ్ వ్యవహరించారు. అలాగే ఉపాధ్యక్షుడిగా సింగిడి దేశి, సొసైటీ డైరెక్టర్లుగా పాలిపి నరసింహులు, తాటిపూడి చిన్నా రావు, గంధ్రేటి గౌరీ, ఆకిరి కృష్ణ, సిద్ధాంతం గౌరీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు సారిపల్లి బాబురావు, మండల తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, మజ్జి రాంబాబు, బీసీ సంఘం నాయకులు తంగేటి భాస్కర రావు తదితరులు నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణతో కూటమి సర్కారు పతనం తప్పదు



గరివిడి నవంబర్,22 ప్రభాత వార్త

రాష్ట్రంలో కూటమి సర్కారు తీసుకున్న ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటీకరణ నిర్ణయంతో కూటమి ప్రభుత్వం పతనం తప్పదని వైకాపా నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వ కళాశాలలు ప్రవేటీకరించే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటిసంతకాలు సేకరణ కార్యక్రమం మండలంలోని అర్ధమూరు,కోనూరు, శివరాం గ్రామాల్లోనిర్వహించారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు నిర్వహించిన కోటిసంతకాలు సేకరణ కార్యక్రమంలో వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు,గరివిడి మండల జెడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు, బొత్స అనూష ,వైస్ ఎంపిపి గుడివాడ శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ వైద్య విద్య అందకుండా చేసే కూటమి సర్కారుకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేరోజులు ఆసన్నమయ్యాయని వారు ఆరోపించారు. కార్యక్రమంలో బూడి శ్రీరాములు నాయుడు, పొన్నాడ కుమార్,యలకల అప్పలనాయుడు, బమ్మిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణానికి 100 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్ : మంత్రి

సాలూరు నవంబర్ 22 ప్రభాతవార్త



సాలూరు మున్సిపాల్టీ అభివృద్ధి పనులపై మంత్రి సంధ్యారాణి మున్సిపల్ ఈ.ఎన్.సీ అధికారులతో శనివారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు. అందులో భాగంగా పట్టణానికి 100 కోట్లు విలువైన తాగునీటి ప్రాజెక్టు త్వరలో శంకుస్థాపన చేస్తామని అలాగే పట్టణ అభివృద్ధి దిశగా ఇది ఒక కీలకమైన ప్రాజెక్ట్ అవుతుందని మంత్రి క్లారిటీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మున్సిపాల్టీలో జరుగుతున్న పలు పనులు నెమ్మదిగా జరుగుతున్నా యని అలాగే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.అలాగే దీనికి స్పందించిన ఈ.ఎన్.సీ అధికారి తక్షణమే మున్సిపాల్టీ ప్రాజెక్టులను సమగ్రం గా పరిశీలించి ఇంకా అన్ని పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ భేటీలో సీఈ,ఇఇ , డిహెచ్ఓ అలాగే డిఇ ప్రసాద్,ఏఇ అలేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ ద్వారా పంచాయతీ పనులు తీర్మానం

దత్తిరాచారు నవంబర్ 22 ప్రభాతవార్త




గ్రామపంచాయతీ లోవివిధ పనులకు సంబంధించిగ్రామ సభ తీర్మానం చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి కరణం శివరామకృష్ణ తెలిపారు సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభను శనివారం నిర్వహించారు ఈ గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమాదేవి హాజరయ్యారు గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులను చేపట్టాలని జాబ్ కార్డు లేని వారికి జాబు కార్డ్ ఇవ్వాలని ప్రతి ఒక్కరికి పని కల్పించాలని 60 సంవత్సరాలు వైస్ దాటిన వారికి జాబ్ కార్డు తొలగించాలని గ్రామంలో పనులను గుర్తించాలని మరణించిన వారి జాబు కార్డులను తొలగించి కొత్త వారికి జాబు కార్డులు మంజూరు చేయాలన్నారు సర్వేనెంబర్ 194.95 హెచ్పీసీఎల్ పైప్ లైన్ కోసం అండర్ రోడ్డు కింద నుంచి పైప్లైన్ కోసం గ్రామ సభలో తీర్మానం చేయడమైంది అన్నారు పంచాయతీ అభివృద్ధి కొరకు ఏవైనా కొత్త పనులను మంజూరు అయితే గ్రామ సభలో తీర్మానం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బందిసచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి పథకంలో పారదర్శకత పాటించాలి.. ఎంపీడీవో ఐ.సురేష్

చీపురుపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకం పనులలో ప్రతి ఒక్కరూ పారదర్శకత పాటించాలని చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి మండలం పరిధిలోని 14 గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకం పనుల పైన ప్రత్యేక గ్రామ సభలను పంచాయతీల వారీగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేకించి ఉపాధి హామీ పథకంలో కొత్త జాబ్ కార్డులు కావలసిన వారు సంబంధిత అధికారులు సంప్రదించి తీసుకోవాలన్నారు.చనిపోయిన వారి కార్డులను శాశ్వతంగా తొలగించడంతోపాటు గ్రామాల నుండి శాశ్వతంగా మైగ్రేషన్ అయిన వారి కార్డులు కూడా శాశ్వతంగా తొలగించడానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీల వారీగా ఉపాధి పథకంలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా పనులను జరిపించాలని సూచించారు. ఉపాధి హామీ పిఓ ఆదినారాయణతో పాటు ఇంజనీరింగ్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## అరసాడ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బలిజిపేట నవంబర్ 21 ప్రభాతవార్త

బలిజిపేట మండలం అరసాడ గ్రామంలో శనివారం సాయంత్రం పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనాల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ పార్టీలో అందరూ సభ్యత్వం కావాలి కోరారు గ్రామం అందరూ కలిసికట్టుగా పనిచేస్తే విజయం సాధించవచ్చు అంటూ నినాదాలు సాధించారు ఈ కార్యక్రమాలు రెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగాయి గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు గుల్ల సింహాచలం నాయుడు యమ్ చిన్నం నాయుడు గుల్ల బాబ్జి మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు మండల తెలుగుదేశం అధ్యక్షులు పెంకి వేణు నాయుడు అరకు పార్లమెంటు సభ్యులు బూరాడ రవికుమార్ వివిధ గ్రామాల నుండి వచ్చిన తెలుగుదేశం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై సమన్వయంతో పనిచేయాలి



బొబ్బిలి నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రజా సమస్యలకు సమన్వయంతో పనిచేయాలని బొబ్బిలి ఎంపీపీ ఎస్.లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ ఎస్ లక్ష్మి మండల పరిషత్ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సమావేశం నిర్వహించగా విద్యుత్ శాఖపై కొంతమంది నిలదీశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి శ్యామ్ సుందర్. విద్యాశాఖ అధికారులు మాట్లాడారు అనంతరం ఉపాధి ప్రత్యేకించి పనులు చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## సాగు నీటి కాలువ ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకోవాలి..




రామభద్రపురం,నవంబర్ 22 ప్రభాతవార్త

రామభద్రపురం మండల కేంద్రం జాతీయ రహదారి ప్రక్కన అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర సాగునీటి కాలువను ఆక్రమించుకొని యదేచ్ఛగా రేషన్ షాపు డీలర్ చొక్కా పురామారావు షాపులనిర్మాణం చేపడుతున్నారు. ఆక్రమణలను గుర్తించిన పంచాయతీ అధికారి సూరిబాబు సిబ్బందితో వెళ్లి నిర్మాణం పనులను అడ్డుకున్నారు. అప్పట్లో పనులు ఆపేసి మళ్లీమూడు రోజుల్లో పనులు ప్రారంభించాడు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి పనులు ఆపాలని, నోటీసులు ఇస్తామని తెలియజేయగా నా దగ్గర పత్రాలు ఉన్నాయని ఇది సోంపురం పంచాయతీ ఎస్.చింతలవలస రెవెన్యూ కుసంబంధించినదని ఎదురు తిరిగాడు. ఈ విషయమై పంచాయతీ అధికారులు స్పందిస్తూ స్థానిక తాసిల్దార్, జిల్లా పంచాయతీ అధికారి వారికి తెలియజేస్తూ ఆక్రమణలను తొలగించుటకు చర్యలు తీసుకుంటామన్నారు.

## సాహిత్యానికి పుట్టినిల్లు విజయనగరం..సెంచూరియన్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు

### ఘనంగా 'ఏ దేశమేగినా' పుస్తకావిష్కరణ



నెల్లిమర్ల, నవంబర్ 22, ప్రభాతవార్త

విజయనగరం సాహిత్యానికి పుట్టినిల్లు అని ఇక్కడ మహాకవి గురజాడ వంటి మహానుబావులు పుట్టారని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డీఎన్ రావు కొనియాడారు. 1904లో సాహిత్యంలో నోబుల్ బహుమతి పొందిన స్పెయిన్ రచయిత జోస్ ఎచేగరే రాసిన నాటకాన్ని ప్రముఖ రచయిత పూలబాల వెంకట్ ప్రసాద్ తెలుగులో 'ఏ దేశమేగినా – అనే పేరుతో అనువదించారు. శనివారం సెంచూరియన్ విశ్వ విద్యాల యంలో ప్రొఫెసర్ డి.ఎన్.రావు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రెండు వందల ఏళ్ల కిందట భారత్‌లో ఉన్న పరిస్థితులు స్పెయిన్‌లో కూడా ప్రతిబింభించేవన్నారు. స్పెయిన్ సంస్కృతి, భారతీయ సంస్కృతికి దగ్గరగా ఉంటుందన్నారు. నేటికి భారత్ లో గొండ్లు జాతికి చెందిన వారిలో కన్యాశుల్కం అమల్లో ఉందన్నారు. ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ స్పానిష్ భాషలో నోబెల్ బహుమతి గెలుచుకున్న నాటకాన్ని తెలుగులోకి అనువదించడం గర్వకారణమన్నారు. సంఘసేవలో కూడా వెంకట్ ప్రసాద్ ముందుండటం గొప్ప విషయమని కొనియాడారు. ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, జపనీస్, ఇంగ్లీష్, ఇటాలియన్ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండటం గొప్ప విషయమన్నారు. ఆరు భాషల్లో 60 పుస్తకాలు రాయడం సాహిత్యంలో ఆయన ప్రావీణ్యానికి నిదర్శనమని చెప్పారు. ప్రముఖ రచయిత పూలబాల వెంకట్ ప్రసాద్ మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటి పరిస్థితులు ఒక్క భారతదేశం లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నెలకొని ఉండేవన్నారు. కాగా అప్పటినుంచి ఇప్పటివరకు మనం టెక్నాలజీలో అభివృద్ధి సాధించినప్పటికీ సంస్కృతి, సాంప్రదాయాల్లో ఇంకా వెనుకబడే ఉన్నామన్నారు. వరకట్నం, బాల్య వివాహాలు, పుత్ర సంతానం కోసం మహిళలకు వేధింపులు వంటివి అప్పటికీ ఉన్నాయన్నారు. అక్రమ సంబంధాలు కొనసాగింపు వంటి దురాచారాలు, మహిళల పట్ల వేధింపులు వంటి విషయాలలో మానవ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకి మహిళలను కించ పరుస్తూ సినిమాలు, ప్రకటనలు రావడం సిగ్గుచేటన్నారు. ఆ రోజుల్లో స్త్రీలు అనుభవించిన వ్యథలు తన పుస్తకంలో కనిపిస్తాయని పేర్కొన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డా. పల్లవి మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమానికి సెంచూరియన్ వేదిక కావడం ఆనందంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా రచయిత రాజశేఖర్ వ్యవహరించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

## జీజే కాలేజ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన గ్రీన్ ఫీల్డ్ రహదారి యాజమాన్యం.

పాచిపెంట , నవంబర్ 22, ప్రభాతవార్త




మండల కేంద్రమైన పాచిపెంట జూనియర్ కాలేజ్ ఆవరణలో గ్రీన్ ఫీల్డ్ రహదారి యాజ మాన్యం హెచ్జి ఇన్ఫ్రా కంపెనీ వారి సౌజన్యతో పాంచాలి పాచిపెంట కొత్తవలస ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు జూనియర్ కళాశాల విద్యార్థులకు 182 సైకిళ్లు విద్యార్థులకు అందజేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్ సీఎం డి.రాజశేఖర్ ఆధ్వర్యంలో అందజేశారు. నిరుపేద విద్యార్థులకు ఈ సైకిళ్ళు ఎంతో ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపాల్, ఉపన్యాసకులు అన్నారు. సహృదయంతో విద్యార్థులకు సైకిల్ ఎంత చేసినా యాజమాన్యానికి కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఉపాది హామీ పథక జాబ్ కార్డు దారులు ఈకెవైసి విధిగా చేయించు కోవాలి




గరివిడి నవంబర్,22 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథక జాబ్ కార్డు కలిగిన వేతన దారులు విధిగా ఈకేవైసి చేయించు కోవాలని ఆ పథక అధికారులు వేతనదారుల కు సూచించారు. ఈ మేరకు మండలం లోని అన్ని పంచాయతీ ల్లో గ్రామ సభలు ద్వారా వేతన దారులకు వివరించారు. సమావేశాల్లో జాబ్ కార్డు ఉండి మరణించే వారు వివరాలు వెల్లడించారు. వలస జాబ్ కార్డు దారులు, కొత్త జాబ్ కార్డుల మంజూరు తదితర అంశాలను సంబంధిత అధికారులు తెలిపారు. సమావేశాల్లోఅధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శిలు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## సమిత్వ గ్రామసభల ద్వారా శాశ్వత ఇంటి పట్టాలు

మక్కువ నవంబర్ 22 ప్రభాత వార్త:

స్వమిత్వ గ్రామ సభ పాయకపాడు గ్రామము చప్పుబుచ్చంపేట పంచాయితీ లో ఎన్ అర్జున రావు అధ్యక్షతన జరిగినది. శనివారం కార్యక్రమం లో భాగంగా గ్రామములో గా ఇళ్లకు శాస్విత ఇంటి పట్టా అందజేయుటకు సర్వే చేసి ఇల్లు, మరియు ఖాళీ స్థలాలు గుర్తించి గ్రామ సభలో ఆమోదం తెలిపియున్నారు.. ఇంతవరకు భూములు కి శాస్విత పట్ట ఉండేది కానీ ఇప్పుడు ఇళ్లకు కూడా శాశ్వత పట్టా ప్రభుత్వం కల్పించాలని ఉద్దేశంతో ఈ స్వామిత్వ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది.. మక్కువ మండలములో గల 24 రెవిన్యూ గ్రామాలలో సర్వే జరుగుతున్నది. ఈ కార్యక్రమం లో డిఎల్పిఓ ఎం. నాగభూషణరావు, మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీలో ఇంటి పన్ను కట్టుటకు ఆన్లైన్ విధానము ద్వారా, ఫోన్లోనే ఇంటి పన్ను చెల్లించుటకు ప్రభుత్వం అవకాశం కల్పించినందున దాన్ని వినియోగించుకోవాలని కోరియున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ఈనెల 25న సెమీ క్రిస్మస్ వేడుకలు



విజయనగరం, నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరంలోని సిమ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో ఈ నెల 25న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చర్చి కార్యదర్శి ఆర్ ఎస్ జాన్ వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, గోవా రాష్ట్రాలకు చెందిన బాప్టిస్ట్ సంఘాల ప్రతినిధులు హాజరవుతారని జాన్ తెలిపారు. క్రైస్తవుల పరిస్థితులు– ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చించడం జరుగుతుందని జాన్ స్పష్టం చేశారు.

## డిసెంబర్ 5న మెగా పేరెంట్ సమావేశం

కొమరాడ, నవంబర్ 22 ,ప్రభాతవార్త



డిసెంబర్ 5న మెగా పేరెంట్, టీచర్స్ సమావేశాన్ని మండలంలో అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని కొమరాడ మండల విద్యాశాఖ అధికారి నారాయణస్వామి అన్నారు. శనివారం కొమరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతి సిలబస్‌ను డిసెంబర్ 5 నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహించా లన్నారు. పాఠశాలల పరిసరాలు అంత పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఈనెల 26 వరకు విద్యార్థుల కోసం గిరిజన సంక్షేమ గురుకుల బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఆధార్ అప్డేషన్ కార్యక్రమం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాన్ని మండలంలో ఉన్న విద్యార్థులంతా వినియోగించుకునేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు చేపట్టాలన్నారు ఎంఈఓ 2 చిన్న తిరుపతి పాల్గొన్నారు.

## అధిక వసూళ్లు కు పాల్పడుతున్న స్టాంపు విక్రయదారులు



మక్కువ నవంబర్ 22 ప్రభాతవార్త:

మండలంలోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నిర్దేశించిన మండల కేంద్రంలో ఉన్న రిజిస్టర్డ్ స్టాంపు విక్రయదారుడు అధిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఇదివరకే పలు ఆరోపణలు ఉన్నాయి. అయితే మండల కేంద్రానికి చెందిన ఓ పత్రిక విలేఖరి (వార్త కాదు) తమ మామ పేరు మీద 50 రూపాయల స్టాంపు కొనుగోలు చేసేటప్పుడు 100 రూపాయలు తమ దగ్గరే తీసుకున్నారని తెలిపారు. అయితే తాను విలేకరు అని తెలిపినప్పటికీ 100 రూపాయలకు తక్కువ ఇవ్వలేమని ఆయన జవాబు ఇవ్వడంతో చేసేదేమీ లేక ఆయన స్టాంపు అధిక మొత్తానికి కొనుగోలు చేశాడు. అయితే స్టాంపుల విక్రయాలలో అధిక వసూళ్లకు పాల్పడకూడదు అన్న నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించి అధిక ధరలకు అమ్ముతున్నప్పటికీ వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు చర్చించుకుంటున్నారు.

## కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జిని తొలగించండి : రేగు

సాలూరు నవంబర్ 22 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గం కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా కాపు కులస్తుడు కానీ మజ్జి చిరంజీవిని నియమించడం విడ్డూరమని జనసేన పార్టీ నాయకుడు రాష్ట్ర ఎస్టీ ఎంప్లాయిస్ న్యాయ సలహాదారుడు రేగు.మహేశ్వర రావు విమర్శించారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతు ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలలో గాజులుకాపు, తూర్పుకాపు (బిసీడి) అయిన వారే కాపులుగా పరిగణించడం జరుగుతుందని మజ్జి చిరంజీవి అనే వ్యక్తి పెరిగిమొగ్గ(బిసీఏ) కులంకు చెందినవాడని క్లారిటీ ఇచ్చారు.అలాగే ఈ విషయం మినిస్టర్ సంధ్యారాణికి తెలీకపోవడం విచిత్రమని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.అంతేకాకుండా పట్టణ వడ్డీ వీధికి చెందిన మజ్జి చిరంజీవి అక్కడ ఉన్న రామ మందిరం భూములను ఆక్రమించారని కంప్లైంట్స్ పై విచారణ జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయని స్పష్టం చేశారు.అందుకే కాపు కార్పొరేషన్ డైరెక్ట్ గా వెంటనే తొలగించాలని లేదంటే కాపులు కలిసి దీనిపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.


కెనరా బ్యాంక్ Canara Bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking
Syndicate సిండికేట్

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

### స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 24.12.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

**ఇ-వేలం తేది & సమయం: 24.12.2025, మ॥ 1.00 గం.ల నుండి మ॥ 2.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

**ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 23.12.2025, సాయంత్రం 06.00 గం॥ల లోపు**

| వ. నెం | ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి) | బకాయి మొత్తం | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు | రిజర్వు ధర | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|---|---|
| 1 | మెస్సర్స్ దేవర ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ డైరెక్టర్లు: 1. శ్రీ దేవర వెంకట కాశీ సూరరాజు, 2. శ్రీమతి దేవర నాగ సునంద దేవి, 3. శ్రీ. గొలగాని అశోక్ కుమార్ | రూ. 1702.26 లక్షలు | విజయనగరం జిల్లా-535217, నెల్లిమర్ల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లిమర్ల మండలం, కొండగుంపం గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం. 94/6, 97/1, 98 పార్ట్, 99 పార్ట్, 100/1 పార్ట్, 116 పార్ట్ మరియు 120/2 పార్ట్, ఎల్.పి. నెం. 33/2007/VI తేది: 11.06.2007 ప్రకారం డైరెక్టర్ ఆఫ్ టౌనింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే ఆమోదించబడిన 'శ్రీ గృహ జ్యోతి వ్యాలీ' అనే పేరు గల డెవలప్డ్ లేఅవుటు, ప్లాట్ నెంలు. 68, 69, 70, 73, 74, 88, 90, 91, 92, 93, 94, 100, 101,108, 109, 110, 111, 115, 128, 132, 133, 186, 193 మరియు 215 ఖాళీ ప్లాట్లు. | రూ. 124.76 లక్షలు | రూ. 12.48 లక్షలు |

| | | |
|---|---|---|
| ప్లాట్ నెం 68: విస్తీర్ణం 222 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4.20 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.42 లక్షలు |
| ప్లాట్ నెం 69: విస్తీర్ణం 221.6 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4.19 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.41 లక్షలు |
| ప్లాట్ నెం 70: విస్తీర్ణం 221.6 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4.19 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.41 లక్షలు |
| ప్లాట్ నెం 73: విస్తీర్ణం 307.38 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5.81 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.58 లక్షలు |
| ప్లాట్ నెం 74: విస్తీర్ణం 110 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 2.08 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.20 లక్షలు |
| ప్లాట్ నెం 88: విస్తీర్ణం 208 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3.93 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.39 లక్షలు |
| ప్లాట్ నెం 90: విస్తీర్ణం 202.22 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 3.82 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.38 లక్షలు |
| ప్లాట్ నెం 91: విస్తీర్ణం 365 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 6.90 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.69 లక్షలు |
| ప్లాట్ నెం 92: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 6.13 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.61 లక్షలు |
| ప్లాట్ నెం 93: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 6.13 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.61 లక్షలు |
| ప్లాట్ నెం 94: విస్తీర్ణం 324.4 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 6.13 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.61 లక్షలు |
| ప్లాట్ నెం 100: విస్తీర్ణం 370 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 6.99 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.69 లక్షలు |
| ప్లాట్ నెం 101: విస్తీర్ణం 375 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 7.09 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.70 లక్షలు |
| ప్లాట్ నెం 108: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4.80 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు |
| ప్లాట్ నెం 109: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4.80 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు |
| ప్లాట్ నెం 110: విస్తీర్ణం 254 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4.80 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.48 లక్షలు |
| ప్లాట్ నెం 111: విస్తీర్ణం 259.77 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 4.91 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.50 లక్షలు |
| ప్లాట్ నెం 115: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5.05 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.51 లక్షలు |
| ప్లాట్ నెం 128: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5.05 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.51 లక్షలు |
| ప్లాట్ నెం 132: విస్తీర్ణం 324.44 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 6.14 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.62 లక్షలు |
| ప్లాట్ నెం 133: విస్తీర్ణం 324.44 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 6.14 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.62 లక్షలు |
| ప్లాట్ నెం 186: విస్తీర్ణం 286.66 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5.42 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.55 లక్షలు |
| ప్లాట్ నెం 193: విస్తీర్ణం 265 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5.01 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.51 లక్షలు |
| ప్లాట్ నెం 215: విస్తీర్ణం 267 చదరపు గజాలు. హద్దులు డీడ్ ప్రకారం. | రిజర్వు ధర : రూ. 5.05 లక్షలు | ధరావత్తు (ఇ.ఎం.డి): రూ. 0.51 లక్షలు |

**ఆస్తి తనిఖీ తేది & సమయం: 15.12.2025, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.**
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 23.12.2025, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 18.11.2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# ఫ్లేవర్‌పుల్ కబాబ్స్

చికెన్ రెసిపీలు ఫ్లేవర్‌పుల్ కబాబ్స్ క క కబాబ్ బాగుందీ.. అని పాడుకోవాలి, ఇలా కానీ ట్రై చేశారంటే సరిగ్గా వండాలే కానీ కబాబ్ టేస్ట్ ఎవరికి నచ్చదు చెప్పండి? అందుకే ఈ ఫ్లేవర్‌పుల్ కబాబ్స్‌ను మీరూ చేసి చూడడండి.

## తంగ్డీ చికెన్ కబాబ్ .

**కావాల్సినవి:** చికెన్ లెగ్ పీసులు 6, గరంమసాలా చెంచా, మైదాపిండి- చెంచా,కార్న్‌ఫ్లోర్-2 కారం 2, ఉప్పు, నూనె-సరిపడా. నిమ్మరసం, మిరియల పొడి - చెంచా



పచ్చిమిర్చి పేస్ట్-2 చెంచాలు, గుడ్లు-2,పసుపు-పావుచెంచా, అల్లంవెల్లుల్లి ముద్ద -2 చెంచాలు.

**తయారీ:** చికెన్ లెగ్ పీసులని శుభ్రంగా కడిగి చిన్నగా గాట్లు పెట్టుకోవాలి. తర్వాత ఒక పానరతలో గుడ్లను పగలకొట్టి కలిపి పక్కన పెట్టాలి. మరో పానరతలో నిమ్మరసం, ఉప్పు, మసాలా, కార్న్‌ఫ్లోర్, మైదా, పచ్చిమర్చి ముద్ద, అల్లం వెలుల్లి పేస్ట్, పసుపు, ఉప్పు, కారం, మిరియాల పొడి, పక్కకు పెట్టిన గుడ్ల మిశ్రమాన్ని వేసి బాగా కలిపి లెగ్ పీసులను కూడా మేసి మొత్తం కలిసేలా పట్టించి 10 నిమిషాలు పక్కకు పెట్టాలి. ఒక కడాయిలో నూనె పోసి వేడయ్యాక ఒక్కక్కటిగా లెగ్ పీసులను వేసి రెండు వైపులా ఎర్రగా కాల్చుకోవాలి. తే తంగీ చికెన్ కబాబ్ రెడీ.

## వెజ్ షమీ కబాబ్ ..



**కావాల్సినవి :** ఉల్లిపాయలు-2 (చిన్నవి), శనగలు కప్పు, పచినచమర్చి-3, కొత్తిమీర, పుదీనా, కరివేపాకు-పావుకప్పు, ఉప్పు, కారం, నూనె।సరిపడా, ధనియాలపొడి- చెంచా, గరంమసాలా-చెంచా, పసుపు-చిటికెడు, శనగపిండి-2 చెంచాలు, బియ్యంపిండి-చెంచా.

**తయారీ :** శనగలను ముందురోజు రాత్రి నానటెట్టాలి. నీళ్ల వడకట్టి కుక్కర్‌లో ఒక విజిల్ వచ్చేవరకు ఉడకనిచ్చి తీశాక కచ్చా పచ్చాగా మిక్సీ పట్టాలి. ఒక పాత్రలో శనగల మిశ్రమం, ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, శనగపిండి, బియ్యంపిండి, ఉప్పు, కారం, కొత్తిమీర,పుదీనా, మసాలా, ధనియాల పొడి.. అన్నీ వేసి కొద్దిగా నీళ్ల పోసి కబాబ్స్ చేయడానికి వీలుగా కలపాలి. చిన్న చిన్న గారెలుగా రౌండ్‌గా చేసుకొని పక్కకు పెట్టాలి. ఒక కడాయిలో నూనె పోసి కబాబ్స్‌ని రెండు వైపులా బంగారురంగు వచ్చేవరకు కాల్చుకోవాలి.

1. నల్ల శనగలు అయితే ఇంకాసనత రుచిగా ఉంటుంది.
2. ఈ కబాబ్స్‌ని టమాటా, పుదీనా చట్నీతో తింటే కాంబినేషన్ అదిరిపోతుంది.

**చెఫ్ టెక్నిక్ ..** మాంసం వండేటప్పుడు నీరు మరిగే దశ్కఉ వచ్చాక మంట తగ్గిస్తాం కదా.. ఇలా చేయడం వల్ల అందులోని ఫ్యాట్, ప్రొటీన్లు విడుదలై కూరకు చక్కని రుచి వస్తుంది. దీన్ని సిమ్మరింగ్ అంటారు. ఈ టెక్నిక్ సూప్స్, గ్రేవీలు, దుంప జాతి కూరగాయలు, కొన్ని రకాల ధాన్యాలు వండటంలో మెరుగ్గా పనికొస్తుంది.

# ఆమెకు సేవే ఆనంద మార్గం ..



**ఇరవైల్లో ఉన్న యువత ఎవరికైనా సరదా, సంతోషాలే ప్రపంచం. కానీ, తమిళనాడుకి 22 ఏళ్ల షాలిని మాత్రం తనకు సేవే ఆనంద మార్గం అంటూ మరికొంతమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.**

అప్పటికి షాలిని వయసు పందొమ్మిదేళ్లు. తండ్రితో కలిసి ఓ పనిమీద కారులో బరులుదేరారు.. గమ్యం చేరకుండానే ఓ పెద్ద ప్రమాదం. తీవ్రగాయాల పాలైన తండ్రి ప్రాణాలను కాపాడమని... ఆమె చుట్టూ ఉన్నవారిని అర్థించారట. ఏ ఒక్కరూ స్పందించలేదు సరికదా! మానవత్వం మరిచి ఫొటోలూ, వీడియోలు తీశారు. ఆ సంఘటననూ షాలిని పై చెరగని ముద్రవేసింది. దాంతో నాన్న చనిపోయిన బాధనే కాదు. ఆది మరిచిపోలేకపోయారు. ఆపై ఒంటరితనం ఆమెకు ఎన్నో పాఠాలనూ నేర్పింది. దాంతో తనలా కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన ఆడపిల్లలకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు షాలిని. ప్రమాదం జరిగే నాటికి తను ఓ డిజిటల్ మార్కెటింగ్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆ సమయంలోనే సామాజిక మాధ్యమాల ద్వారా బ్రాండింగ్ చేయడం, ఆదాయం పొందడం చూశారట. ఇక, వాటిని తాను ప్రజోపయోగం కోసం ఉపయోగించాలనుకున్నారు.

**చదువుల సాయం...**

సోషల్‌మీడియా హడావుడి లేనప్పుడే షాలిని అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో సేవలందించేవారు. వారాంతాల్లో వారితో గడిపి వచ్చేవారు. తండ్రి మరణం తర్వాత అలాంటి వారిపై మరింత సానుభూతి పెరిగిందామెకు అలాంటివారికి చేయూత అందించేందుకు 'ది రాబర్ట్స్ ట్రస్ట్'ని ఏర్పాటు చేశారు. కష్టాల్లో కుటుంబాలు, యువతుల కథలను ఇన్‌స్టావేదికగా పంచుకోవడం మొదులుపెట్టారు. ఈ పోస్టులకు పెద్ద ఎత్తున ఆదరణ లభించడమే కాక వారి జీవితాలు



బాగుపడేందుకు అవసరమైన సాయమూ దాతల నుంచి అందుతోంది. సేవ చేయాలంటే డబ్బు కావాలనికుంటారు. చాలమంది. కానీ కాస్త సమయం కేటాయించి.. ఓదార్పునిచ్చినా చాలు. అలా నేను కలిసిన వారిలో ఓ అమ్మాయి తనకి కేవలం పాఠ్య పుస్తకాలు ఇస్తే చాలంది. ఇంకో యువతి నా అనుకునే ఓదార్పు కావాలనుకుంది. ఇవన్నీ పెద్ద సమస్యలేం కాదు. కానీ, వాటిని తీర్చడం ద్వారా వాళ్లల్లో ఆత్మవశ్వాసాన్ని నింపొచ్చు. ఎమోషనల్ హీలింగ్ చేయొచ్చు అని చెబుతారామె. ప్రస్తుతం షాలిని ఆధ్వర్యంలో నడిచే ఈ సంస్థ తమిళనాడులో 100 మంది అమ్మాయిల చదువులకు సాయం చేస్తు న్నారు. మహిళలు, దివ్యాంగులు చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించడంలో చేయూతగా ఉంటున్నారు. అన్నట్లు చెప్పనేలేదు కదూ.. టెడెక్స్ స్పీకర్ కూడా అయిన షాలినీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకి రెండు లక్షల మందికిపైగా ఫాలోవర్లూ ఉన్నారు.

# ప్రభువు ప్రేమను చాటుదాం..



'అందుకు పేతురును యోహానును వారిని చూచి-దేవుని మాట వినుటకంటె మీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి, మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక యుండలేమని వారికి ఉత్తరమిచ్చిరి' (అపొస్తలు 4: 19,20). నిజమే దేవుడి ప్రేమను రుచిచూసిన వారు ఎవరైనా ఇతరులకు ఆయన ప్రేమను గురించి చెప్పకుండా ఉండలేరు. కానీ యేసుక్రీస్తు శిష్యులైన పేతురు, యోహానులకు ఉన్న ధైర్యం గొప్పది. వారు యూదుల అధికారులను, రాజ్యాధినేతల్ని కూడా లెక్కచేయకుండా సువార్తను ప్రకటించారు. వీరి సువార్త వల్ల వేలాదిమంది ప్రజలు రక్షించబడ్డారు. యోరుషలేంలో గొప్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రజలు తండోపతండాలుగా ప్రభువు శిష్యులను వెంబడిస్తూ, యేసుక్రీస్తుని సేవించేవారు. దీన్ని ఆ పాలకులు అడ్డుకునేందుకు పేతురు, యోహానులకు యేసుక్రీస్తు గురించి బోధించవద్దని ఆజ్ఞాపించారు. అయినా వారు ప్రభువు చేసిన కార్యాల యాను చెప్పకుండా ఉండలేమని ఖరా ఖండిగా చెప్పారు. చివరికి సువార్త నిమిత్తం హతసాక్షిగా మారారు. నిజమే యేసుక్రీస్తు ప్రేమను మనం అనుభవిస్తే ఇతరులకు చెప్పకుండా ఉండలేం. హింసలకు సైతం వెనుదీయరు. ఇలాంటి ప్రేమ, త్యాగం మనకు ఉందా? ఇప్పటికైనా ఆయన ప్రేమను చాటుదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# చిమ్నీలు వాడుతున్నారా?

చిమ్నీలు వాడుతున్నారా? వంటగదిలో జిడ్డు పేరుకుపోవడమే కాదు.. ఘాటైన వాసనలూ ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. అలాకాకుండా ఉండటానికి ఈ మధ్య అందరూ చిమ్నీలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో వాల్‌మౌంటెడ్, ఇన్‌బిల్ట్, టెలిస్కోపిక్, డక్టెడ్, డక్ట్‌లెస్.. ఇలా ఎన్నో రకాలు దొరుకుతున్నాయి. వేలకు వేలు పోసి కొనడమే కాదు.. దాన్ని ఎలా వాడాలో, శుభ్రం చేయాలో కూడా తెలుసుండాలి. అప్పుడే అది ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా చిమ్నీ ఫిల్టర్స్‌నీ, గ్రీజ్ ట్రాప్‌లనూ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. వేణ్నీళ్లు, వంటసోడాతో రుద్ది కడిగితే జిడ్డు త్వరగా వదలడమే కాదు మన్నికగానూ ఉంటుంది. ఇక, డక్టెడ్ చిమ్నీల్లో ఏమైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలి. బయటకి తెరుచుకున్న వాటిల్లో ఏవీ దూరకుండా చూసుకోవాలి. కార్బన్ ఫిల్టర్స్ వాడితే వాటిని నిర్ణీత కాలంలో మార్చాలి. అంతేకాదు, బాగా మరిగిన నీళ్లల్లో కాసనత వినెగర్, వంటసోడా కలిపి అందులో చమ్నీప్లేట్స్ నానబెట్టాలి. తర్వాత ఓ పాత టూత్ బ్రష్‌తో శుభం చేస్తే సరి.

# మెరిసే జుట్టు కోసం



నిగనిగలాడే నల్లటి వాలు కురులకు ఇష్టం ఉండదు చెప్పండి. అయితే ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతోప మారుతోన్న జీవనశైలి ప్రభావం కురరఅఱ పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగిం ఉత్పత్తులు కేశాలను నిర్జీవంగా మార్చేస్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులరం చేసుకునే ఈహెయిర్ప్యాక్ను ప్‌తఅఱ చూడండి అంటున్నారు నిపుణులు. కావాల్సినవి: .. కోడిగుడ్డు సొన .. తేనె ఒక చెంచా .. ఆలివ్ ఆయిల్ ఒక చెంచా .. ఆముదం నూనె ఒక చెంచా .. ఆర్గన్ ఆయిల్ ఒక చెంచా

తయారీ : ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగాకలపాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టు శుభ్రపరుచుకుంటే సరి.. నిగనిగలాడే కురులు సొంతమవుతాయి అంటున్నారు నిపుణులు. చేయడం.

# ఆఫర్లతో జాగ్రత్త

పండగల వేళ ఎక్కడ చూడూ ఆఫర్ల జాతరే! దుకాణాలే కాదు ఆన్‌లైన్ వేదికలూ తగ్గింపు ధరలతో ఆకర్షిం చేస్తాయి. దీంతో ఆఫర్లూ సరేసరి. తగ్గింపు ధర అని బోల్తా పడట్లేదు కదా? ... గుండుపిన్నుకీ ఆన్‌లైన్ వేదికలపరనే రోజులివి. 'ఫలానా సంస్థ ప్రారంభించి వందో ఏడా సందర్భంగా... ప్రముఖ నగల సంస్థ ఆఫర్... లక్కీ విన్నర్... చెప్పుకొంటూ వెళ్లాలేకానీ వాట్సాప్, ఈమెయిల్స్‌లో వచ్చే లింకులకు కొదవే




ఉండదు. అయినవాళ్లు పంపారనో... ప్రముఖ సంస్థ నుంచి వచ్చింది కదా అనో లింకు తెరిచామో మోసపోయే ఆస్కారమే ఎక్కువ. 'నిజమేనేమో' అని నమ్మేంతలా వాటిని తీర్చిదిద్దుతున్నారు. కాబట్టి, తెరిచేముందు వచ్చిన తీర్చిదిద్దుతున్నారు. కాబట్టి, తెరిచేముందు వచ్చిన లింకులో 'హెచ్‌టిటిపిఎస్' ఉందో లేదో చూసుకోండి. చేతులను రుద్ది కడిగితే యాంటీసెప్టిక్ పనిచేసి మంటను తగ్గిస్తాయి.



# అఖండ 2: తాండవం అద్భుతం

అఖండ 2: తాండవం ఖచ్చితంగా అందరినీ అలరిస్తుంది: కన్నడ సూపర్ స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం' రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఈరోజు మేకర్స్ కర్నాటకలో జరిగిన భారీ ఈవెంట్ లో ట్రైలర్ లాంచ్ చేశారు. కన్నడ సూపర్ స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరైన ట్రైలర్ ని లాంచ్ చేశారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. ఇది శివతత్వంతో ఉన్న అద్భుతమైన సినిమా. శివన్న చేతుల మీదగా ఈ ట్రైలర్ ని లాంచ్ చేయడం మేము చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాం. ఆది పినిశెట్టి మాట్లాడుతూ.. ట్రైలర్ ని లాంచ్ చేసి మమ్మల్ని ఆశీర్వదించిన శివన్న గారికి థాంక్యూ. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను. బోయపాటి సినిమాలో చేయడం నా అదృష్టం. బాలయ్య గారితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

# 28న థియేటర్‌లోకి జనతాబార్'



నవంబరు 28న థియేటర్‌లోకి రానున్న 'జనతాబార్' ప్రముఖ కథానాయిక రాయ్ లక్ష్మీ ్మ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న లేడి ఓరియెంటెడ్ చిత్రం 'జనతాబార్' రోచి మూవీస్ పతాకంపై రమణ మొగిలి స్వీయ దర్శకత్వంలో అశ్వర్థ నారాయణ సమర్పణలో నిర్మాణం జరుపుకుంటోన్న ఈ చిత్రం నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ నెల 28న చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్‌లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత రమణ మొగలి మాట్లాడుతూ స్పోర్ట్స్‌ను కెరీర్‌గా ఎంచుకున్నమహిళలపై ఆ స్పోర్ట్స్ విభాగంలో ఉన్న ఉన్నతాధికారులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న సెక్సువల్ హారాస్‌మెంట్‌కు చరమగీతం పాడటానికి పోరాడిన ఓ మహిళ కథ ఇది. ఈ చిత్రంలో రాయ్‌లక్ష్మీ ్మ పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో పాటు సమాజానికి మంచి సందేశంతో పాటు మహిళల్లో చైతన్యం నింపే సినిమా ఇది. బాలీవుడ్ నటుడు శక్తికపూర్ ఈ చిత్రంలో ఎంతో శక్తివంతమైన పాత్రను పోషించాడు.తప్పకుండా ఈ చిత్రం కమర్షియల్‌గా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. అమన్ ప్రీతిసింగ్, దీక్షపంత్, శక్తికపూర్, అనూప్‌సోని, ప్రదీప్‌రావత్, సురేష్ భూపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి పాటలు: రాంబాబు గోసాల, కళ్యాణ్ చక్రవర్తి, శ్రీనివాస్‌తేజ, ఫోటోగ్రఫీ: చిట్టిబాబు,సంగీతం: వినోద్ యజమాన్య, రచయిత: రాజేంద్ర భరద్వాజ్.

# తెర

# 'మోహన రాగ' మ్యూజిక్ లేబుల్



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ తన కొత్త మ్యూజిక్ లేబుల్ "మోహన రాగ" ప్రారంభించారు. లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్ అనే క్యాప్షన్ తో మన సంగీతాన్ని వరల్డ్ వైడ్ రీచ్ చేసేందుకు మోహన రాగ మ్యూజిక్ లేబుల్ తో తనదైన ప్రయత్నం చేయబోతున్నారు మంచు మనోజ్. ఈ రోజు సోషల్ మీడియా ద్వారా మంచు మనోజ్ ఈ ప్రకటన చేశారు. సంగీతం మీద తనకున్న ప్రేమే మోహన రాగ మ్యూజిక్ లేబుల్ స్థాపించేలా స్ఫూర్తినిచ్చిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫ్రెష్ సౌండ్స్, బోల్డ్ టాలెంట్, ఫియర్ లెస్ క్రియేటివిటీ తమ మ్యూజిక్ లేబుల్ ద్వారా సంగీత ప్రపంచానికి పరిచయం చేస్తామని మంచు మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ ను అభినందిస్తూ సోషల్ మీడియాలో ఆయన అభిమానులు, నెటిజన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# 'పాంచ్ మినార్' మిస్ అవ్వొద్దు



'పాంచ్ మినార్' చూసిన ఆడియన్స్ అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాని థియేటర్స్‌లో మిస్ అవ్వొద్దు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ కలసి ఎంజాయ్ చేసే సినిమా ఇది: సక్సెస్ మీట్‌లో హీరో రాజ్ తరుణ్‌యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరో ఫన్ టాస్టిక్ బ్లాక్ బస్టర్ 'పాంచ్ మినార్' రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్‌లో రాశి సింగ్ హీరోయిన్ గా నటించింది. గోవింద రాజు ప్రజెంట్ చేసిన ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ లిలిశి బ్యానర్ పై మాధవి, MSM రెడ్డి నిర్మించారు. నవంబర్ 21న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.సక్సెస్ మీట్ లో హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకి మీడియా వారు ఇస్తున్న సపోర్ట్‌కి థాంక్యూ. శ్రీనివాస్ రెడ్డి గారికి నేను ఫ్యాన్ బాయ్. ఆయనతో కలిసి పనిచేసిన అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన వెంకీ సినిమాకి ఇప్పటికీ ఒకేలా ఉన్నారు.

# లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ప్రేమంటే'



'ప్రేమంటే' కి సూపర్ హిట్ రెస్పాన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్యూ వెరీ మచ్. ఈ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ ని మీరందరూ తప్పకుండా థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను: ప్రెస్ మీట్ లో హీరో ప్రియదర్శి ప్రియదర్శి లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ప్రేమంటే. ఆనంది హీరోయిన్ గా నటించింది. సుమ కనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేశారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్. పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నరంగ్ నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ (ళీజుదిలిలిశి) బ్యానర్‌పై నిర్మించిన చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేసింది. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ గారికి ట్రిబ్యుట్ గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. నవంబర్ 21న విడుదలైన ఈ సినిమా అద్భుతమైన రెస్పాన్స్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రెస్ మీట్ లో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇంత మంచి సూపర్ హిట్ సినిమా ఇచ్చినందుకు ప్రేక్షకులకు థాంక్యూ వెరీ మచ్. డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ మాట్లాడుతూ.. సినిమాకి ఆడియన్స్ ఇచ్చిన రెస్పాన్స్ అదిరిపోయింది. ప్రతి చోట ఎంజాయ్ చేస్తున్నారు. ఆనంది మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సినిమా థియేటర్లో అద్భుతమైన పాజిటివ్ వైబ్ ఉంది. సినిమా అయిన తర్వాత అందరూ క్లాప్స్ కొట్టారు. అందరూ కూడా చిరునవ్వుతో బయటకు వస్తున్నారు.ప్రొడ్యూసర్ జాన్వి నారంగ్ మాట్లాడుతూ. అందరికి నమస్కారం. ప్రేక్షకులందరూ కూడా సినిమాని చాలా ఎంజాయ్ చేస్తూ నవ్వుకుంటూ వెళ్లారు. ఎంతో ప్రేమని ఇచ్చారు. అందరూ కూడా సూపర్ మూవీ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు.

# 'త్రీ రోజెస్' సీజన్ 2 టీజర్ రిలీజ్

"త్రీ రోజెస్" సీజన్ 1 ను మించిన ఎంటర్ టైన్ మెంట్ "త్రీ రోజెస్" సీజన్ 2లో చూస్తారు టీజర్ లాంఛ్ ఈవెంట్ లో ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్..ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 డిసెంబర్ 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తు న్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో "త్రీ రోజెస్" సీజన్ 2 టీజర్ రిలీజ్ చేశారు. ఆహా కమర్షియల్ హెడ్ రాజేశ్ వాసిరెడ్డి మాట్లాడుతూ "త్రీ రోజెస్" ఫస్ట్ సీజన్ ఎన్నో రికార్డ్లు క్రియేట్ చేసింది. ఫస్ట్ సీజన్ సక్సెస్ అయినప్పటి నుంచి సెకండ్ సీజన్ పై డిమాండ్ ఏర్పడింది. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ "త్రీ రోజెస్" కాన్సెప్ట్ తో ఎన్ని సిరీస్ లు అయినా చేయొచ్చు. అలాంటి యూనిక్ కాన్సెప్ట్ మారుతి గారు ఇచ్చారు. ఆయన రాజా సాబ్ సాంగ్ రిలీజ్ పనుల్లో ఉండి రాలేకపోయారు.

